అభినవభారతము

అను షేక్స్పియరు మహాకవి బింబావళియందు

౧

ఒథిలబింబము

మొదటిభాగము

మదరాసు హైకోర్టు వకీలు, బి. ఏ., బి. ఎల్.,
రెంటాల - వేంకట సుబ్బారాయ ప్రణీతము.

Victoria Depot, Mylapore, Madras.

1920

All Rights Reserved

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజార్, హైదరాబాద్. దక్కన్.

A. P. Press :—Madras.

అవతారిక.

ఉ॥ పుట్టినపట్టు వీడి పరభూమినివాసము చేసిచేసి యీ *
పట్టున నింటికై మరలివచ్చు కుతూహలమంటి నీకుఁ
జే * పెట్టితి, నాంధ్రభారతి! నవీనుఁడ నందు వఁటమ్మ
తల్లి! నేఁ * బెట్టు నుపారముల్ గొనుచు బిడ్డని పే
ర్మికి వేడ్కఁ జెందవే?

మ॥ పదిరెండేఁడుల ప్రాయమందు దయయొప్పన్ దాను
శ్రీరామకో * విదుఁడున్ మద్గురుఁడై కవిత్వమునఁదె
ల్పె న్మర్మముల్; వెన్కని * ర్వాదిదన్కాంగ్లము నభ్య
సించుచును నాంధ్రంబే మదిం బ్రీతిమైఁ * గుదురం
బద్దెము లల్లుచుంటి; విడిచితిన్ గుక్షింభరిత్వంబునన్.

కం॥ మును గూర్చితి నాంగ్లో భా
షను విద్యార్థులకు మేలు సాయపు గ్రంథా
లను; నటఁ గమలాపత్రము
లను నఖిలాశ్లేష వ్యాఖ్యలను నుతిఁ గంటిన్.

కం॥ చట్టములును హిందూ లా
దిట్టముగాఁ దెల్పినాఁడఁ దెనుఁగు జనుల; కే
పట్టున నా గ్రంథము క
న్పట్టును బల్లెలను బట్టణమ్ములయందున్.

అవతారిక

కం॥ ఎందఱకు హాస్యలహరి ప
సందో, కేసరియు మర్త్యశాస్త్రముఁ గథలున్
విందో, మొందఱు మోదముఁ
గందురో యానందదీపికన్ సత్యవతిన్ !

సీ॥ గడియించినాఁడ లక్షలు మూఁడునాలు, గిం
కను గడింపఁగ శక్తి గల్గువాఁడ ;
నూఱులు వేలు సంతోషమ్ముతోడ స్నే
హితులకుఁ బేదల కిచ్చినాఁడ ;
శనిమహాదశ ప్రవేశము గాంచ సర్కారు
పత్రముల్ గొని నష్టపడిన వాఁడ ;
అసలువడ్డీ లిచ్చి విసువుచెందక ఋణ
పాతకమ్మునకు లోఁబడిన వాఁడ ;

తే॥ కష్టములు చుట్టుకొనియు లక్ష్యమ్ము గొనక
జోడు తేజీలు విడి, సతి సుతుఁడు సుతయుఁ
గలవుగాఁగ విచార సాగరమునఁ బడి
బుడుత మన్నఁడె సుతుఁడుగాఁ బొంగువాఁడ.

తే॥ ఏఁబదొప్పె ; ముప్పదులు పోయెను బాఱె ;
ఇరువదులు కష్టములు గని యెఱుక మీఱె ;
ఇంక నిరువదియుం దున్న దే ఘనంబు ;
నాకుఁ దెలియును, బెఱులు గనంగవలయు.

తే॥ స్వీయచారిత్ర మందు విశేషమున్న
అద్భుతచరిత్రములు పెక్కు లమరియున్న
ఆత్మ చారిత్రము రచింప నల్పమగునె?
ఒక్క సత్ప్రభు చరితము నొప్పకున్నె?

చం॥ అని తలపోసి, పల్మరదియా యిదియా మఱియొం
డయంచు నె * మ్మనమున నుయ్యేలందుబలె మంతన
మూఁపియు నిశ్చయించికొం * టిని దలదాఁటు కా
ర్యము ; గణింతునె ప్రస్తుత కష్టముల్ వినా * తన
యతనమ్ముఁ దాఁకునని? ధైర్యము వీడ దదేమి చిత్ర
మో!

తే॥ కాళిదాసాది కవివరుల్ ఘనతఁ గనిరి ;
వారి మీఱుచుఁ బ్రఖ్యాతి వడసె నౌర
కొన్నిటను మిన్న యైన యాంగ్లోకవీంద్రుఁ
డల్ల షేక్స్పీరు మహనీయుఁ డప్రతిముఁడు!

చం॥ అతఁడు రచించె ముప్పదియు నాలును రూపము
లాంగ్లభాష ; భా * రతమనఁ జెల్లు నాటక విరాజి
తమా నల బింబవర్గ ; మ * ద్భుతముగ జ్ఞానబోధ
నయబోధలఁ గూర్చుఁ ; దెలుంగు బాసనౌ * చితిఁ
గను మార్పులొప్పఁగ రచించిన నెంతటి మేటిగ్రం
థమో!

26351
25-3-71

మ॥ అథి, లాస్లైథ, లయార్స, రమ్యక, తిమన్యాథీన, సీ
జర్, మహా * పథ, ప్రక్లేశక, సింహాలీనక, కళాపా
త్రా, త్రయోల్లాసక్ర * స్యథ, కర్యాలన సాఖ్యబిం
బకము లీరాఱుఁ విషాదాత్మక * ప్రథమంబుల్ ;
పతన ప్రదర్శనములఁ బాటింపవే జ్ఞానముఁ ?

చం॥ ప్రళయ, ప్రతిక్రియా, వశిజ, భ్రాంతివివాహా, వి
వాహభంగ, ధూ * ర్తలలన, కాముకాపజయ,
భ్రాంతివిలాస, సతీజయ, ప్రవా * సలలిత, మిత్రవం
చన, వసంత వినోద, పతివ్రతా, స్వరా * నల విఫలా
ఖ్యలౌ పదియునాల్గు ముదావహ బింబ రత్నముల్.

కం॥ ఈరేను బింబకము లాం
గ్లో రాజుల చరితములను గొన్నిటిఁ దెల్పుఁ
బోరుల వధల స్థిఱుచు ;
నారయు నన్నియును ముప్ప దార్బింబముల్.

Tragedies — *Othello, Hamlet, Lear, Romeo and Juliet, Timon of Athens, Julius Cæsar, Macbeth, Pericles, Cymbeline, Antony and Cleopatra, Troilus and Cressida, Coriolanus.*
Comedies.—*The Tempest, Measure for Measure, The Merchant of Venice, Twelfth-Night, Much Ado about Nothing, The Taming of the Shrew, The Merry Wives of Windsor, The Comedy of Errors, All's Well That Ends Well, As You Like It, The Two Gentlemen of Verona, A Midsummer Night's Dream, The Winter's Tale, Love's Labour's Lost.*

తే॥ ఆంగ్లభాషా మహారామమందుఁ గల్గు
గొప్ప లాంధ్రమ్మునకు సమకూర్పఁ గోరి
షేక్స్పియరు కవిఁ బలుమఱు చిత్తమందు
నిలిపితినిగాని మార్గమ్ము తెలియకుంటి.

ఉ॥ ఆశు కవీంద్ర సింహములె యాదురు కొప్పర సోద
రుల్ ; తదా * వేశప్రధాటి వెల్వడిన వృత్తసుభాష
ణముల్ వినంగ నా * యాశయమందు నాటకమయై
విలసిల్లె ; ననంతరంబు నా * కాశయుఁ గల్గె షేక్స్పి
యరు నాగతి నాంధ్రమునందుఁ జేర్పఁగన్.

చం॥ చదువఁగ లేదు సంస్కృతము, స్వల్పమయాంధ్రము
నందుఁ బాండితీ * పదవియు, నా కవిత్వము ప్రవాహ
ముకై వడిఁ దేటమాటలం * బొదలునె యంచు సంశ
యము పుట్టియు నల్లితిఁ గొన్ని పద్యముల్ ; * కుది
రెను ధైర్యమా పయినిఁ గొందఱు మిత్రుల మెప్పుఁ
బల్కులన్.

మ॥ గురజాడాన్వయుఁ డప్పరాయకవి ముఖ్యుండయ్యెఁ
బ్రోత్సాహము * న్నెఱపం, బ్రెగ్గడభానుమూర్తికవి
యున్నెచ్చెన్, నుతించెం బ్రభా * కర విద్వాంసుఁడు; నం
దఱిట్లు పొగడంగా నాకు నాయంబెని * ద్దుర మేల్కాం
చి నృపాలుఁడైన కథయందున్ విన్న చందంబనన్?

సీ॥ అభినవ భారతం బద్భుతంబగుఁ గాక,
అది రచియింపఁగా నలవియగునె ?
అలవి యౌఁగాక ది, యాంధ్రదేశమున శీ
ఘ్రమ్ము వ్యాపించు మార్గమ్ము కలదె ?
కలదు పోయదియు, లోకమ్ము మెచ్చ పెట్టఁగాఁ
గలుగు శక్తియు నాకుఁ గలుగు టెట్లు ?
కలుగుఁగా కదియు, సకాలమ్మునను దొడ్డ
లాభముం గల్గి మేల్గల్గుఁ గాక ;
తే॥ ఇన్నియుం గల్గుఁగాక, నా కెట్టు లిట్టి
పెద్దకార్యముఁ బూనఁగా వెరవు గల్గు ?
మెలిక చిక్కుల నూపిరి సలుపకున్న
నేఁ గయితయల్లు టెట్లు, రంజించు టెట్లు ?
తే॥ భోజరాజును బోలిన భూపుఁ డున్నఁ
గాళిదాసునిఁ బోలు సత్కవియుఁ గల్గు ;
రాజరాజ నరేంద్రుండు ప్రభువమైన
నన్నయ తలెత్తఁడే, తిక్కనయు నిలువఁడె ?
కం॥ ఉత్కృష్టము నూతన మీ
సత్కృతిఁ దలపెట్టినాఁడ ; సంధిల్లదె భా
స్వత్కృష్ణాపాకము భగ
వత్కృప నిండారి యొక్క ప్రభు కృప గలుగన్ ?

ఉ॥ నూఱులు వేలు నిత్తు, రది న్యూనమయైనఁ బదార్థ
డుంగులో * ప్పారఁగ నిచ్చి పుత్తురు, కృపాతిశయ
మ్మున నగ్రహారముల్ * కోరకయే యొసంగుదురు
కొండొకవేళల, నాంధ్రరాజుల * య్యారె! వదా
న్యు; లిప్పుడకటా! యొకరిద్దఱు కానవత్తురే!

ఉ॥ కాలము మాఱిపోయినదొ? కందురొ యల్పమ
పెద్దయట్లు భూ* పాలురు నర్థమన్నను? నెపమ్ములు
వల్కుదు రొక్కొ యీగిధా * రాళమవశ్యమౌనె
డఁ? దిరమ్మ నియబ్బినకీర్తి కుబ్బియుం * కేలయటంచు
నెంతురొ? ఇసీ! యివి సత్ప్రభులక్షణమ్ములే?

మ॥ పలుకాలింపరె యేనుఁ గెత్తువడినం బైకెత్తఁగా నేనుఁ
గే * వలెనంచుర్? నిజమయ్యె నాయెడల నవ్వా
క్యమ్ము; నన్గాంచి లో * కులు కొండాడుదు రేనుఁ గే
యనుచుఁ; జీకుల్వ్రాలెఁ గై యూఁత నీ * వలఁతుల్
గామికి నంతగాంతురు — తలంపన్ జాలిరెట్టించెడిన్.

చం॥ నృపతుల కెంతపాటి యొకనిం బయికెత్తుట? ఐన,
వారి స * త్కృప లభియించు టెట్లు? లభియించిన
నయ్యది ముఖ్యకార్యమై * యుపగతమౌట యెవ్వి
త? మదొప్పిన, మంతురు లడ్డుసెప్ప కో * రుపుగను
టెట్టు, లాపయిని రొక్కము మిక్కిలియైన నెట్టులో?

చం॥ పొగడుట పెద్దకాదు; భువి భూషణ సల్పెడివారు
వేనవే * లు గలరు, పొల్లు బొల్లులఁ గడుంగడుఁ ద
న్పుచుఁ గార్యసాధన * మ్ము గనెడివారు;— మెచ్చ
రొకొ భూపతులుం గలకితిఁ బల్కినన్? బొగడని
కీర్తియే పొడుగుపోయని తెల్పిన సంతసింపరో?

క॥ సామాన్యనరుల పోల్కిని
భూమీశుల నెన్ని మెచ్చఁ బోలునె? విష్ణ్వాం
శామలులు వారిపట్లన్
ధీమంతులు వంకలను గణింపందగునే?

మ॥ కలకష్టములనెల్లఁ దీర్చి, నను సౌఖ్యమ్ముందఁగాఁ జే
యవే, * యిలరాయా! యని కోరరాదు—తన హా
యిం గోరుకోమేలె? అ*న్యులు కైనంటఁగలేని కా
ర్యముల నుద్యోగించి సాధించి లో * కులకు న్మేలొన
గూర్చు యత్నముననే కోరందగున్ సాయమున్.

చం॥ పదియును నూఱు వేయి నరపాలురకుం దృణమట్లు;
నన్నుఁ బోం * ట్లు దనియకున్నఁ గక్కుటితిలోఁ
గాను వారల మెప్పదెంత? అం * గద తవులంగఁ
గల్పకముకై కయిసాఁచినఁ, బేరు సార్థమే * అద
నిది కా, దశక్యమిది, యాదరణీయమొ, యల్పమే,
యనన్?

సీ॥ ప్రాణమ్ముతోఁడ సమానమ్ముగాఁ గందు
రమ్యమా నాదు హార్యమ్ము పట్టు;
మహితమైలాపురీ మధ్యస్థ వరసరో
ధనపతిపార్శ్వ మధ్యస్థమదియు;
అతిరమణీయ, మాహ్లాదప్రదము, కన్ను
లకుఁ బండువైన స్థలంబ యద్ది;
కవితాసతికి కేవి గలిగించు తావు, ల
క్షకు గడింపఁగ రాని స్థానమ యది;
తే॥ అట్టి పట్టున నైశ్చింత్య మబ్బె నేని,
బుద్ధి జిగిమీఱి యుద్దేశమునకు జయము
కల్గదే? అది యేప్రభు కరుణ నమరు?
ఆంధ్రజన సమాదరము ముఖ్యమ్ముకాదె?
తే॥ సంస్కృతమునుండి యాంధ్రభాష నిడినట్టి
నాటకమ్ములయందె భిన్నములు పుట్టెఁ;
గేవలం బన్యభాష యింగ్లీషునుండి
తెనుఁగునకుఁ దెచ్చు కార్యము తేలికగునె?
కం॥ భాషాంతరీకరణము స్వ
భాషం బలెఁ బరఁగుచో సెబాసని మెచ్చన్
భాషాసేవ యొసంగును;
భాషాంతకరణమ పొసఁగు వ్యత్యస్తము గాన్.

చం॥ తెలుఁగు నిటాలియన్ నుడియుఁ దేటలు, గానము
నందు మాధురిం * దలకొని యొప్పునందురుగదా?
— అటులౌటకు మూల మర్మముం * దెలియుదురో
క్కొ ? అక్కృతము తెల్లమయేనిఁ దెనుంగు నాటక
* మ్ములు రచియింతురో వచనముం గతిగా నిడి
మూఁడు పాళ్లకున్ ?

కం॥ ప్రాణ స్వరవిస్తృతియె ప్ర
ధానమ్మగు గానమునకుఁ ; దగవు హలంతా
లౌ నుడుగులుఁ గఠినోక్తులు ;
గాన మజంత మృదుభాష గాదిలిఁ గోరున్.

సీ॥ భాషయందలి రసభావముల్ మదినంట
భరత గానమ్ము లావశ్యకములు ;
పరఁగును గద్యము భరతము వలనఁ, బ
ద్యమొసంగు భరత గానములు రెంట ;
భరతమ్మునందు లోపమ్మించుకేనియుఁ
బ్రాప్తింప గద్యమ్ము పసఁ దొఱంగు ;
భరతమ్ము లేకయుఁ బద్యభావరసమ్ము
స్పష్టమౌ గానలేశమ్ము గదియ ;

తే॥ గణయతిప్రాస బద్ధ లక్షణముతోడ
గాన తంతువు గూర్చిన ప్రాణమైన

పద్య మొప్పినయట్లు బింబమ్ము నందు
గద్యమొప్పదు తెలుఁగున; వేద్య మిదియు.

తే॥ హారమందున్న మణులు ముత్యాలపోల్కిఁ,
బ్రాణవాయువు గల్గు సుప్రతిమ భంగి,
గానతంతువు చేరికఁ గాంచినపుడు
పద్యమొప్పును; లేనిచోఁ, బల్కవలెనె?

తే॥ పద్యరూపకమైన బింబమ్ము నందుఁ
బాత్రముల భాషణమ్ములు పరఁగునట్టి
పద్యములు గానలవముచే భావములను
నెలయఁజేయుచు మది రస మొలయఁజేయు.

కం॥ ముందునకు సాఁగి, మఱి పిఱిఁ
దిం దన్నుచుఁ జదువునపుడు తేటఁ గననిచో
నందమ్ముగాదు, బింబము
నం దొప్పదు పద్యమెపుడు; వ్యర్థంబయగున్.

మ॥ భువి షేక్స్పీరును గాళిదాసు నిటలీపుత్రుండు దాం
తీయు వీ * రవతారమ్ములభేద మాత్ర మొకఁడే
యౌచుం దలంతు న్మదిన్ *దివి నున్నావు, మహాత్మ!
షేక్స్పియర! యీ దేశస్థుఁడే నీదు బు * ద్ధి విశేష
మ్ములు తెల్పఁగా వలయుఁగాదే! నాహృదిన్ నిల్వవే!

అభినవభారతము

౧.

అఖిలబింబము.

నాటక పాత్రములు.

—:o:—

సూత్రధారుఁడు.

వెనిసుదేశపు రాజు.

ప్రబాధుఁడు — పెద్దమంత్రి.

మంత్రులు, రాజసభికులు.

గరస్యేనుఁడు — ప్రబాధుని యనుజుఁడు.

లాదవీకుఁడు — ప్రబాధుని బాధువు.

అథిలుఁడు — మూరుజాతి పురుషుఁడు, వెనిసురాజ్యపు సేనాధిపతి.

కాస్యుఁడు — యువసేనాని.

అయాగుఁడు — అథిలుని యనుచరుఁడు.

రుద్రగుఁడు — వెనిసుపురిలో నొక ఘనకుటుంబీకుఁడు.

మంతనుఁడు — సైప్రసుదీవిలో అథిలునకు పూర్వముండిన ప్రతినిధి.

నావికులు, వార్తికులు, రాజభటులు, సేవకులు, పాటకులు, పౌరులు.

దశదమూన — ప్రబంధుని కుమార్తె, అథిలుని భార్య.

యామిలి — అయాగుని భార్య.

బాణక — కాస్యుని లంజె.

అథిల బింబము.

ప్రస్తావన. *

—:o:—

ప్రవేశము :— సూత్రధారుఁడు.

ద్వి॥ శ్రీరస్తు! విజయోస్తు! క్షేమాభివృద్ధి
కారణమస్తు! సత్కార్యమస్తు!
ఘనులార! ధీవిచక్షణులార! వినుఁడు!
మును గలఁ డథిలుఁడన్ మూరుండు వీరుఁ;
డతఁ డిటలీదేశమందు రాజిల్లు
సతతభాగ్యప్రభాశ్రయము వెనీసు
పురవరమ్మున సైన్యమున నాయకుండు;
అరుదైన సత్కీర్తి నలరారువాఁడు;
వైరివర్గంబు గర్వమడంచి త్రుంచి,
ఘోరయుద్ధములు పెక్కుల్ సల్పి గెల్పు
గాని, క్రొత్తదేశముల్ గాని, కొల్చురాజ్య
మునకు దొడ్డయసమ్ము పొనరిచినాఁడు;

* నాటక ప్రదర్శనమునఁ బ్రస్తావన వదలివేయవచ్చును.

అల యాఫ్రికాదేశమందలి మూరు
కులమువాఁ, డతనిది గొప్ప వంగసము ;
మతము పెద్దలనాఁడె మాఱె క్రైస్తవము
హితమైన కతన నయ్యిటలిదేశమున
వెనిసురాజ్యమునఁ బ్రవేశమ్ము గాంచి
కొనినాఁడు కొల్వు ; బల్ గొప్ప కన్నాఁడు ;
ప్రవిమలవర్తన ప్రఖ్యాతివాఁడు ;
సవరని చామనచాయ గలాఁడు ;
తెల్లవారల ప్రణుతిని గెల్చినాఁడు ;
వల్లవాఁ డన్యుఁడు నాకస్పృశుండు
ప్రేవలు పెద్దలు విందులు గుడుప
సమ్మాళంబైన సఖ్యము పెంచినాఁడు ;
ఈరాజు ముప్పదియేఁడుల బ్రహ్మ
చారి, నిర్మలుఁడు, స్వేచ్ఛావృత్తి తనకు
వలవాటువడి వివాహంబు నొల్లండు ;
నిలిచి నాఁ డతఁడు వెనిస్ పురమంద,
పది నెల లెచ్చోట బవరముల్ లేక
అదను గల్గిన సిద్ధమై బయల్ వెడలఁ ;
గాంచినాఁ డచట నొక్కగుణాలవాల,
నించు విల్తునికోల, మృదుశీల, గోలఁ ;

జంచలించె మనమ్ము, జనియించెఁ గోర్కి—
యించుఁబోణిని దన యిల్లాలిఁ జేయ ;
శక్యమే యిదియు, నశక్యమే చాక
చక్యమ్ముగల ధైర్యశాలికి నెదియు ?

*   *   *

ఎవ్వ ర్తు వింటిరే యీ పైఁడి ముద్ద ?
అవ్వేనీసు పురంబు నధిపుని పెద్ద
మంతుబిడ్డ ; దశదమాన నామంబు ;
ఇంతుల మేల్బంతి, యిమ్ముల దొంతి ;
పదునె న్మిదేండ్ల జవ్వని యల్లబోణి,
చదువులరాణి, యజ్జరె ! పాట వాణి ;
పదునొకండేఁడుల పాయమ్ము నాఁడె
కొదవయయ్యెను దల్లి ; కూఁతురె తల్లి
యై వృద్ధుఁడైన యయ్యకు సేవలందు
ఆ వృద్ధుఁడును బిడ్డ కమ్మయై కరుణఁ,
దనయలుఁ దనయులుఁ దక్కు—వ యాటఁ
దనరి రొండొరుల కాధారులై చెలఁగి ;
తనుఁ బెండ్లియాడ నెందఱో రాచకొమరు
లును రూప మొప్పు మేల్పుట్టువుఁబట్టు

లెంత వేఁడిన వరియింపదు కన్నె ;
స్వాంతమునందుఁ దాఁ జదివిన కథలఁ
గలవారిఁ దలఁచి లెక్కకుఁ గొన దెవనిఁ ;
దెలుపదు మదిలోని తెఱఁ గెవ్వరికిని ;
దన కొకించుక మోజు తప్పలుచోఁ దండ్రి
కని — అమ్మరో ! యితగాఁడు వట్టి పయి
మెఱుపులవాఁడు చుమ్మి, రవంత యేని
తెలుకువ గనఁడు, కొద్దియ నిల్వరమ్ము—
నని తెల్ప, నలుగక యాతని మఱచు ;
జనకున కిష్టుఁడు, చక్కనివాఁడు,
గుణశాలియగు బందుగుని మెచ్చ లేదు ;
పణఁతికి నెచ్చోట వరుఁడు కలండో
యని పల్కఁ, దా వివాహమె తలపోయ
నని తెల్పు, నయ్యఁ బాయఁగఁ జాల ననుచు.

*　　*　　*

కనఁగన లోకంబు కడుఁ జిత్ర ; మట్టి
కనకాంగి నథిలుండు గాంచి మోహమునఁ
దవిలి యెట్లో హితమ్ము బోధించి,
అవమాన మనక యయ్య నెఱుంగ నీక

అర్ధమరేయి గృహమ్మున నుండి
సద్దు సేయక గొనిసని పెండ్లియమ్మ్యె;
అయ్యొఁబో! యద్దాన నావంత యేని
నయ్యిర్వురకు శుభంబయ్యెనే? అయ్యొ!
అయ్యయో! యేనిప్పుడది చెప్ప నేల?
దయ్యము నడ్డంగఁ దరమె యెవ్వరికి?
కల్యాణమైన యా గడియలోపలనె
తుల్యంబు లేని శత్రుభయంబువలన
సైప్రస్సులంక రక్షణ సేయు పనికి
నై ప్రయాణముగల్గి యథిలుండు యాత్ర
వెడలంగవలసె; నా పెయును మర్యాఁడు
వెడలె; దంపతులు దీనినిఁగూడి; రంత
నెల దినమ్ములు సెల్లెనే? అమ్మచెల్ల!
చెలువపై నరగలి సెండి యా మగఁడు
రగులుచు భీకరప్రళయాగ్ని భంగి
భగభగజ్వాలలు ప్రసరించి లోక
మును మ్రింగు నార్భటమున రవళించి
దనుదాన మ్రింగుచుఁ దలక్రిందు లగుచు,
నిబ్బద్ది తెలియఁగా నేరక యొక్క-
దెబ్బలో వనితను దెగటార్చి, తనదు

దుడుకు బయల్పడ దుఃఖవారిధిని
బడి మునుంగుచు దిశల్ బ్రద్దలుగాఁగ
రోదనధ్వానమ్ము రువ్వి, రోసమునఁ
దాఁ దక్ దునుముకొన్న తనుకు నాతరమె
నుడువంగ? — మీరు కన్నులఁ గనవలయు.
జడదారికిని మది జాలి పుట్టించు
నక్కథ సకలలోకాభినుతమ్ము:
అక్కటిక మనంత; మూరట మక్క
జమ్మయి బడబాగ్ని చందము తనరు;
బొమ్మ రక్కసి క్రిక్కుబూమియల్ బయలు
వడుచు సుజ్ఞానమ్ము వర్ధిలం జేయు:
ఆడరు సునీతి, సఖ్యము పెంపుఁగాంచు;
నుడువఁగా రాదు, కన్నులఁ జూడవలయు.

* * *

పడఁతి యేరీతి నబ్బకు డాఁగురించి
యిలువెడలఁగ నొప్పె, నేవిధ మతిలుఁ
దలఘువర్తనుఁడు నయ్యాది సమ్మతించె,
ఈ సందియము జనియించు మీకల్ల
యూహాకించుక తెల్పు టొప్పును గాదె?

అఖిలు ననుచరుం డయాగుఁ డీ తంతు
పథమెఱుంగుచుఁ దన వనిత మూలమున
నడపె. ఆనాటి చిన్నతనమ్మునుండి
పడఁతికిఁ దోడుగాఁ బరఁగుచు సేవ
సల్పుచు నిపుడిప్డె సనియె నాలగుచు —
అల్పమె యాపెసాయ మయాగునకును ?
పరమ దుర్మార్గుఁ డీ పాపాత్ముఁ డెందుఁ
జొరఁబడు నందు సంక్షోభంబు గల్గు
టరుదె ? ఆతని కదె యన్నంబు కాదె ?
ఎఱిఁగె నింతకుమున్న యీ పాతకుండు
కొమరుం డొకఁడు పెద్ద కొలమునవాఁడు
భ్రమగొంట యా మంత్రిపట్టిపై, నాకె
ప్రియము సూపించి తండ్రి యనాదరమున
జయము నలంగి యాసలు భంగపడఁగ ;
వక్కాణమేల ? ఆ వరుని దాఁ జేతఁ
జిక్కించికొని కార్యసిద్ధికై యతని
రొక్కముల్ సొమ్ము లా ద్రోహి తెప్పించి
మెక్కుచు నింకను మెక్కంగఁ గనఁడె ?

* * *

పెద్దమంతిరి యింటి విందుల కరిగి,
తద్దయుఁ బ్రీతిమైఁ దన యుదంతమ్ము
తెల్పి కొమార్తె మదిని జాలిఁ గొల్పి
కొల్పి, యయ్యఖిలుండు కోర్కెఱింగింప,
మనము నర్పించి యా మగువ వేఁడికొనె :—
పెనుపకుమయ్య యీపిచ్చి సంకల్ప,
మియ్యది నెఱవేఱ దే నెఱుఁగుదున ;
అయ్యయు బందుగులం దెవ్వ రిట్టి
నెయ్యము కలనే గణింపరు సుమ్ము ;
ఐయ్యేల? మనకోర్కె నెతకు మూలమ్ము ;
మనమున నిల్పక మఱవుమా, సుహృద! —
అని తెల్పి యూసకు నంతము సూపె.
అఖిలుండు తన వాంఛ నటు వీడఁగలఁడె?
రథమునుబలె మనోరథమును నడప
సారథియున్న నే సాధ్యమౌనంచు
నారసి యతఁడు హృదాశ్లిష్టమైన
నవయతన మ్మధీనమ్ము గావించె
యువనాయకునకుఁ గాస్యుఁడను మిత్రునకు.
ఈ రాయబారమ్ము నీతండు నాల్గు
సారులు నడపియు, సతి యొల్లదయ్యె ;

ఎట్టకేలకు నాతఁ డెఱిఁగించె మూఁరు
పుట్టువు వంగడమును గొప్పయనుచుఁ,
దనపయి ప్రాణమంతయు నిల్పినట్టి
జనకుఁ డొల్లండని సంశయించుటయుఁ
దప్పటంచును. కొంత తడవు యోజించి,
యప్పువుఁబోణియు ననుమతి యొసఁగెఁ,
దండిరి కథిలుండు తనకోర్కెఁ దెలిపి
పెండిలి కతని యభిమతమ్ము గొనఁగ.

*　　　*　　　*

ఈ ఋజుమార్గమునే యంటి సనిన
నేరీతి ఫలితమో యెన్నంగనేల ?
ఘన మల్పమని మనోగతిఁ దోఁచఁగలదె
పెనుగాము తన చెంత వేఁచియుండంగ ?
కలసె ని_త్తఱి నయాగపిశాచ మఖిలుఁ,
బలికెఁ బ్రియము నయభయములు దోఁప :—
జనకున కెఱిఁగించి సమ్మతి వేఁడ
మన ప్రయత్నంబెల్ల మలఁగియుఁ జెడును ;
అయ్య యొప్పిననేమి, యనుజుండు చుట్ట
లియ్య కొనరర ; వార లీకొన్నఁ గూడ,

సతిఁ గోరికోరి యాశలు వ్యర్థమైన
హితవరు లిప్పు డహితవరు లగుచు
కార్యభంగము సేయఁ గడఁగుట నిజము ;
ధైర్యమొప్పఁగ మును దరుణిఁ బెండ్లాడి
పదపడి తెల్పు నబ్బియు నెల్లవారు
మెదలకయుందు ; రీ మెలఁకువ గనుఁడు ;
గుట్టు తప్పనుచు సంకోచింపవలదు,
రెట్టించుఁ బెండిలి ప్రియము నయ్యదియుఁ ;
గాన, నా తెల్పు సూక్ష్మమెఱింగి దశద
మాన నెట్లేని సమ్మతిలంగఁ జేసి
చాటునఁ గేల్పట్టి సల్పుట మేలు ;
నీటుగా నంతయు నెఱవేఱఁగలదు,
నానాతి యామిలి నయమొనగూర్పఁ
గానోపు నిట, నాయకా ! — యని పలికె.

* * *

పడఁతి యామిలి రాయబారమువలనఁ
బొడమదయ్యెను ఫలమ్ము రవంత యేని ;
ఎంత వేఁడినఁగాని యీ చాటుఁబెండ్లి
యింతి, సనేమి! యే నీకొన ననియె ;

తండిరి కాదయుఁ దలవంపుఁ దెచ్చు
దుండగమున కేను దోడ్పడ ననియె ;
అంతలో, సైప్రస్సునం దాల మొలయు
చింత వాటిలి యాత్ర సిద్ధమై తనరఁ
దన వివాహమునకుఁ దరుణమ్ము కాదు,
జనకునకును దెల్పఁ జనదిష్ట, చాటుఁ
బెండిలి జతనమ్ము విడనాడు టొప్పి
యుండు నం, చఖిలుఁ డయ్యాబు నుజ్జగించె.

*　　　*　　　*

వ్యాజ్యమున్న నె న్యాయవాదుల బ్రదుకు,
భోజ్యమున్న నెకదా భూతమ్ము బ్రదుకు ?
అక్కజ మేటి, కయాగుఁ డయ్యాఖిలు
ప్రక్కను జేరి యిప్పగిదిని బలికె :—
అయ్యయో ! యిది మంచి యదనయ్య, నాదు
తొయ్యలి నింకొకతూరి యంపించి
కనవయ్య ఫలము నీ ఘన యత్నమునకు
వినవయ్య నా మనవిని సాదరముగ —
అని తన కోమలి నాయిత్తపఱచి
వనిత దశదమాన నద్దికిఁ బంచె.

యామిలియును భర్త యక్కఱతోడ
వేమఱు కలసిన విధమునఁ బలికె :—
విన్నావు గదవమ్మ, పెనుఁబోరు గల్గ
నున్నట్టివార్త ! అయో ! అథిలుండు
ముందటి యుత్సాహమున లేఁడు, యుద్ధ
మందిఁకఁ దనకు జయమ్ము లేదనుచుఁ,
దనదు ప్రఖ్యాతికిఁ దన కొల్చు దేశ
మున గొప్పకును ముప్పు మూఁడున యనుచు,
అస్తమయమ్ము దాపైె యున్నదనుచుఁ,
గస్తితోఁ బలుమాఱు గణియించు చుండు—
ననుడు, నివ్విత మెట్టు లబ్బెనో యనుచు
వనజాక్షి యడిగె, నెవ్వగ మోము తనర.
అది చెప్పఁగా నేల ? — యామిలి పలికె —
విదితమగా నథిలుని వీక్షించి నంత ;
అలవి మీఱిన వివాహపుఁజింతఁ దవిలి
తెలివిని మబ్బు చెందినవాఁ డతండు ;
నినుఁ బెండ్లియైన గణించునే పెద్ద
గను లోకము జయించు కార్యమ్ము నేని ?
తన కోర్కెకిని ఫలితముగాన కతఁడు
మనము కోల్పడి తమోమయుఁ డయినాఁడు ;

తరుణము కాదియ్యదంతమ్ము తెల్పి
కరుణమై నాయన కైకోలు వేడఁ;
గానఁ బ్రకాశ వికాసమ్మొకించు
కేనిఁ గల్గక యతఁ డీకయ్యమునకు
నేఁగువాఁ, డపజయ మెన్నువాఁ డకట!
ఏ గతియైన నీ మొన లేని ప్రేమ
మఱపురాదని మఱిమఱి వల్కి, జముని
పురమున కేఁగునప్పుడు గూడఁ దనదు
హృదయమ్ము నీనామమే ధ్వనియించి
మృదుగాన భాగ్యమ్ము మించి సుఖించు —
నని తెల్పి వీడుకో లడిగినాఁడమ్మ! —
ఘనుఁ డఖిలుం డెట్టి కడగండ్లు వడునో!

* * *

వినుచుండ గుండియల్ వెసఁ గొట్టికొనియెఁ;
గనుచుండ నశ్రువుల్ కనులందుఁ గ్రమ్మెఁ;
దనపొంటె నఖిలుఁడు తల్లడపడవలసె
నని వగచునె కాని, యయ్యాను మీఱి
నడవంగనేర్చునే నాతి? ఇప్పటికిఁ
గడచినదే తప్పుగా నెన్నుచుండుఁ;

దల్లి లేని కొఱంత తవిలెను మదిని,
ఉల్లమెల్లను దండ్రి కొప్పించుటెట్లు ?
యామిలీ ! మునిఁగితి నంధకారమున !
ఏమియుఁ దోఁపద ; యెఱుఁగఁగాఁ జాల
మేలు కీడులు ; మేర మీఱుచు నిఁక గు
బాలున దుమికి దైవము నమ్మఁదగునె ?
దిక్కుమాలిన పక్కి తెన్నున నిట్లు
చిక్కులలోఁ జిక్కి చింతిలవలసె —
నని గద్గదస్వర మలరంగఁ బల్కి
యును బల్కలేక పల్కుడిగెనునంత,
అక్షిద్వయము మొయిలై యశ్రుజలము
వక్షస్తలమ్మున వర్షింపఁ దొడఁగె.

*　　　*　　　*

అది గని యామిలి — అమ్మ ! నేఁజెల్ల !
ఇది యేమి వెఱ్ఱి ! యిసీ ! నాదు పుట్టు
విందుల కయ్యోనే ? యేఁజెల్ల ! ననుచు,
ఇందీవరాక్షి ముఖేందు బింబమ్ముఁ
గప్పిన చిఱుఁగేల్ కడకుఁ గదల్చి
ముప్పొంగు ప్రేమమై ముద్దులు గొనియుఁ,

గన్నీరు తుడిచి యిక్కయివడిఁ బలికె :—
కన్నెరో! యిట్టి దుఃఖము చెల్లునమ్మ!
అమ్మ! మీ యమ్మ నిన్నప్పగించెఁగద
వమ్మ నాచేత; నీ కాపదల్ దొడర
నిత్తునే, యీప్రాణమేని నీ కీనె?
పొత్తుకానిని గొంటిపో యన కమ్మ;
నీ కన్న మిన్నమానిసియే? — యటంచు,
ఈ కన్నులాన నుమ్మీ! — యని పల్క.
ఇప్పల్కులింతి కమృతధారవోలె
నొప్పి మనఃక్లేశ మొక్కింత శాంతిఁ
గనియె. ఆయమ యమ్మ కలనైన వెనుకఁ
దనకు యామిలి ప్రేమ తక్క వేఱొక్క
తరుణి కృపానువిద్ధంబైన వాకు
నెఱుఁగని కతన నయ్యేలనాగ నిపుడు
కలవైన తల్లియకా మది నెంచి
గుఱి యేర్పడఁగఁ దనకొంకు తీర్పుమనె :—
యామిలీ! నా తెల్వి యడు గంటియున్న,
దేమి సేయుదు? దైవమే గతియంచు
దుడుకుఁగార్యము తలంతునె? సేమ మగునె?
నుడువుమా — యనియెఁ గన్నుల నీరు గ్రాల.

పలికె యామిలి బాల భయము తీఱంగ :—
వలదమ్మ వెఱ్ఱి! దీవన ముంచవమ్మ!
కనఁగలవమ్మ సౌఖ్యమ్ము, నామాట
విను మిదొక్కటి ; నాదు విభుఁడును నేను
నుంతయే నావడిఁ జొప్పడ నీము ;
అంతయు గంటలో నై పోవు నమ్మ ;
కయ్యమునుండి యాగమన మై నంత
జియ్య కియ్యది తెల్పి జేవెట్టి వేఁడఁ
దగును దీవన ; యంత దనుకను మ ర్గ
ముగ నుంచనగు —నని బోధింప, దాన
నశుభ మెవ్వారికి న త్తదె ? — యనుచు
దశదమాన దిగులు తగిలి ప్రశ్నించె.
ఏ మెగ్గువాటిల, దిది నిశ్చయమ్ము ;
నా యతండు నఖిలనాయకుం డిట్లు
తలఁచువారలు ; తప్పిదము కాదు, దీన
సిలు గొలయద యని చెప్పిరి ; కాన,
నోయమ్మ ! యాతని యుసురు కాపాడ
నై యేని నీకొను, మైవచ్చు నమ్మ ! —
యనవుడు, యామిలి న ట్టె వీక్షించి
ననబోణి యడిగె నెన్నఁడు వేళ యనుచు.

తామసింపఁగ రాదు, తల్లి! యీ రాత్రి
యే మేలుగా నుంచు; హితమగు నిక్క
యరసి యేర్పఱిచెద మనతిదూరమున;
ఇరుపురమును మన మేఁగి రానగును
గంటలోపలన; యిక్కడను నయాగుఁ
డొంటరి కావలియుంచు దవ్వులను;
వింటివే యమ్మ యిప్పితము? సంద్రెండు
గంటలు కొట్టిన క్షణము గుమ్మమున
నిలిచియుందును జుమ్ము; నీవు న త్తఱిని
దెలిసి యల్లల్లఁ గ్రిందికి దిగిరమ్ము —
నావుడు దశదమానయు వల్లె యనియె;
ఈ నాకు తాఁబల్కు టెఱుఁగద యయ్యె;
కీడుమేల్ దెలియుశక్తి తలంగియుంట
పాడు దైవముపయి భారమ్ము నిలిపె.

* * *

ఆ నడిరేయి నయాగుఁ డచ్చోటఁ
దా నొప్పికొన్న పద్ధతిని వాకిటను
నిలిచి పారాయుంట నిజ మెన్ని నాఁడె?
తిలకింపుఁ డాతఁ డే తెఱఁగునఁ దొంటి

వరుఁడు రుద్రగుని కై పఱచియు నతనిఁ
బరుగునఁ దోడ్కొ-ని వచ్చుచున్నాఁడో!
పరమ చండాలుఁ డీ బ్రహ్మరాక్షసుని
ఎఱుఁగుట మేల్గాన, నీక్షించరయ్య!

ప్రథమాంకము.

——:o:——

రంగము ౧. — వెనిసు పట్టణము, ఒకవీథి.

ప్రవేశము :—రుద్రగుఁడు, అయాగుఁడు.

రుద్ర. తే॥ చాలు నీకమాటలుడుగుము, చాలుఁ జాలు;
ఔర ! సాధనమెల్ల నీయదిగఁ జూచి
కొనుచు, వెచ్చపెట్టుచు, అయాగుఁడ! దయావి
హీనమతి దాఁచితివిగద యీ విషయము !
ఇంక నీ పల్కులను నమ్ము టెట్టులయ్య ?

అయా. వల్ల కాదయ్య ! చెప్పునదెల్ల వినవు ;
స్వప్నమందైన నీరహస్యంబు నెఱిఁగి
యుంటినేని నన్నిటుపయిఁ గంటగించు.

రుద్ర. అతనియెడ నీకు ద్వేషమ యంటివిగడ !

అయా. కానిచో, నన్ను ద్వేషించి కడకుఁ ద్రోయు
మయ్య. ఇపుడది త్రవ్వంగి నదనుగాదు ;
స్నేహితులకును జెప్పంగ సిగ్గువడుదు.

మ॥ యువసేనాని పదంబునుం బడయఁగా యోగ్యుం
డనో కానొయే * ల వితర్కింపఁగ ? నాదు శక్తి
కిని మూల్యంబెన్నుకోఁ జాలనే ? * ముప్పదిప్ప
ట్టణ పౌరవర్యులభిరాముల్ నానిమిత్తమ్ము చా
* ల వినమ్రత్వముఁ దాల్చి వాని బతిమాలన్
మేలు సేకూఱెనే ?

శా॥ గర్విష్ఠుండు స్వకార్య నిర్వహణ దీక్షాదక్షుఁ డా
తండు యు * ద్ధోద్యంగూర్చి ప్రగల్భ మర్త్యముల
నెంతో వింత చిత్తంబునన్ * బర్వంబల్కు, తు
దిన్, మదీయ యువసేనానిన్, భవద్దర్శనా *
త్పూర్వంబే నియమించుకొంటి ననుచుం బుత్తెం
చె మన్మిత్రులన్.

ఉ॥ ఆయువనాయకుం డెవఁడొ యాతనికిం గలయట్టి
ప్రజ్ఞ యెం * దో యని వింటె ? కాస్యుఁడన నొ
ప్పెడి మేల్ గణికుండు, పద్దులన్ * వ్రాయఁగ
లెక్కఁ గూర్పఁగల ప్రాజ్ఞుఁడు, రూపవతీ ప్రి
యుండు ; నా * ధీయుతుఁడే సెలంగు రణాధిపుల
పైయధికారియై యిఁకన్.

సీ॥ రణరంగమున సేనలను గొని యెఱుఁగఁడు
వ్యూహముల్ పన్నెడి యుక్తి లేఁడు ;

గ్రంథముల్ పఠియింపఁగాఁ గల్గు జ్ఞానమే
కాని స్వానుభవము లేనివాఁడు;
కీర్తిఁగాంచిన రాజకీయ సభ్యుల భంగి
వాగ్వివాదంబుల వరలువాఁడు;
ఒప్పారు పల్కుల మెప్పు దర్పము కాని
కార్యసాధనశక్తిఁ గనని వాఁడు;
తే॥ ఇట్టిఁ డాయువసేనాని; యితని నింకఁ
బెక్కుకదనరంగములందుఁ బేరుగన్న
యేను ననుబోంట్లుఁ బెద్దగ నెన్నవలయు!
కాలగతి యిట్టులున్నది గాదె చూడ!
కం॥ తనకనుల యెదుట, సైప్ర
స్సున రొమ్మున నింక నెన్నొ చోటుల ననిలోఁ
గొనకొని పోరిన ననుఁ దన
యనుచరునిఁగఁ జేసికొనియె నఘలుం డకటా!
ప్రద. తే॥ దైవసాక్షిగఁ బల్కుదు దానికన్న
నఘలు తలవరినోట కే ననుమతింతు.
అయా. అలుకఁ గన్న ఫలమ్ము లేదన్న! వినుము;
సేవయందుఁ గలట్టి విశేష మిదియు.
కం॥ ఇచ్చకము, ప్రాపు, విహితుల
మెచ్చులు సేవకుల కెపుడు మేల్ పదవిం దా

మిచ్చును ; సామర్థ్యంబే
తెచ్చునె? అఖిలుదెస నాకు ద్వేషము తప్పె ?
రుద్ర. తే॥ అప్పు డాతనివెంట నే ననుచరుండ
నగుచుఁ బోనోప.
అయా. అది వట్టి మొఱకు తనము ;
వానివెంబడి నంటి నాపగను దీర్చి
కొందునని నమ్ము ; నా కది వింపనున్ను.
కం॥ పొసఁగునె యజమానులు గా
నెసఁగఁగ నెల్లరకు భువిని ? భృత్యులకు సమం
జస బుద్ధియు విశ్వాసం
బెసఁగంగా నగునె పతులయెడ నెల్లెడలన్ ?
మ॥ ఒడయండే భగవంతుఁడంచు మదిలో నూహిం
చి, తత్సేవలోఁ * గడు నైచ్యంబున కేనిఁ బా
ల్పడుచు, సౌఖ్యంబేది, వాఁడిచ్చుగి * ద్దెఁడునూ
కల్ పరమప్రసాదమని తృప్తింగాంచు, వార్ధక్య
మున్ * బడయం ద్రోపుడుసెందు సేవకులు
శ్వానంబుల్ ఖరంబుల్ గదా !
మ॥ పయికిన్ మెప్పుగ సేవఁ జేయుచును, విశ్వాసమ్ము
తోఁపింప వా* ర్తయు వేషమ్మును దాల్చి, స్వాం
తమున నాత్మశ్రేయ మెల్లప్పుడా * రయుచున్

వీలున జేబునింపుకొనుచుం ద్రవ్యము సేకూర్చి
స్వే * చ్ఛ యొసంగం దనకొల్వువీడునతనిన్ శ్లా
ఘింపఁగాఁ జెల్లదే ?

కం॥ ఈ తెలుఁగు సేవకుఁడు జు
మ్మీ; తలఁపకు వెడఁగననుచు; మెల్లగఁ బనిలోఁ
బ్రీతి నటించి స్వకార్యం
బే తీర్పఁగ నథలు వెంట నేఁగెడు వాఁడన్.

చం॥ మదిఁ గలయట్టి మంతనము మర్మము నోష్ఠకు
మప్పి యోక్తులన్ * విదితముసేయువర్తనము
నేర్తునె ? నేర్చిననాఁటఁ గోలె నా * హృదయ
ము తావుమాని వెలికెక్కి భుజమ్మునుండఁ జెల్ల
దే * పసుపురు నంటి చూడఁగను ? బాపురె !
మీ కనువాఁ డయాఁగుఁడే ?

రుద్ర. ఉ॥ ఎంతటి గొప్పభాగ్యము వహించునహా యల
మోటు మూరు బ * ల్వింతగ నిట్టు లింత యవ
లీల సతీమణి నందెనేని !

అయా. గ * ల్లంతున వాని
పెండ్లి విఫలం బొనరింపఁగ, నాపెయయ్య వి *
శ్రాంతి చెడంగ లేపియుఁ బురంబున నియ్యది
చాటఁగా నగున్.

కం॥ తండ్రిని బంధుగులను బె
    క్కండ్ర ననిపి, వారి కనలు కార్చిచ్చులచేఁ
    దీండ్రఁ గలిగించి యతనికి
    మంత్రాటమెసంగ సుఖము మాపఁ గడఁగుమా.
సీ॥ పూఁ బాన్పుపైన నిమ్ముగఁ బండియుండంగఁ
        గొల్లేటిదోమలు కుట్టినట్లు,
    అమృత తుల్యంబగు నాహారమునఁ గుంచె
        డుప్పుఁటేటి యిసుక గుప్పినట్లు,
    పండువెన్నెల గాయుచుండ మబ్బులుగూడి
        యిరులు గ్రమ్ముచు వాన గురిసినట్లు
    నిశ్చల ధ్యానంబు నెగడఁగాఁగోరు భ
        క్తులచుట్టు గంటలగోల యట్లు,
తే॥ పలుగతుల వేధఁ గల్పించి, ప్రబ్బుపెంచి,
    సంతసము కొంత డించి, విసమ్ము నించి,
    అంతరించున యట్లు ప్రయత్నములను
    విసువుఁగాంచక యింకఁ గావించుమయ్య.
రుద్ర. తే॥ అదిగో అదె యాపెయబ్బగృహంబు, బొబ్బ
    వెట్టి యఱచెద.
అయా.   కానిమ్ము; భీకరమగు
    ధ్వని యొసంగఁగ, నర్ధరాత్రమున నగ్గి

రగిలి నగరికి నాపద మిగిలినట్లు.

రుద్ర. ఓ ప్రబంధ! ప్రబంధ! ఒహో ప్రబంధ!

అయా. నిద్రలెమ్మా, ప్రబంధ! హా! నీ గృహమున
దొంగలయ్యా! లే! దొంగలు, దొంగలయ్యా!
కూఁతురిని, సంచులను జూచుకోఁగదయ్యా!

ప్రవేశము :—మేడపైఁ గిటికీయొద్ద ప్రబంధుఁడు.

ప్రబం. భీకరంబైనయట్టి యీ పిలుపునకును
గారణంబేమి? ఎవరది?

రుద్ర. కసరకయ్యా!
ఇంటనందఱు నున్నారె?

అయా. ఇంటి తలుపు
లన్ని బద్రమె?

ప్రబం. ఇట్లేల యడిగెదీవు?

అయా. శా॥ అయ్యా! దోఁపిడి యయ్యె నీదు గృహ; మయ్యా! నీహృదిన్ వేనవేల్ * ద్రవ్యాల్ సేసిరి; అర్థభాగమయి నీ ప్రాణమ్ములున్ గ్రుక్కెఁ; న * య్యయ్యో! యిప్పుడ నీ కుమారికను నీ హంసంగళంకుండు మూర్ * శయ్యం జేరిచి క్రీడసల్పెడినయో! జాగొప్పనే యిప్పుడున్?

తే॥ లెమ్ము ! దిగిరమ్ము ! పౌరుల లేపి యిపుడ
మూరు కడకేఁగి నీదు కుమారిఁదెచ్చి
కొమ్ము ; కాకున్న, రక్కసి కూనలకును
తాత వాదువు పొమ్ము ; తథ్యమ్ము సుమ్ము.

ప్రబం. ఓరి ! మతి చెడెనో నీకు ?

రుద్ర. ఓ ప్రబంధ !
నన్నెఱుంగవె ? గొంతు గుర్తెన్న లేవె ?

ప్రబం. ఎవఁడ వీవు ?

రుద్ర. రుద్రగుఁడనం చెఱుగుమయ్యా.

ప్రబం. ఓరి పలుగాకి ! నీ వఁటరో పిసాసి !

ఉ॥ నాయిలు చాయ రావలదు, నాదు ననుంగుఁగు
మారి నీకుఁ గా * దోయి యటంచుఁ జెప్పితిఁ
గదోరి మఱికేమఱి తేటమీఱ! ఏ * లా యిటు
లీవు తప్పఁదిని లాహిరిసెందియు దుష్టబుద్ధి నా
* హాయి సెడంగ నార్చితివిరా ? నిను దండన
సేయు టెంతరా ?

రుద్ర. తే॥ శాంతము వహించు మోయయ్య !

ప్రబం. మహారుర యిది.
నాగృహమ్మున దోఁపిడి సాగెనంటె,
పొలము పట్టున యిల్లని తలఁచితివిర ?

రుద్ర. అయ్యా! పెద్దయ్యా! కల్లగా దరయకుమయ్యా!

అయా. అయ్యా! దయ్యము చెప్పినదనుచు నీవు
దైవమునకు మ్రొక్కఁగ లేని తార్కికుఁడవు!
నీపయిని నక్కటికఁ గాని నీకు మేలు
సేయవచ్చిన మస్తు బల్ చెట్ట లనుచుఁ
దలఁచి నీకూఁతు బర్బారి తత్తడికిని
అప్పగింతువఁటయ్యా! వహావ్వారె! సకి
లించు మస్తల నింకఁ గడించఁ గలవు!

ప్రబం. పాడెగట్ట! యీ బూతులబాడఁ డెవఁడు?

అయా. నీ కుమారియు మాదను డీకు మీఱఁ
గూడి గుడిగుడి గుంజము లాడికొనుచు
నున్న వార్తఁ దెల్పఁగ వచ్చి యున్న వాఁడ.

ప్రబం. మాలగాఁడవు నీవు!

అయా. ఈవు —— మంత్రివి గద!

ప్రబం. వీని వదరుల పూఁట మీవే వహింప
వలయుఁజుమి, రుద్రగుఁడ! నినుఁ దెలియుదుఁ గద.

రుద్ర. అన్నిటికి నాది పూచీ గదయ్యా, యింక
సాంతముగ నా మనవి విను శాంత మొప్ప.
అయ్యా! యియ్యర్థరాత్ర మియ్యమవసనిసి
వేళ, నీముద్దుపట్టి, యందాలపుట్టి —

త్రోడు పల్లెవాఁడొకఁడు మఱేఁడు లేఁడు —
ఇలు వెడలి చని మూరుని వలపుఁ దీర్ప
నతని కౌఁగిటఁ బడుట నీ యనుమతంబు,
అభిమతము, ప్రియమైన-చో, నయ్య! మేము
ఎగ్గొనర్చితిమయ్య, నీ కిపుడు; నిజము,
గొప్ప తప్పిదమని యొప్పుకొందుమయ్య;
కానిచోఁ, బాడియే యిట్లు కరుణమాలి
మమ్ముఁ దెగడుట, దూరుట, మండిపడుట?
ఆర్య! ఘనవర్య! పరువు మర్యాద విడిచి,
మీ గరువమెల్ల మఱచి, నే మిమ్ము నాక
తాయతనమునఁ జెనకుట తలఁతువయ్య!
నీకు డాఁచి, నీ మేకోలు లేక చనుట
నిక్కమేని, వక్కాణింతు నిర్భయముగ,
మఱియు, మఱిమఱి మఱియు, నోమాన్యచరిత!
నీకుమారి, మేల్ సుకుమారి, నిన్ను మీఱి,
పగ్గియును మాఱి, పోఁడిమి పాడువాఱి,
నేఁడిచట రేపచటనగువాఁడు, ద్రిమ్మ
రీఁడు, వింతవాఁ, డెడకడవాఁడు, మూరుఁ,
డట్టి యతిథిలునిపై మోహ ముట్టిపడఁగ,
నతని పజ్జకుఁ బఱచెనయ్యా! గృహంబు

నరయుమయ్యా! పడుకటింటి యందయేని,
ఎందు నేని నీ కొమరితఁ గందు వేనిఁ —
బెద్ద ప్రెగడవు నీకును హద్దు గలదె? —
బెట్టిదములగు శిక్షలఁ బెట్టి నన్ను
దండన మొనర్పుమా, ప్రబంధ! నయబంధ!

ప్రబం. ఓరెవఁడు రోరి! వెల్గింపరోరి దివెలు!
ఒకటి తెమ్మిట; కేమి కీడో దవునొ, మన
వారి నందఱ లేపు; మయ్యారె! నాదు
స్వప్నమును బోలియున్న దివ్వార్త! సత్య
ముగ నెమదిఁ దోఁచి నాగొంతుమూయఁజొచ్చె!
దివియఁ గొనిరార, యోరోరి! దివ్వె! దివ్వె!

[నిష్క్రమించును.

అయా. ఉ॥ మిత్రుఁడ! వీడుకో లొసఁగుమీ; యిఁక
నే నిట నుండరాదు; నా * క్షౌత్రముఁ దీర్చికోవ
లయు కార్యమునుం దలపెట్టి వానికిన్ * శత్రు
వుగాఁ జరింపఁ జనునా? విను, మిప్పుడు వాని
పేర్మిన * క్షత్రము లంటియున్నయది; కావున
ముఖ్యము వాని మైత్రియున్.

మ-కో॥ ఈయ కార్యమునుండి వానికి నెట్టిరట్టడి కల్గి
యున్ *ద్రోయఁజాలరు మూరు; నాతనితోడఁ

దుల్యుఁడు లేఁడు సూ * నాయకుం డౌరుఁ డె
వ్వఁడున్ ; బయనమ్ము సిద్ధమ యిప్పుడున్ * జే
యంగా వలెనయ్య యుద్ధము, చేరి సైప్రాసు దీవి
లోన్.

చం॥ అటులగుటన్ హృదంతరమునం దఖిలుం గడు మ
చ్చరించుచున్ * నటనమునం బ్రియం బెసఁగ నాఁ
డొక యేఁడుగఁ గొల్చుచున్, దటిన్ * గుటుకున
బ్రింగఁజూడఁగ నగున్, సఖ!—ఆతని చోటు చేరి
య * చ్చట నిలుతున్ ; భగీరథుని సత్రమ —
ఆకడ కన్ను పీరలన్.

[నిష్క్రమించును.

వీధిలో ప్రవేశము :—ప్రబంధుఁడు, దివిటీలతో సేవకులు.

ప్రబం. శా॥ ఘోరారిష్టము ప్రాప్తమయ్యె ! ఇఁక నా
కున్ జీవితంబందు న * బ్బో ! రూక్షవ్యథ, యం
ధకారము, విషంబుం గాక వేఱొండు లే * దౌ
రా ! యెంతటి పాపినైతిఁ ! గల సత్యంబయ్యె !
— నా ముద్దు ప * ట్టీ ! రాచిల్క ! అయో ! కిరా
తుకడఁ గట్టికట్ల పాలౌదు వే !

ఉ॥ నాయన, రుద్రగా ! యెటుఁ గనంబడె నాదు కు
మారి ?—మూరుతో * నా ? యకటా ! కటా !

ఎటుల నాపెయకా మదిఁదోఁచె నీకు? అ *
య్యో! యిఁక నేల సందియ, మయో! పెనుఁద
క్కిడి మోసకత్తె యే * నాయెడ నాతనూజ?
— తగునా యిల బిడ్డలఁ గాంచు కోరికల్?

శా॥ తేతెం డింకను దివ్వెటీలు దివెలుం; దీపించుఁ
డీ చుట్టలన్ — * సీతో నేమనె? — నిన్నుఁ గై
కొన మదంగీకారమీనైతి న * న్నా తప్ప య్యోఁ
గదన్న! — పెండ్లి ముగిసెన్గా నెంతువే? —

రుద్ర. మూఁడిన * ట్లే తోఁచున్ —

ప్రబం. నను పీడి, దైవము!
అయో! యేరీతిఁ దా నేఁగెనో!

ఉ॥ కండయు నెత్తురుం గొనిన గాదిలి కూఁతురు ని
ట్లు సేసె; నో * తండ్రులార! మీకొమరితల్
పచరించెడి వర్తనమ్మునన్ * మెండుగ నమ్మికల్
నిలిపి మీఱిన యంగదఁ దెచ్చికొందురే! * పం
డెను నాదు పున్నెము, సెబాసని హారతులీయఁ
జెల్లదే?

ఉ॥ మందులు మంత్రముల్ గలవు, మానసముం గరఁ
గించు నంచు వా * కొందరు గాదె? నిక్కము
యగుం దలపోయఁగ; బుద్ధిపేర్మి మా * యుం,

దమి మీాఱు, నయ్యావి ప్రయోగము సేసిన — అ
య్యా! రుద్రగా! * కంపువె దీని నీ చదువు గ్రం
థములందు ? —

రుద్ర. అవునయ్యా, సత్యమే.

ప్రబం. కం॥ ఈ తెరువు చనుఁడు కొందఱు,
నా తెరువునఁ గొందఱరుగుఁ, డేఱుకొందఱు; మ
ద్భ్రాతను వే రమ్మనుఁ, డీ
రాతిరి యా దుష్టుఁ బట్టి ప్రహరింపవలెన్.

ఉ॥ ఎచ్చట వారి నిర్వారను నిప్పుడ వైళము పోయి
పట్టఁగా * వచ్చును తెల్పఁజాలుదువె, బాబుర,
రుద్రగ ? —

రుద్ర. అయ్యా! సాయమున్ * దెచ్చితి
లేని నే నతనినిం గనిపట్టుదు నంచు నెంచెదన్ *

ప్రబం. చెచ్చెర దండి మ్రూఁక యిదె చేర్చెద ; నాదెసఁ
ద్రోవఁ ద్రొక్కుమా.

కం॥ ఇంటింటఁ బిలిచి జనము
న్వెంటంగొనుఁ; డాయుధములఁ బట్టుఁడు చేతన్;
బంటులఁ జీరుఁడు ; — రుద్రగ !
అంటు నెఱపి త్రోవ సూపి, యట మేల్గనుమా.

[నిష్క్రమింతురు.]

రంగము ౨.

వెనిసు పట్టణము, మఱియొక వీధి.

ప్రవేశము :—అథిలుఁడు, అయాగుఁడు, దివిటీలతో సేవకులు.

—:o:—

అయా. తే॥ ఆలమందుఁ బెక్కుండ్రను యముని కడకుఁ
బంపఁగా వెనుదీయని వాఁడనయ్యుఁ
దక్కువేళల వధకుఁ జిత్తంబు నొగిలి
చేతు లాడకుండుచు బాపభీతి తగిలి ;
నేఁటి పుణ్యాన, ఈ నామునేమమునకు
ఎడను తప్పెను ; నాల్గైదు తడవ లిచట
డొక్కలో గ్రుచ్చనుంటిఁ గచిక్కు మనఁగ.

అథి. మంచిదయ్యె! నీయురకుంట మంచిదయ్యె.

అయా. పెద్దగా నార్చి, పలుమఱు పిలిచి లేపి —
ఎట్లెఱింగెనొ కాని యూహింపఁ జాల —
ఈరహస్యంబు సెప్పి, మీ పేరు నుడివి,
మూరుఁ డల్పుఁడు, కులగోత్రములు దెలియని
ద్రిమ్మరీఁడు, దోఁపిడికాఁడు, రిత్తకాఁడు,
మోటుబర్బరుఁ డనుచు, నీమొగి వచింప

రాని వినరాని నీచపుఁ బ్రల్లదములు
ప్రేలె — ఇన్నిన్ని యని లెక్క పెట్టరాదు ;
కోప ముదయించి రవులంగ నాఁపుకొంటి,
బల్మిమెయి, నాకె వింతయౌ తాల్మిఁ దాల్చి.

అథి. మేలు మేలు ! నీ శాంతము మెచ్చికొంటి.

అయో. ఇంతకును ముందు మాట, మీ యుచితకార్య
మెల్ల ముగిసెనె ? కడతేఱెనే వివాహ ? —
మిదియ మీ భృత్యుఁ డిత్తఱి నెఱుఁగఁగోరు.
అబ్బ సామాన్యుఁడని మన మనఁగఁజెల్ల ;
దతని కిక్కకు నందఱు నడఁగియుందు,
రవనిపాలుని కంటెను నాతని యెడఁ
బురజనుల భక్తి విశ్వాసములు సెలంగు
నెక్కుడుగ ; అట్టి బలవంతుఁ డేమి సేయు
నోయని తలంచి నాడెంద ముత్తలపడు ;
మీదు కేల్పట్టు విడిచియు మీరు నెట్టి
పాట్లు నిక్కట్లుఁ బెట్టునో బమ్మ కెఱుక !
తనదు శక్తి సామర్థ్యముల్ దండి నెఱపి
మిమ్ము దండించునే కాని మిన్న కున్నె ?

అథి. ఉ॥ అక్కసు దీర్చికోఁ దలఁచి యాతఁడు నాప
యి నెట్టి తప్పులన్ * గ్రక్కసలీల మోపి, ననుఁ

గాటియ పెట్టఁ గడంగినం, దుదిన్ * లెక్కకు
వచ్చునే యవి ? గణింపరె నావలనన్ వెసీను వే
* రెక్కను, వన్నెమించె, లభియించెను రాజ్య
ము నంచు మంత్రులున్ ?

ఉ॥ చెప్పఁగనేల యిప్పుడు ? వచింపఁగఁ జెల్లునె త
న్నుఁ దాన బల్ * గొప్పగ ? చెప్పుకోవలయు
కోపునఁదెల్పుదు రాచవంగసం * బొప్పును నా,
కుతాణి సిరియుం బరువుం గలవంచు; నెత్తిపై *
నిప్పురి పెద్దలట్లు చవుతెత్తకయుండిన, మూరుఁ
డల్పుఁడే ?

తే॥ విను, మయూరుఁడ ! దశదమానను, ధనంబు
ఘనము నందఁగఁ జేపట్టితినె ? మనంబు
నందు దరిలేని మరులు మోహంబుఁ దవిలి
నన్నుఁ బురికొల్పకున్న, ఈ నాల్గు మూడు
కడళులఁ గలట్టి కలుములఁ బడయుటకును
అనుమతింతునె, స్వేచ్ఛా విహార వృత్తిఁ
బుచ్చి సంసారబంధముల్ దెచ్చికొనఁగ ? —
కాని, యటుచూడు ! ఆవచ్చు కాగడాలు
జోతులును ఎచ్చటివో యూహ చొన్పఁగలవె ?

అయూ. వారె తండ్రియు నాతని పరిజనములు ;

మీరు లోనికిఁ జనుటయ మేలు.

అధి. ఛీఛీ!

వారు నన్నుఁ గనుంగొనవలదె? నాదు

నంగడము, పేర్మి, సిరియు నెఱింగి, విమల

మైన నా ప్రేమఁ దెలిసి, మర్యాద మీఱ

మెచ్చరే నను?— కాని, యా వచ్చువారు

వారె కానెంతువే?

అయా. కారు, వారు గారు.

ప్రవేశము :—కాస్యుఁడు, దివిటీలతో రాజభటులు.

అధి. నగరు భటులును నా యుపనాయకుండు.—

నెయ్యులార! మీ సేమము నెగడుఁ గాత!

ఏమి వార్త దెచ్చితిరయ్య?

కాస్యు. ఏలినతఁడు

నతు లెఱింగించి మిమ్మాక్షణంబ యరుగు

దేరఁగోరి పంపఁగ వచ్చినార మయ్య.

అధి. కర్జ మేమని తలఁచెదు, కాస్య!

కాస్యు. అయ్య!

అల్ల సైప్రస్సు విషయమే యని తలంతు;

ఆత్ర మాట నిజము; నేఁటిరాత్రి, యోడ

రేవు నుండి వార్తలు పదిరెండు వచ్చె,

ఒకటివెన్క మఱొక్కటి; యోలగమున
మంతురుల్గూడియున్నారు; మఱియు మఱియు
మీకు నామతు లంపిరి, మేటిమగఁడ!
విడిదిపట్టున మీరగపడక యిపుడు
ముత్తైగలఁ బంచిరయ్య మిమ్ములను రోయ.

అథి. నన్నిచటఁ గనిపట్టుట నాఁడెమయ్య;
కాస్య! యీ యింటిలోన నొక్కనుడి నుడివి,
యిదిగో వచ్చితి మీవెంట నీక్షణంబ. [నిష్క్ర.]

కాస్యు. అనుచరా! యేమి సేసెను నథిలుఁడిచట?

అయా. నెచ్చెలీ! యిట నతనికి లచ్చి దొరకె;
అదియు దక్కినచో నేమి కొదవ గలుగు?

కాస్యు. తేట పడదయ్యె నీమాట.

అయా. తెలియు, మన్న!
అతని కిటఁ బెండ్లము లభించె.

కాస్యు. అది యెవర్తి?

అయా. ఎవరితా? — [పునః ప్రవేశము:—అథిలుఁడు].
నాయకా! సిద్ధమే వెడలఁగ?

అథి. తెరలుఁడికఁ.

కాస్యు. అదె! మఱియొక తెగయువచ్చె.

అయా. అది ప్రబంధుఁడు. — నాయకా! పదిలమయ్య!

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఆం. ప్ర.

అతఁడు చెట్టసేయఁగ నెంచి యరుగుదెంచు.

ప్రవేశము:—ప్రబంధుఁడు, రుద్రగుఁడు, దివిటీలతోను ఆయుధములతోను సేవకులు.

అధి. హాఁ! నిలుండట దవ్వుల.

రుద్ర. ఓ ప్రబంధ!

వాఁడె మూరుఁడు.

ప్రబం. చోరుఁడు! పట్టుకొనుఁడు!

[ఇరు ప్రక్కలవారు ఖడ్గములు దూయుదురు.

అయో. రమ్ము, రుద్రగ! యెదురయి రమ్ము నాకు.

అధి. పట్టియము లెల్ల నెఱిలలోఁ బెట్టుఁ డింక,
మంచునకుఁ ద్రుప్పుగాని యవి మాసిపోవు;—
ఆర్య! ప్రెగ్గడపెద్ద! మీ యాయుధముల
కన్న మీయొండ్లు తద్దయు గారవింతు.

ప్రబం. శా॥ చోరాగ్రేసర! యేడ దాఁచితివిరా, శుం
ఠాధమా మత్సుతన్? * క్రూరాత్మా! యిటు
ముద్దరాలిఁ గని సీకుం జెల్లునే మంత్రముల్ *
పారంజేసియు మందులం దెలివి తూలం బుచ్చి
యిల్వాపి తో * ద్వేరం దేఁకువగొంట? ఘోర
పుర! భీతిం గాంచవే గుండియల్?

చం॥ జననముఁ దొట్టి పోమొసఁగి జడ్డెఱుంగని బిడ్డ,

తన్నుఁగే * లోఁగొనఁ జనుదెంచు రాకొమరులన్
మది కెక్కని కన్నె, పెండ్లియా * ల్లనని ప్రతిజ్ఞ
సేయు నబలామణి, యచ్చపుఁ బైఁడిబొమ్మ, మే
* ల్గొనముల రాసి, రక్కసిని గోరి వరించెనె నిన్ను
మూరుఁడా ?

ఉ॥ గారడికాఁడ ! నీ కపట కార్యము లీయెడ సంశ
యింతు రే * యేరును ? నమ్మఁ జాలుదురె యి
మ్ములఁ జిమ్మి భయమ్ముగూర బ * ర్బారుని పజ్జకుం
బఱచె బాలిక నా; నగరే ? కిరాత ! బల్ * ఘో
రపుమాయలన్ వసముగొంటివి నాయనుఁగుం
గుమారితన్.

కం॥ ఈ నేరమ్మును న్యాయ
స్థానమ్మునఁ దెల్పి నిన్ను దండితుఁ జేయం
గా నిశ్చయించితిని ; ని
న్నీ నిముసము పట్ట నాజ్ఞ యిచ్చెదఁ గనురా.

తే॥ బంటులార ! యీ దుష్టునిఁ బట్టికొనుఁడు ;
మన వెనిసుపురి శాసనాలను దృణీక
రించి, దాటి, మీఱిన కల్లరీఁడు వీఁడు ;
దండనాయకుఁ డని మదిఁ దలఁప వలదు ;
భయపడక ముట్టుఁడీ ; పట్టువడఁడ యేని

గొట్టుఁసేసియుఁ గనరు మీరెట్టి సొంటు.

[ఇరు ప్రక్కల వారు ఖడ్గములు దూయుదురు.

అధి. నిలుఁడు ! నిల్పుఁడు మీ ఖడ్గములను!—మీరు ;
మీరు నావారు : నాకును దారి సూప
వలయునే యిటుఁ జివ్వయు వలనయేని ? —
సచివవర ! మీ ముఁదల శిరసావహింతు ;
నాదు నేరంబుఁ దీర్చికొనంగ నిపుడు
మీరు నన్నెచటికిఁ జనఁగోరువారు ?

ప్రబం. ఎచటికా ? బందెకానాకు — అచట నిల్చి
యుండవలయు, నిఁక బిల్చి నీ దుండగమ్ము
నరయువరకు.

అధి. విధేయుఁడ నౌదునయ్య ;
కాని, యుద్ధాన మన జేని కర్జ మెట్లు
తీరఁగలదు ? నాకై యిప్డు వీరి నంపి
నారు, వెంబడి వడిఁ జనుదేరఁ గోరి.

భటు. సత్యమయ్య, వజీరయ్య ! సభను దీర్చి
యున్నవాఁడు జేఁ డిప్పుడ ; యొక రొకరుగ
మంత్రులును సభ్యులును జేరి మంతనములు
సలుపుచున్నారు ; మీకయి పిలుపు నంపి
నారు ; నే నెఱుంగుదునయ్య, నమ్ముమయ్య.

ప్రబం. — [కవిరాజ విరాజితము.]
అవనిపునోలగమా నడిశేయిని !—హా !—అగుఁ
బో! కొనిరం డితనిన్ ;* ప్రెవడలు తేఁడు గణిం
పరె నా మొఱఁ బెద్దగనుం దమ యంకిలిగన్? *
రవులకయున్నె యనర్థము లిట్టి దురాగతముల్
భరియించినచోన్ ? * సవగోని తెక్కలి కాం
డ్రఱజాతు లెసంగరె యింతట మంతురులై ?

[అందఱు నిష్క్రమింతురు.]

రంగము 3.

రాజగృహామున సభాస్థానము.

ప్రవేశము :—రాజు, మంత్రులు, సభ్యులు - ఒక బల్లచుట్టుఁ గూర్చుండి ;
రాజభటులు - సమీపమున నిలిచి.

రాజు. తే॥ ఏది నమ్ముటకును దోఁచరాద — యిపుడు
తెలుపఁబడిన యుబుసులు పలు తెఱఁగులయ్యె.

మం. వాస్తవమె యెచ్చుతగ్గు లివ్వార్తలందు ;
నాదు లేకలు నూటాఱు నావల నెడి.

రాజు. నావి నుడినెడి నూట యెన్బది యటంచు.

సభి. నాయవి వచించు నిన్నూఱు నావలనుచు ;

కాని, యీ భేదమంత ముఖ్యమ్ముగాదు,
దూరముననుండి గణియించు కారణమున
వేలు వేలు లెక్కలగుట వింతలేదు.
స్పష్ట మొకటి యివ్వార్తల వలన నిపుడు —
తురక దండు సైప్రస్సుకై తొడరి సనుట.

రాజు. అది నిజము, సంఖ్యభేదములైన నేమి,
మొత్తమున నిందు మనకు విపత్తుఁ గందు.

నావి. — [తెరలో] — హూఁ! యొహూఁ! తలుపు దీయుఁడు. హూఁ! యెవరట?

భటు. ఓడరేవునుండి మఱొక్క యుబును నదిగొ!

ప్రవేశము :— ఒక నావికుఁడు.

రాజు. ఏమి వర్తమానము దెచ్చి తీవు నిపుడు?

నావి. తేఁడ! అల్ల తురుష్కుల యోడలెల్ల
రోడ్సు దీవి నంటఁగను దర్లగతి నున్న
వనుచుఁ దెల్ప నాంగలుఁడు నన్నంపినాఁడు.

రాజు. ఎప్పగిది నెంతురయ్య యీ చొప్పు మార్పు?

మం. నామదికి నిది దండి తంత్రముగఁ దోఁచు.
పగతునకు రోడ్సు కన్న సైప్రస్సుదీవి
యే ప్రధానము; బందొబస్తైక్కు డగుట
రోడ్సు గడ్డను గెల్చుట రూఢి కాదు;

సైన్యమున దిట్టమైన రక్షణము లేదు ;
ఇయ్యది తురుష్కు(డెఱు(గడె ? యేల యత(డు
చుల్క దొడ్డ లాభమ్ము దెచ్చుపని(దొఱ(గి
అల్పమును గోరి కష్ట కార్యమును బూను ?
వెడ(గె ? యాతని ప్రస్తుత విధము మనకు(
గంట దుమ్ము సల్లుట, యొంటు కాదు సుండు !

రాజు. రోష్నునంటు యత్నము కిటురుగనె తోచు.

భటు. ఇల్లిదిగో మఱియొక యుబు సిత(డు తెచ్చె.

ప్రవేశము :—ఒక వార్తికు(డు.

వార్తి. ప్రభువరా ! మంత్రివరులార ! వార్త విను(డు.
తురకమోంకలతోగ రోష్ను త్రోవ సనుచు,
వెన్కనుండి మఱొకపటు బెరసికొన(గ
మరలి, సైన్యలంకకై మఱు(గు లేక
తరలుచుండెడి.

మం. ఔర ! నే(దల(చిన ట్లె !
క్రొత్తకలముల మొత్తము కూర్చినారో ?

వార్తి. ముప్పదియు నాలు ; గివ్వియు ముందటివియు
సైన్యమును ముట్టవచ్చుట సంశయింప
వలదు, వలదు, ముమ్మాటికి వలదటంచు(
జెప్ప నన్నిట కంపె మీాసేవకుండు,

మహితధైర్యుండు, ప్రతినిధి, మంత్రనుండు.

రాజు. సైన్యప్రసున ముప్పామాట నిశ్చయము; యింక
బలముసంపి యా దీవిని భద్రపఱుచు
టొప్పుఁ; దడవు సేయఁగఁ జెల్లదాక నిముసము.

మం. సత్యమదియు; వేంచేసిరి సమయమునకు
మనవజీరులు, సేనానియును — గనుండు!

ప్రవేశము :—ప్రబంధుఁడు, అఖిలుఁడు, అయాగుఁడు, రుద్రగుఁడు, భటులు.

రాజు. కం॥ రణధీర! అఖిల! నిన్ని
తఁణమతురుష్కులకు నెదురుగా నంపవలెన్;—
కన లేదు మిమ్ముఁ బ్రబంధ! త
మనైపుణి కొంతవడియె మాకిద్యోడలన్.

ప్రబం. చం॥ కొఱవడెనయ్య నాకుఁ దమ కూరిమిసాయ
ము నేఁటిరేయి; భూ * వర! క్షమియింపుమా,
యిచటి వార్తలుఁ గార్యము నే నెఱింగి య *
క్కఱఁ జనుదేర లేదు; పెఱక్రందులు నా మది
నంటఁజాల వి * త్తతి, దరిలేని నాదగు వెతారమె
నన్నబళించెడి నట్టా!

రాజు. తే॥ ఏమి! యేమి యాపద జనియించె, నన్న!

ప్రబం. నా కొమారితె! అయ్యయో! నా కొమార్తె!

రాజు, సభి. — చెల్లెనా యేమి?

ప్రబం. ఔ, నాకుఁ జెల్లినట్లె!
కోయమందులచేతను గొల్లవోయె,
మాయమయ్యెనుమంత్రముల్ మరులుగొలుప;
అటుల మతిసెడకున్న నెందైనఁ గలదె
మానవతి విపరీతపు మార్గ మొప్పి
యడుగిడుట, వెఱ్ఱి వెకలి పిఱికిడియుఁ గాక ?

రాజు. ఉ॥ అన్న ! ప్రబంధ ! యెవ్వఁడు నయంబు భ
యంబును బాఱఁదోలి యీ * తెన్నున నీ కొ
మారితె మతింజెఱుపం దనుఁదాను బాసి యా*
కన్నియ నీకుఁ బాసె, నల కట్టిఁడిఁ గాఱియ పెట్ట
శిక్షలం * దిన్నగఁ బన్నుమీఁవ; వెనుదీయకు
నాకొమరుండ యేనియున్.

ప్రబం. చం॥ ప్రభువర ! వందనమ్ములు ! కృపాభరితమ్మగు
మీ వచస్సు నా * దుభయ మొకింత మాన్పె;
— అలదుష్టుఁడు వీఁడె, కనుండు, మూరుఁ, డీ *
సభకునుబిల్వనంపఁగ వెసంజనుదెంచియుఁబంపు
సల్ప పెన్ * రభసముదాల్చి నాఁ; డిపుడు నా
యిలుగూల్చిన నాయకుం, డయో !

రాజు, సభి. — తే॥ కడువిచారమయ్యెను మాకు.

రాజు. కాని, యథిల !

ఏమి చెప్పెదువయ్య యిప్పుడల నీవు ?

ప్రబం. చెప్పునది యేమి, చేసినట్లొప్పుకొనుటె.

అధి. మేటి ప్రభులార ! పెద్దమిన్నలార !
దివ్యమతులార ! మత్ప్రియాధిపతులార !
నిజము యీవృద్ధు కొమరిత నేనుగొంచుఁ
బోయినట్టి సుద్ది ; నిజమ్ము, బొంక నేల,
పెండ్లియాడితి నాపెనుప్రియము మీఱ ;
ఇదియ నా యపరాధ మింకేమి లేదు.
ఆర్యులార ! యీ బాహువులందు నెనిమి
దేండ్ల చేవ చేరిన దాది యెడరు లేక —
యిప్పు డిప్పుడిమాసము లే విడుమర —
కదనమధ్యమునందు సంగ్రామభూము
లం దెడారులయం దరణ్యములయందుఁ
గాలమెల్లను గడపిన కతన నేను
బాజులును గత్తులుఁ గటార్లుఁ బవరములును
జక్కఁ దెలియుదుఁ బల్కంగఁ ; దక్కవార్త
లెఱుఁగ ; నీప్రపంచజ్ఞాన మెచ్చు లేదు ;
నాగరిక మృదుభాషయు నాకు రాదు ;
మోటువాఁడను, మాట నేర్పు నిసుమంత ;
కాన, మీమది కెక్కునే నా నోడుగులు ?

అయిన, దయ మీఱ నవధారుఁ, డయ్యలార!
నాపయిని మోపనైన యీ మైపు దీఱ
మా పరస్పర ప్రేమ జన్మము వృద్ధి
కలతెఱంగెల్లఁ బూఁత లేక వచియింతు;
ఎట్లు లభియించెనో నాకు నితని కూఁతు,
రీతఁ డుగ్గడించినయట్లు లేమిమచ్చు
లేమిమందులు మంత్రమ్ము లేటి మాయ
గారడి ప్రయోగమయ్యెనో కానవచ్చు.

ప్రబం. ఉ॥ మాయలు మందులు న్నరులుమంత్రములుం
బనిలేక వీనికే * చాయను జిక్కె మత్సుతయు?
సాధుసుశీల యనల్పభీతిల * జ్ఞాయుత నైజముం
దొఱఁగి జాతియుఁ బాయము రూపు చందమే*
లాయని నిందనెంచక భయంకరపూరుషు మూ
రుఁ గోరునే?

తే॥ నా ప్రాగ్దయు వలయునే? నా కుమారి
యిట్టి వైపరీత్యము మది నిచ్చగించి
యితనికడ కేఁగునని జ్ఞాను లెంచఁగలరె?
దుష్టనారకోపాయముల్ దొట్టుకొనుట
వలన స్వాభావికవిరుద్ధ వర్తనమ్ము
పట్టుఁ గావున మఱియు నే వక్కణింతు —

మచ్చుమందులమై మది మరులు కొల్పి
దశదమాన నీ కుమారుఁడు వశము గొనియె —
వాస్తవము, వాస్తవము, నమ్మవలయుఁ జుండు.

రాజు. గోట్టుమాటల నీక్రియ గట్టిగా వ
చించి ఫలమేమి, సాక్ష్యమ్ము చేతఁ గాదె
యితని నేర మిచ్చో నిశ్చయింపవలయు ?

మం. అఖిలనాయక ! పల్కుమయ్యా నిజమ్ము —
తక్కులను దంత్రములఁ జేసి దశదమానఁ
గొంటివా, నయపథమునఁ గూర్మి నెఱపి
కూరిమి గడించికొంటివా కోర్కెఁ దెలిపి ?

అఖి. ఉ॥ విన్నపమొండు గైకొనఁగ వేఁడుదు నిత్తఱి
నయ్యలార ! ఆ * యన్నువ నీడఁ బొంబిలువ నం
పియు నీ కతమొల్ల నమ్మఁడి * కన్నియ ప్రేమాల ;
నన్నుఁ జెచి కాంత యొకింతయు నెగ్గు చాఁటెనే *
నన్ని మునమ్మ నా కొలువు నంతము సేసి శిరమ్ముఁ
ద్రుంపుఁడీ.

రాజు. తే॥ దశదమానను దోడ్తెండు.

అఖి. దాదిసూప,
ననుచరా ! వారి వెంట నీ వరుగుమయ్యా —

[ఆయాగుఁడు, రాజభటులును నిష్క్రమింతురు.]

ఇంతలోపలఁ, బ్రభులార ! యేను మీకు
విన్నవించుకొందు, వినుండు పీనులొగ్గి,
దశదమానకు నాకు నెత్తటిని నెట్టు
లొండొరులపయిఁ బ్రేమలు మెండుకొనెను —
ఈశ్వరుని మ్రోలబలె సత్యమే వచింతు.

రాజు. కలతెఱఁగు దెల్పు దాఁపఱికమ్ము లేక.

అథి. దొరలు, వినరయ్య ! యీ ప్రబంధుండు నన్నుఁ
బ్రియముతోఁ దనయింటికిఁ బిలిచి నాకు
విందు గుడిపెను వేమఱు వేడ్కతనర ;
ఆదరమ్మున నెప్పుడు నాదు చరిత
మాదినుండియు వినఁ గుతూహలము నందు
చుండు ; మఱిమఱి నను వేఁడుచుండు నితఁడు
వివరణముతోడఁ జెప్ప నాబవరములను
ముట్టుకోళులఁ గడగండ్ల ముదులనెల్ల.
అయ్యలార ! యీ నా ముచ్చటంత నుడివి
నాఁడ, నూటిగ నా పిన్న నాఁటఁ గోలె ;
అందు నన్నంటి నట్టి పేరంగదలును,
నేలపై నీటిపైని మున్నీటిపైనిఁ
దప్పి సన్న యవాంత్రముల్ దెప్పరములు
ముప్పులును, మృత్యుదేవత ముఖమునుండి

యనుటతోఁ బైటఁబడ్డ నాదు సుకృతమ్ము,
పగతుచేఁ జిక్కి బానిసపనికి విపణి,
మటఁ బగిడి యిచ్చి విడుపుఁ జెందుట, పదపడి
దేశదేశములందును ద్రిమ్మరుటయు;
నాకనిన పర్వతమ్ములు, నభమునంటు
శిఖరములు, శిలాబిలములు, చీఁకటి గుహా,
లడవు, లెడదులు, పాడు బయళ్లు, కాళ్లు,
నాళ్లు, సందలి వింతజనములు, చిఱుత
రక్కసులు, నొండొరులఁగూల్చి మెక్కువారు;
బాహువులక్రింద శిరము లొప్పారు వారుఁ,
గడువడిని దలక్రిందుగ నడచువారు,
గబ్బిడాలట్లు చెట్ల నూఁగాడు వారు;—
ఇట్టి వెన్నొ పేర్కొంటి నూఁకొట్టువారి
మనము లువ్విళులూర సమ్మదము మీఱ.
ధన్యులార! యియ్యది యెల్ల దశదమాన
ఆసతో వినుచుండు; గృహమ్ము నందుఁ
బనులనారయ సని చిటుక్కనఁగ వచ్చి
మఱియు నాలించుచుండు నక్కఱ యెసంగ.
ఈకిటుకెఱింగి, తఱి వేచి, యాకె మున్ను
ముక్క ముక్కగ సంతసమ్మునను విన్న

వింత చరితమ్ము తెంపు రవంత లేక
చెప్పుమని బతిమాలంగఁ జేసికొంటి.
అంత, దండఁగ్రుచ్చి యుదంత మెల్లఁ
జెప్పఁదొడఁగిన, నాగొప్ప ముప్పులు విని
కలికి కన్నీరు మున్నీరు గాఁగఁ గురిసె.
కత ముగియు నంత నా కాపె కాన్క-వెట్టె
వేనవేలు నిట్టూర్పుల వేఁడిగాడ్పు ;
అద్భుతము, మహాద్భుతము, కృపానుభావ్య,
మధిక కరుణాభిషిక్త మటంచుఁ బలికె.
అప్పుడు నామొగమ్మున మందహాసము గని
మఱియు నిట్లనె మగువ — ఓ మగల మిన్న !
నీచరిత వినకుండిన నెమ్మి యనుచు,
వినియు నీయట్టిపురుషుని వేల్పుఁ బెద్ద
నాకుఁ గూర్చియుండిన లెస్సగాక యున్నె
యనుచు, మదినెంచి వగతు ; నన్ను భిలషించు
హితుఁడు నీకుండెనేని, వేయేల, యతఁడు
నీదుసుద్ది నీవలెఁ జెప్పనేర్చికొన్న
నను గెలిచికొంట నిక్కమ యని తలంతు.
ఇట్లు నుడువంగ నేఁ బల్క నెడము గల్గె ;
అతివ నన్మెచ్చివలచె నా యలజడులకు,

నా పయిని నక్కటికగొన నాపెయందు
వలపు తవిలెను నాకు ; నావశ్యమంత్ర
మింతె, నామచ్చుమందును నిదియె సుండి !
అదిగొ నరుదెంచె ! ఆపె నే యడుగుఁ డింక —
త్రోవలో నెదురైరి కాఁ దోఁచు నాకు.

దూరమున ప్రవేశము :—
దళదమాన, యామిని, అయాగుఁడు, భటులు.

రాజు. ఉ॥ కన్నియ లీకత న్విననఁ గల్గదె మోహము
నా కుమారి యేఁ * అన్న ! ప్రబంధ ! చింతిలిన
హానియ చేకుఱుఁ ; గాన దీనిఁ ద * ప్పెన్నకకై
కొనందగు సహించుచు—ఆయుధముల్ సెడంగ
వీ * డన్నయ మొక్కొ ? మేలొకొ లడాయిని
రిత్తకరమ్ములుఁ ధరఁ ?

ప్రబం. ఉ॥ చిత్తము ! నాదు పుత్రికను జెప్పఁగనిం ; డఱి
పాలయేనిఁ దా * నిత్తెఱఁ గొప్పికొన్న నిఁక నీ
తని నింద యొనర్చినఁ ననుఁ * మొత్తునకాక
దయ్యా ! — [దళదమాన మూరు కడకుఁ బోవుట గని]
మెటఁ బోయెదు, ముద్దియ పెద్ద !
కానవే * తత్తఱ నీ విధాయకుఁ డితండని యీ
సభనున్న వారిలోఁ ?

దశ.　సీ॥ మత్ప్రియ జనక ! నీ మన్నింపు వేఁడెద,
　　నిత్తఱి నామది కిరు తెఱఁగుల
విధి గానిపించెడి ; విను, నీదుకృపఁ గంటి
　　జననమ్ము, పెన్పును జదువుఁగొంటి ;
నా పెన్పు సదువులు నాకుఁ జెప్పెడినయ్య
　　నా విధాయకుఁడవు నీ వటంచు ;
తండ్రివి నీవు, నేఁ దనయన యిన్నాళ్లు,
　　నితఁడిప్డు నా వరియించినతఁడు ;
తే॥ నాదు తల్లియు నీపయి న ర్తిలిఁగొని
జనకునకుఁ గొంత యెడమయి తనరినట్లు
నేను నీయనకుంగూర్చి నెఱపరాదె
బత్తి యొక్కింత ? యిది ధర్మపథము గాదె ?
బ్రబం. తే॥ తల్లి ! నాచింత దీఱెను ! చల్లగాను
వర్ధిలుమ !—అయ్యా! యింక మీాపనులనరయుఁ;
డాఁడుబిడ్డఁ గనుటకన్న యన్ని యెఱిఁగి
పెంచుకొంటయ మేల్గద ! — వీర ! మూార !
రమ్మిటకు, నేన యిత్తుఁ గైకొమ్ము తనయ ; —
నెమ్మదిని సమ్మతించి యీానెలఁత నీకు
నిచ్చితిని — నీవ చేకొన్న పొచ్చె మెంచి ;
కానిచో నెమ్మదిని నియ్య లేన నీకు ; —

మానికమ ! నాకు నో ర్త కొమార్త యనుచుఁ
బెల్లుగా నుల్లమున సంతసిల్లువాఁడ ;
నీ పలాయనమునఁ జేసి పాపమనక
యేమి బొండల బండెల నెట్టిచెఱల
నిడుదునో మఱియొక బిడ్డ, నెఱుఁగఁజాల ! —
ప్రభువరా ! యింక రాచ కార్యమ్మరయుఁడు.

రాజు. చం॥ ప్రియహిత ! యో ప్రబంధ ! కడుఁ బెద్దవు,
నీకును జెప్పవచ్చునే * నయములు నీతులుఁ ?
బసితనమ్మున బాలిక తప్పు సేసియుం * దయకు
ను బాత్రమేయని యెదం దలపోయఁగ రాదె ?
సత్ప్రతా * ప ! యిపుడ యీ వధూవరుల పైఁ
గృపగల్గ నొకింత వల్కుఁడుఁ.

కం॥ తప్పించు నుపాయమ్ములు
తప్పక యుండంగఁ గాదె తాప ; మవెల్లం
దప్పియు ముప్పుం జొప్పడ
నొప్పునె మది నొగులుగనఁగ, నోయి ప్రబంధా!

కం॥ కడచినదానికి వగచినఁ
జెడుగులు క్రొత్తలును దొడరు ; సిద్ధంబిది; యె
వ్వఁడు తా నదృష్టమునఁ జెయి
విడువంబడి శాంత మూను వెతగనఁ డతఁడుఁ.

కం॥ దొంగకుఁ గోల్పోయిన తఱి
నిం గుందని యతఁడు చెఱచు నిండు ముద మ్మా
దొంగకు; నిష్ఫలముగఁ గుం
దంగడఁగినఁ దన సుఖమ్ము తాఁ జెఱచుకొనున్.

ప్రబం. కం॥ నిక్కము వల్కితి, రిపు డీ
త్రొక్కట మన కేల? అల తురుష్కుఁడు సైప్ర
స్సెక్కిన నెక్కఁగ నిం, డే
తక్కువ మన కగును నెమ్మిఁదాల్చి నగినచోన్?

తే॥ సులభముగఁ జెప్పవచ్చు నీచొప్పు నీతు;
లురక వినువారి కవి హర్ష మొదవఁ జేయు,
నెవ్వ తవిలిన మదిఁదాఁకి నొప్పి పెంచు;
ఇరువగల నిట్టి వాకుల యుఱిది మెండు;
కొదువ యే, నుడికారముల్ కోటి గలవు;
కాని, హృదినంటి రవులు నంగద యణంగ
వీనులందు మాందులపోఁత విని యెఱుఁగ;
ప్రభువరా! యింక రాచకార్యములు గనుఁడు.

రాజు. వ॥ అఖిలనాయకా! మన సైప్రస్సుదీవిపైఁ దురుష్కుండుద్దండసైన్యముం గొని దండెత్తఁగడంగి యున్నవాఁడు. అచ్చటి కట్టడమ్ముల భద్రస్థితి నీవు చక్క నెఱుఁగుదువు గదా! అచ్చోనున్న

మన ప్రతినిధి శౌర్య సామర్థ్యమ్ముల నించుకేనిఁ గొఱవడని వాఁడయ్యు, మాననీయమ్మగు సర్వజనాభిప్రాయమ్ము నీ యుక్కణ మ్మెక్కుడుగ భావించి యుగ్గడించుటం జేసి నిన్నీక్షణమ రక్షణార్థ మనుప వలసెడిని. కావున నీ నవీనభాగ్య సంభ్రమంబు సంక్షిప్తంబుగావించికొనిగడబిడలంబడి దడదడ నీదండ యాత్రకార్యంబునం దవిలి సన వలయు.

అధి. సీ॥ మహనీయులార ! సమ్మానిత ప్రభులార !
మత్కర్మఫలము నమర్చె నాకు
ఇనుపకత్తళముల్ కఠినమైన శిలలు మె
త్తని హంసతూలికా తల్పములుగ ;
చింత నేయున యే నొకింతయుఁ ; గష్టకా
ర్యములె నా మదికి సర్దా గడించు ;
మీయానఁ గడు వేడ్కమెయిఁ గొంటి,నిపుడ తు
రుష్కులపైకి శత్రునను బఱతు ;
తే॥ మనవి యొక్కటి నాది గైకొనఁగ వలయు —
నావతి వసింప గృహ, మూపె గాసమునకుఁ
జాసిడి, వరుపున కగురీతిఁ బరిజనమ్ము,
నియ్యవి యొసంగియు ననుగ్రహింపవలయు.

రాజు. జనకునింటనె యుండుగా!

ప్రబా. చాలు నయ్యా!

ఒల్లఁ జాలన యది.

అధి. ఏను నొల్లఁజాల.

దశ. తగద యిత్తఱి నాకును దాఁ డ్రికనుల
యెదుటనుండి యాతని కన లెఱియఁ గనుట.
జియ్యా! నా మొఱాలింపఁగఁ జెవి యొసంగి
కవ్వడెఱుంగని నన్ను మీ కరుణయందుఁ
బలుకునందును గననింక ప్రాపునుంత.

రాజు. తడయక వచింపుమా! అమ్మ, దశదమాన!

దశ. సీ॥ పదుగురిలో నగుఁబాటని తలఁపక
జాతివారలకు నసహ్య మనక,
పోఁడిమికిని జేటు మూఁడుట లెక్కింప
కే మూరు వలచి పెండ్లామనైతి;
అతని సద్గుణగణమందు రూప విలాస
మును గని మైచాయకును దనిసితి;
అతని యుత్కృష్ట కార్యములకు నా యాత్మ
యును జీవనమ్ము నప్పన మొసఁగితి;
తే॥ కానఁ బ్రభులార! యాతనితోన యేను
సనక యిట నిల్చి సుకములఁ గనుచునుండఁ

జెల్లునే? నాదు సేవలు చెల్లిపోవె?
భర్తవెంబడి నన్నుఁ బోవంగ నిండు.

అధి. సీ॥ ఘనులార! యాపె వాంఛ నొసంగరయ్య! నేఁ
బలుకుదు నెల్లవేల్పులు వినంగ —
ఇట్లు వేఁడఁగనయ్యొ నింతి స్వాంతము సంత
సిల్లుటకయి, విశ్వసింపవలయు;
అల్పసుఖమ్ముల నపుడప్పు డందంగ
నాసచెందుచు మిమ్ము నడుగ లేదు;
నెలఁత నాచెంత నున్కింజేసి విహితముల్
పాలుమాలికఁ గనఁ జాలనయ్య;
తే॥ బొమిడికము నాశిరమ్ముపైన నిమిడియుండు
తఱిని విరివిలు కాని తత్తఱము నన్నుఁ
గమ్మెనే నా శిరస్త్రమ్ము కాఫిసీరు
గ్రాఁచుపాత్రఁ జేయుఁడు నర్క బరాభవింప.

రాజు. తే॥ సరియె, నీయింతి నీవెంట ననుటొ యిచట
నిలిచియుంటయొ సరగున నిశ్చయించి
యిచ్చవచ్చిన చొప్పున నింపుగనుఁడ;
తడయరాదు సైప్రస్సు యాత్ర వెడలంగ
వలయు వైశమ్ము, వ్యవధి యల్పమ్ము సుమ్ము.

మాం. నేటిరేయిన పయనమ్ము నిష్పటిల్ల

వలయు.

అథి. సిద్ధము! డంబు సంబరము మీఱ.

రాజు. ఉదయమునఁ బదిగంటల కోలగమ్ము
మఱియుఁ గూడుద;—మథిల! నీ పిఱుఁద మాదు
సనదు లాంఛనములు గొని సనఁగ నిచట
నిల్పు మొక్క యుద్యోగిని నిర్ణయించి.

అథి. చిత్తము, ప్రభూత్తమా! తమ సేవకుండు
నా యనుచరుండు విశ్వసనీయుఁ డతని
నిల్పువాఁడ, దేవర కరుణించు వాని
నెల్లఁగొని నాదు సతిజంట నేఁగుదేర.

రాజు. మంచి, దట్టుల కానిమ్ము. — మంత్రులార!
అందఱకు సేమమగుఁగాత! — అన! ప్రబాధ!
సద్గుణగణమ్ము నరునకుఁ జక్కదనము
వైన, నీ యల్లునకుఁ గొఱయౌనె వన్నె?

మం. జయము భద్రము నీకు నెసంగుఁగాత!
అథిల! దశదమానను గనవయ్య దయను!

ప్రబం. — [దోదకవృత్తము.]
మూఢుఁడ! కన్నులు మూయకు! నన్నున్
మీఱెను దండ్రిని, మీఱదె నిన్నున్?

[రాజు, మంత్రులు, సభికులు, భటులును నిష్క్రమింతురు.

అథి. నారి సుసాధ్వి యనన్ వెనుదీయన్ ;
భారము వెట్టుదుఁ బ్రాణము యేనిన్. —
తే॥ అయ, అయాంగ! విశ్వాసపాత్ర! యిదె యిపుడు
దశదమాన నుంచితి నీదు వశము నందు ;
నీసతిని సాయముండఁ బనిచి బిరాన
వెంటఁ గొనిరమ్ము, వసతికి వీలుఁ జేసి. —
ప్రియ ! దశదమాన ! ఒకగంట వేళ మనదు
మురిపెములకుఁ గార్యమ్ముల ముచ్చటలకుఁ
గలదు ; రమ్ము, వేగిరపాటు గనఁగవలయు.

[అథిలుఁడు, దశదమానయు నిష్క్రమింతురు.

రుద్ర. అయాంగ ! —
అయా. తే॥ ఏమి ! ధీర శిరోమణీ ! యేమి సుద్ది ?
రుద్ర. ఇపుడు నేనేమి సేతునం చెంతు వీవు ?
అయా. ఏల ! యింటికి నేఁగి హాయిగఁ బరుండి
నిద్రపోవుటె.
రుద్ర. ఎందే మునింగి యుక్క—
డంగఁజూచుచు నున్న వాఁడను, సుమిత్ర !
అయా. అటులు సేసితివేనిఁ బిమ్మటను నిన్నుఁ
బ్రియపడన ; యింత తెంపేల, బేలమగఁడ !
రుద్ర. బ్రదుకు భారమ్ముదోఁచుచు బాధగనిన,

మనుట యెవ్వనికిని వట్టి మడ్డితనము ;
మృత్యుదేవత వెజ్జుగా నెపుడు తనరు,
అపుడు మరణమ్మకద పరమౌషధమ్ము !

అయా. పిచ్చివాఁడవు ! నేను నీపృథివి మీఁదఁ
గాలువెట్టి నాల్గేడులు గడచి సనియె ;
మేలు కీడెఱింగిన నాఁటఁగోలె నాకుఁ
గానఁ జేడను దనవాసి గనఁగలతఁడు ;
పికిలిపిట్టను వలచి తాఁ బిలుకుమూర
నెంచఁగాఁ జెల్లునే ? యిది యేటివెఱ్ఱి ?

రుద్ర. వలపు దవిలి కుందఁగ లజ్జపడుదుఁ గాని,
మానఁగల పున్నెము గడింపలేని వాఁడ.

అయా. పున్నెమట ! పులిజున్నట ! పొమ్ము ! మనదు
తెన్నులన్నియు మనచేత నున్నవి సుమి.
మనదు కాయమ్ము లరయుమా మనవనములు ;
ఈ వనమ్ముల పాలకు లెవరు ? — మనదు
నిర్ణయమ్ములె, మన మనోనిశ్చయములె ;
కాన, ముండ్లపొద ల్పెంపుగన్న, మేలు
పూఁబొద లొప్పదలినఁ, గల మొక్కలెల్ల
నొక్క దినుసయి మీఱినఁ బెక్కుజాతు
లైన, నెద్దియులేక బీడై చెలఁగిన,

అన్నిటికి మూలకారణ మాత్మనిర్ణ
యమ్మకాదె? అంతయు మనయంద లేదె?
బ్రతుకనెడి త్రాసునం దొకప్రక్క మనదు
కోర్కులాసలుం గ్రిందికి గుంజుచుండ
మన వివేకమ్ము నావలి మొనను జేరి
మొగ్గు నిల్పదె? కానిచో, నెగ్గు గనక
కండక్రొవ్వున నెన్నెన్ని కానిపనులు
సేయం గడంగుదుమో, చేసి చెడియెదుమొ!
కల్లి యమునకు లోంగక గంతువేయు
మన మనోవికారమ్ముల, మనదు చిత్త
చాపలమ్ములం, దముల, జంజాటములను —
ఈ తెగలలోని దానయ్య నీతగులము —
వీని నణంపని మనదు వివేక మేల?
వలపు మురిపెమ్ము మూన్నాళ్ల బులుపు సుమ్ము!

రుద్ర. ఎంతువే యట్టు? లిది యేటి వింతమాట!

అయా. రుధిరమున జనియించిన రోగమదియుం;
దాపమై పరితాపమై తనరుచుండు,
బుద్ధి తగ్గియుండంగ మీఱి, పొంగి, జాఱు.
చాలు! ధైర్యముగొను, మింకం జాలు నీదు
మున్కమాట. ఎందేనియు మునింగి యుక్కు

మడఁగునఁట! యేటికో యిట్టి కడిఁదిపట్టు!
నీకు మిత్రుఁడనై యుంట కీకొనంగ
నిరువురకు బంధన మ్మయశ్శృంఖలమ్మ
యేర్పడియె, నీదు వాంఛలఁ గూర్పఁ దీర్ప;
ఇయ్యదన మేలని యెఱుంగుమయ్య; యింకఁ
జచ్చుకత తలపెట్టక సంచినిండ
రొక్కములు లెస్స నింపి శూరుండ వగుచు
రమ్ము నా వెంట; దొడ్డగడ్డమ్ము దాల్చి
రూపు మార్చుము — సంచిలో రొక్కములను
మఱవఁబోకు! దశదమాన నెఱపఁగలదె
మూఁడు నెల లేని తన ప్రేమ మూరుపైని? —
రొక్కములు ముఖ్యమన్న! మూరుండునేని
ఆపెపై వలపున కంటె యతుకఁ బోఁడు;
ఎద్దియాకస్మికమ్మద్ది యీల్గునట్లె —
మఱవకుము సంచిరొక్కమ్ము మాత్రమీవు!
మూరుజాతుల చిత్తముల్ మాఱుచుండు —
రుద్రగా! సంచి నెఱయంగ రొక్కము సుమి!
అతని కిప్పుడు మల్గోవయట్లు మధుర
మైన ఫలమది ముసిఁడికాయయును బోలెఁ
గటికిచేఁదుగ, విసముగఁ, గ్రాలఁబోదె?

ఆకె మూరుసిప్పైఁ దనయాస దీఱఁ
దనివిగాంచక మదిఁ దన తప్పెఱింగి
యీడు జోడుగ జవ్వనమే వరించు —
నించుమా లెస్స రొక్కముల్ సంచినిండ !
క్రుంగవలయునయేని మునుంగ నేల,
మేలు వితమును గని యుత్తమిల్ల రాదె ?
చేర్పఁగల రొక్కమెల్లను సేకరించు !
నేరు పెఱుఁగని ద్రిమ్మరి మూరునకును
నేర్చిపేర్చిన యట్టి వెనీసు జాణ
దశదమాన కేర్పడిన బంధమ్ము నాదు
తెలివిదేటలకును బన్నికలకు లొగ్గు
నేని, నీకబ్బదే యల్లచాన ? కాన,
రొట్టె నేతఁబడును జుమ్ము రొక్కమున్న !
ఓయి ! నీ మునుంగుట ముక్కలాయె ! దాని
మఱియుఁ దలపోయకు ; మునింగి మగువ లేక
తెగుటకన్న నీ కోరికి తీర్చికొనఁగఁ
గడఁగి యురిదీయఁబడుటయు ఘనము సుమ్ము.

రుద్ర. పట్టువిడువక నన్నుఁ జేపట్టఁగలవె
నమ్మి యీ కార్యమున సకలమ్ము నిలుప ?

అయా. సంశయము విడు నాపట్ల — సంచినిండ

రొక్కములు! రొక్కములు నించు లెక్క లేక!
తెల్పితిని బలుమఱు, మఱి తెల్ప వలెనె
మూరునెడ నాకుఁ గల పగ కారణమ్ము?
పదిలపఱిచితి దాని నా హృదయమందు;
స్వల్పమె నెపమ్ము నీదు ద్వేషమ్మునకును?
కాన, మన మిర్వురము గూడి కంటు దీర్చి
కొనఁ గడఁగవలె; నాతని వనిత నీవు
హత్తి యరిసెము నంద నా కాట యలరు.
కాలగర్భవాసము నందుఁ గలవు పెచ్చు
కర్జములు, నాళులు సనంగఁ గానవచ్చుఁ;
గాన, గిఱుకునఁ బొమ్ము; రొక్కమ్ము సంచి
నెఱయ నింపు; ముదయమున మఱియు మాట
లాడుదము; సాయ మానుదయ్యమ్ము, నమ్ము!

రుద్ర. ఉదయమున నేడఁ గూడంగ నొప్పు మనకు?

అయా. నా బసనె.

రుద్ర. పెందలాడ నిద్దలియు వాఁడ.

అయా. మేలగుం బొమ్ము! జ్ఞాపకమే, యనుంగ!

రుద్ర. ఏమి?

అయా. తలపెట్టకు మునింగి ఝులుగు టెంక!
వింటివా?

రుద్ర. వింటి, మది మార్చికొంటి; నిపుడు
వేగఁ జని నాదు నేలలు విలువవలయు.

[రుద్రగుఁడు నిష్క్రమించును.

అయా. ఇట్టులియ్యబ్బ కానిఁ జేపట్టి యతని
విత్తమెల్ల నాకర్షించి వేడ్కఁ జెందుఁ
గాక, లాబము లే కలవోకఁ జూచు
కో కయాగుఁడు నియ్యవివేకితోడఁ
బ్రొద్దు పుచ్చుటకును బిచ్చిబొప్పఁడొక్కొ?
ద్వేషము నిజమ్ము మూరుని దెసను నాకు;
దీనికిం దోడుగాను నా పానుపయి
నాదు వ్యాపార మాతఁ డొనర్చె ననుచుఁ
గల్గెను బ్రవాద; మద్దాని కల తెఱంగు
తెలియఁజాలన కాని, సందియమె నిశ్చ
యమ్ముగాఁ గొని నాదు కార్యమ్ము గందు.
ఎట్టులున్నవి స్థితిగతు, లెంచి చూడ
నొప్పు — మూరున కేను బ్రియుండ నగుదు,
అదియు నా పన్నికకు సహాయమ్ము గూర్చు;
కాస్యునిం గన నతఁ డందగాఁడు, మేలె
యా నిదియు; వాని పనిగెల్చి, యటను జెట్ట
రెట్టికొన నిర్వ్యరను గూల్చు — చెట్టు, లెట్టు!

ఏది వివరము? — సరి సరె! యెఱుక పడియెఁ;
గొన్ని నాళ్లు సెల్లినవెన్కఁ గోపుదెలిసి
అథిలు చెవి నంటఁ జేయుదు నతని యాలి
తోడఁ గాన్యుఁడు చెల్మిఁ బల్కాడుచుంట.
ఇతని చూపుల్కులు నునురూపు నింతులమది
వలపు గొల్పఁ జాలునయని తలఁపఁ జెల్లు;
మూరుఁడును గల్ల కపటమ్ము నేరఁ; డతఁడు
వెలికి విశ్వసనీయులై వెలయు వారి
మంచి వారిగ భావించి సంచరించుఁ;
గాన, నతని నల్లనఁ గాలిగానిఁ బోలె
ముక్కువట్టి యీడిచికొని పోవఁగూడు.
వహ్వా రే! బీజ మమరె! ఈపైన నార
కమ్ము నిసియుఁ దోడ్పడఁగ వృక్షమ్ము దనరు.

[నిష్క్రమించును.

ప్రథమాంకము సంపూర్ణము.

ప్రథమ సంధి. *

——: o :——

ప్రవేశము :—సూత్రధారుఁడు.

ద్వి॥ కంటిరా, జనులార ! కలుషాత్ముఁడెట్లు
ఒంటిపాటునవేళ యోజించుకొనును ?
నరజన్మమెత్తిన నర్తించుచుండు
అరయు నెల్లప్పు డయోగుండు తనదు
దుర్మార్గమునకు బల్ త్రోవలు ; చిత్త
నైర్మల్య మెఱుఁగఁడు, నర్మిలి సున్న,
అక్కటికము గనఁ ; డాతని మదికిఁ
దక్కువారల పరితాపమ్మె పెద్ద
పండువు ; వెలికి నెపమ్ములు వెదకు
చుండును, దన దురుద్యోగమ్ము దిట్ట
పఱుపఁగాఁగోరి, యాపాతకుఁ డెప్డు ;
ఒరుల కీవికి తేవ కొఱలుచు నుండు ;
ఇట్టిపెక్బూత మయ్యెంతిని మగనిఁ
బట్టె, నెట్టులు వారు వర్తిల్లఁగలరొ !
ప్రారబ్ధ మెక్కత్రోవకు నీడ్చుచుండ
నేరికి సాధ్యమా నెఱిఁగి వర్తింప ?

* నాటక ప్రదర్శనమున దీనిని వదలివేయవచ్చును.

తల్రాలు తప్పదక్ దబ్బు దబ్బఱయె ?
తెలియునే యేది యేతీరు రాఁ గలదొ ?
ఆ రేయి స్వైరప్పు యాత్ర లేకున్న
మూరుఘం దనవంశమును దెల్పుకొన్న
నాయనం దనయ దీనత వేడికొన్నఁ
ద్రోయ కాతండు కూతుం జేర్చుకొన్న
భావముల్ వేఱుగాఁ బచరింపకున్న
నేవిధమౌనని యెన్నంగ నేల ?
అయ్యను దైవతమ్మని ప్రేమఁ గనెడి
తొయ్యలి మొఱపల్కుతో హృదయమ్ము
వ్రయ్యలై శాపమ్ము వల్కెఁ దండ్రియును ;
అయ్యయో ! విపరీతమయ్యెఁగా ! నోట
జాఱినమాటయు శాపమ్మె ? ముందు
ఘోరమ్ము సూచించు గురువాక్కు గాదొ ?

* * *

అంత నా తండ్రి గృహమ్మున కరిగ
స్వాంతమ్ము నందు విషాదమ్ము మీఱి
కోపాగ్నిఁ గ్రాఁగి పొంగుచుఁ బొర్లుచును స
మీపమ్మునందున మృత్యువుం దెలుప ;

అనుజు గరస్స్యేను నండగాఁ గొనుచుఁ
దనయ శయ్యాగృహాంతరమునఁ జొచ్చి
కన్నీరు జొటజొటఁ గార్చుచుఁ జూచె
వన్నె వన్నెల విల్వవలువలు, నగలు,
పుస్తకమ్ములు, వాద్యములు, పెట్టెలును ; — స
మస్తమ్ము, చూపుమా మాయమ్మ ననియె,
తమ్ముఁడా ! యివి యెల్లఁ దన వెంటఁ గొంచుఁ
బొమ్మని యిచ్చిరా పొ — మ్మని పలికి
తనదు శయ్యకతండు దడదడ సనియె ;
వెను వెంట రానున్న విత మేరు గనిరి ?
ఆరేయి వెడలిరి యథిలుండుఁ గాస్యుఁ
డారడం బొప్ప ; నయాగుండు నేఁగె
నుదయమం ; దాతని యోడలో నరిగె
ముదిత దశదమాన మోదంబుతోడ,
జనకునిదయ వెయిసార్లెన్ని కొనుచుఁ,
గనలుపోనని గట్టిగా నమ్మికొనుచు.
పాప మా వృద్ధుండు పడ్డదే పడక !
ఆపొద్దు మునిమాప యధిపుఁడు మంత్రు
లనుజుఁడు బందుగు లందఱు దుఃఖ
మును నిల్ప లేక గుంపుగఁ బజ్జచుట్టుఁ

జేరిరి ; గుండెలు చెదరెడు నట్లు
తారిచెఁ జూడ్కు లందఱుపయి నతఁడు ;
వ్రేలితోఁ దమ్మునిఁ బిలిచి హీనస్వ
రాల నడ్గెను గుమార్తయు నేఁగెనో యని.
ఔననఁ దనయుసు ఊట్టె తొలంగె,
భానుండు పశ్చిమవార్ధి మునింగె.

* * *

పురమెల్లఁ జీకటుల్ పొదల నీ శోక
మురవడిఁ బఱచె నొక్కొక్క యింటికిని ;
ఆకసమ్మును దుఃఖముం జుచుఁ దెంపు
లేక వర్షించి పొర్లించెను నీరు ;
సుడిగాడ్పు కెరలి వసుంధరఁ ద్రిప్పె
వడుపున నెగడి పైప్రస్సుకై నూకె.
వెనిను నావల కేమి వెఱ, పీ తుపాను
మునుక వేయించునపో యని పల్క ;
ఱెట్టిచెట్టులు తప్పుకెట్టులు, వేల్పు
పట్టి దశదమూనఁ బ్రగ్గడలెల్ల
సభఁ గూడి తేఁడును సాయమ్ముగాఁగ
అభయమ్ము వేఁడిన యమ్యాను ద్రోసి

చెనఁటి మూరునిపాలుసేయరే, దాని
కిని శిశుయిఁదని పల్కిరి జనులెల్ల ;
అయ్యయో ! ఘనుఁడు కన్నయ యంతరించె,
వెయ్యేల, బిడ్డను విధియ ముగించు,
వెనినురాజ్యము కీర్తి వెస నస్తమించు,
అనుభావ్యమాగునే యధిపులే యయిన ? —
ఈ మొగి వచియించి రే మూలఁ గనిన ;
ఏమాయలును మందు లేమియు లేక
ముద్దియ మూరుని మోహించుటెట్టు
లద్దిరా పోరున కరుగుటెట్లనిరి ;
ముక్కుపైఁ దర్జని మోపి రెల్లరును,
అక్కట కట ! యని రతివలు మగలు ;
అంతలో నా దుఃఖ మాగ్రహంబయ్యె,
వింతవార్తలు గూడ వెలికి రానయ్యె.
మూరుండు యోగ్యుండెపో! చాటుమాటు
గా రాత్రివేళ, నొకానొక ప్రొద్దు
పగటివేళ, నయాగు పడఁతి యామిలి య
రుగుటయుఁ గనరె మూరుని స్థానమునకు ?
ఇరువురు మువ్వురు నేవురు నిట్టి
పరమ రహస్యమ్ము బయటికిఁ దెచ్చి ;

రెంచకున్నంతనే యెవ్వారి గొప్ప,
యెంచిచూచినఁ గంతలెన్నొ చూపట్టు;
వశమె యాథార్థ్యమేర్పఱుప, యామిలియు
దశదమానను గనఁ దలఁచుగ సనదె ?
ఏమి మచ్చులుమందు లిచ్చెనో మూరుఁ
డేమేమి యంపెనో యెవ్వరు కనిరి ?
ఆనడిరేయిని యామిలి దశద
మానకుఁ దోడుండె మనుకువనుండి
యని తెల్పె నొకపల్లెఁ డాశ్చర్య మొదవ;
విన విన వింతలు వెలియగుచుండె.
మూరునిదెస దోసమును లేశమేని
నేరరు నమ్మంగ నృపుఁడు ప్రెగ్గడలు ;
కాని, యీవార్తలు ఘనమయి పర్వఁ
గా నోలగము గూడి — కడుఁ దత్తరమునఁ
దీరుమానించి యింటిని బంపినార
మారేయి ; మేల్గాదె యటుగాకయున్న ?
జనఘోష మిపుడు విస్తారమై చెలఁగెఁ ;
గనరా దణంచు మార్గమొకండు తక్క ;
ఈప్రళయానిల మెట్టులేఁ గడచి
పైప్రపున్నను బ్రవేశము గన్న వార్త

అధిపుండు తెల్పిన యా నిముసమ్మె
ప్రథమకార్యమ్ముగ భావించి, యతని
మరలి రమ్మని వర్తమానమ్ము నంపి
అరయనొప్పను విషయములెల్లఁ జక్క ;
ఈ కర్జమును గరస్యేనుండు లాద
వీకుండు సని నెఱవేర్పఁగావలయు ;
దశదమానను విహితముగఁ బిన్నయ్యా
వశము సేయగఁబంచి, వచ్చినపిదప
ముందటి తీర్మానమును ద్రిప్పివేసి
అందఱకును దృప్తియగురీతి మఱి వి
చారణ సల్పుటే సర్వోత్తమమ్ము ;
మూరుండు దీని నొప్పనుగాని తప్పఁ —
డని యిట్లు తమ నిశ్చయము తేఁటఁబ్రబవడ
లును జేసికొనిరి ; వేల్పుల కెల్లవారు
మ్రొక్కులు సెల్లించి మునురు పోవంగ
నెక్కుడు సంతోషమే యొన్ననైరి.

* * *

అన్నలార ! వెనీసుపురమున వార్త
యున్న తెన్నెఱిఁగించి యున్నాఁడ ; దీని

మఱచుచు మున్గల మల్లడిఁ గనుఁడు.
నరజన్మమున వీపునం జూపు గలదె ?
ఎట్టి దొడ్డ బ్రదుకు నిరుప్రక్కలఁ గన
బుట్టుగ్రుడ్డుల చందమునఁ గ్రాలుచుండు ;
మేటి సుకమ్ములు మేలు వేడుకలు
కాటియందలి పండుగల్ గాఁ జెలంగు.
వనధిపై దుడుకుఁదుపానునఁ బడిన
వెనిసునావల గతి వినవలె నింక ;
సైప్రస్సు యాత్ర పక్షము పయనమ్ము
ఈ ప్రళయమ్మున నిమ్మడి వేగ
మడరి వారములోన నా యోడలెల్లఁ
జెడిదిఁ జెందక యొడ్డు సేరినట్లయినఁ,
బగతుర కలములు వ్రయ్యలై మునిఁగి
తెగటాఱెనను గడింది విచిత్రము గద ?
ఏదెట్టులయ్యెనో యేఁ జెప్ప నేల,
మీదు సన్నిధిని నిమేషమ్ములోన
ఈ వర్తమానమ్ములెల్ల స్పష్టమగుఁ
గావున సెలవొసంగఁగ వేఁడికొందు.

* * *

అక్కటకటకట ! అథిలుని యోడ
యెక్కియివడెఁ బయి కెగసి మిన్నంటి
పాతాళలోకముం బట్టుచు లేచు
చేతెఱఁగున్నదో యీక్షించరయ్యా !
కానరా, దయ్యాయో, కాస్యుని యోడ !
సేనాని యథిలుని చిత్తమునందు
వంత యింతింతని వక్కాణమేల ?
వింత వివాహమ్ము వేడుకల్ విధియె
తొలఁగించెఁగా యని తోఁచె నాతనికి ;
విలపించు నతఁ డింతి వేమఱు దలఁచి ;
తమ సుఖమ్మును గోరి తప్పాఁద్రోవంటి
నిముసమ్ములోఁ దండ్రినిం దుఃఖవార్ధి
ముంచిన పాతకమ్ము హరించి పోనె
ముంచక మమ్ముల మున్నిటిలోన ? —
అని తలంచి తలంచి యతఁ డంగలార్చు ;
మునుఁగునో బ్రదుకునో మఱఁగనవలయు.
ఈ విపత్తులు దైవకృపమెయిఁ గడచి
కీవిఁగాంచుట యెంతటి మహేంద్ర పదవి ! —
సంతోసమెచ్చి మూర్ఛయుఁ గల్గకున్నె ?
అంతయు మీ కన్నులారఁ గనుండు !

ద్వితీయాంకము.

——:౦:——

రంగము ౧. —సైప్రసు దీవిలో నొక రేవుపట్టణము ;
ఓడరేవు సామీప్యమున బయలు.

ప్రవేశము :—మంతనుఁడు, ఇద్దఱు పౌరులు.

మంత. తే॥ అగ్రమునఁ గను దవ్వుల కరిగియుంటి ;
రచట మీకేమి కన్పట్టె నంబుధిపయి ?

౧ పౌ. కానరా దేమియును ; నలిఁ గనలి నీటి
కుప్ప పైకెగసెడి మింటిఁ గొట్టునట్లు ;
చూడఁబడ దేడ నొక చాఁప జాడ యేని.

మంత. ప్రళయమారుత మొప్పె నీ వారమెల్ల ;
వింతగాఁ గట్టడమ్ము లుర్విపయి వడఁకె ;
మేటి యోడలునేని మున్నీటిపైన
నిలువఁజాలునె ? నగములై నెగడి విఱిగి
పను తరంగల తాఁకుల బ్రద్దలగుచుఁ
జిదురలై నలుదెసలకుఁ జెదర కున్నె ?
ఎట్టి వార్తలు విందు మోయిందు మనము ?

౨ పౌ. ఉ॥ వార్తయొకండ వింద; మది వైరితురుష్క-
నియోడదండు సం * వర్త మరుత్ప్రహార పరిపం
థికి నోడుచుం దోడు వీడి వే * ర్వైర్తెరంగుల్ ప
లాయనము పెంచి వికావిక లౌట; — చూడుం
డా * వర్త మహాగ్రహమ్ము లలవాంగులు ఫేనము
గ్రక్కు-చందముక్!

కం॥ పెనుగాడ్పురాత్రి పోటున
కనుదూఱున కలిగిజూల్ నిగుడ్చుచుం గరడుల్
ఘనపథముం దన్ని పైకుమి
యును రెక్కల వెల్గులార్చు నుద్యోగమునక్.

తే॥ కడలియం దిట్టిక్షోభంబు కనియు వినియు
నెఱుంగ; మిద్దాని పంట యింకరయవలయు.

మంత. అల తురుష్కుల కలము లెందైన రేవు
నందు రక్షణంగనకున్న సంద్రమునకు
నర్పణము; యించుకయు సంశయమ్ము లేదు;
ఇట్టి కసురున నిలుచుట వట్టిమాట.

ప్రవేశము:—3 - వ పౌరుఁడు.

3 పౌ. చిఱుతలార! సువార్తఁ దెచ్చితిని, వినుఁడు! —
ముగిసెనయ్య కయ్యమ్ములు పోరులన్ని;
శత్రువుల యత్నమెల్ల నిష్ఫలమ యయ్యె,

వారి యోడ లిప్పను గాఢప్రహారి నెమక
లేక తలక్రిందులై కడలిని మునింగి
యంతరించుట గాంచినయట్టి వెనిసు
నావ యిదె వచ్చియున్నది రేవునందు.

మంత. మన్మకే! యీనువార్త నిక్కమ్ము గదా నె?

3 పౌ. సందియమ్మేల? యీ నావయందు వచ్చి
నాఁడు, సుందరాంగిని వెంటఁ దోడుకొనుచు,
కాస్సియోఁడను యువసేనాని; ఘనుఁ డథిలుఁడు,
దండనాథుఁడు, ప్రతినిధిస్థానమునకు
నియమితుఁడు, రాఁ గలండఁట నేఁడొ రేపొ.

మంత. అతఁడు వచ్చిన నాకు నానంద మొసఁగు;
తగిన నాయకుఁ డిట్టి తరుణమునకు.

3 పౌ. భద్రముగ నిశ్వసించుఁ గాపాడవలయు!
కడలియందుఁ దురుష్కుల కలములెల్ల
మునింగనని వార్త విని యుప్పొంగునట్టి
కాస్సియోఁడె యల ఘనుని క్షేమము కోఱకు
దైవమునకు మ్రొక్కుచును మోదముఁ గోలుంగి
యున్నవాఁడు; జోడుగవచ్చునోడ లీ తు
పాను త్రుళ్లింతచే జంటఁ బాసెనంట.

మంత. అథిలునకు దేవతారక్ష యమరుఁగాత!

మంత. అతని దండ నుండినవాఁడ నాలమందు,
మేటి యోధులు నతనికి సాటిగారు ;
రండు పోవుద మబ్ధితీరమున, కిపుడు
వచ్చియున్న వారినిఁ గని వార్త లెఱుఁగ
వచ్చు, నధిపుని యోడకై వనధిమీఁద
నూకుదృష్టి నిగుడ్చుచుఁ జూడవచ్చు.
3 పౌ. రండు! ప్రతి నిమేషముఁ గ్రొత్తరాకలొప్పు.

ప్రవేశము:—కాన్యుఁడు.

కాన్యు. వాసిఁగనరయ్య! సైప్రసు వాసులార!
మూరునకు సేమమును గోరు వీరులార!
మింటఁగల వేల్పులెల్ల నామేటి మగని
భద్రముగఁ గాంత్రుగావుత! వార్ధి పైనఁ
ప్రళయమారుత మే యెడఁబాపె మమ్ము.
మంత. నావ దృఢమైనదే కద?
కాన్యు. చేవమ్రాను;
గట్టి యందుక్కుఁ బోలు! బల్దిట్ట యౌను
నావికుండును; ఈ కారణమ్ము లెంచ
మది నధైర్యమ్ము వీడి సేమమ్ముతోఁచి
క్రుంగి యున్న నా యాస లుప్పొంగఁ దొడఁగు.

[తెఱలో 'నావ, నావ, నావ' యని కేకలు.

ప్రవేశము :—౪ - వ పౌరుఁడు.

కాస్యు. ఏమి ధ్వనియది ?

౪ పౌ. కం॥ పురమున లేదొక ప్రాణియుఁ ;
గరమరుదుగ జనములెల్లఁ గడలికడకుఁ బా
టి రహిం జెలంగ నిలిచి నా
రు రేవుదరి ; నఱచువా రరుసమున నిటులన్.

కాస్యు. తే॥ అఖిలనాథుని నావయే యని తలంతు.

[పిరంగులు వినఁబడును.

౨ పౌ. స్వాగతము తెల్పినారు ; నిశ్చయము హితుల
యోడ యీనది.

కాస్యు. అయ్యొ ! నీనాడ కేగి
తెలిసికొని రమ్ము.

౨ పౌ. చిత్త, మిదే క్షణమ్ము ! [నిష్క్ర.

మంత. ప్రోడ మీనాయకుఁడు పెండ్లియాడినాఁడొ?

కాస్యు. అతని కబ్బిన భాగ్య మత్యద్భుతంబు.

మ॥ ఫణికింగల్గిన వేయినోళ్లు వివరింపన్నేరునే యా
సతీ*మణి సౌందర్యము సద్గుణమ్ములు నసామాన్యం
బైన సౌశీల్యముఁ? * గణుతింపన్గథలందుఁ బ్రా
ఘకవులుం గల్పింపలే రట్టిధో * రణి; చిత్రమ్ముల
యందు లేఖకు లమర్పంజాల రాఘవైఖరిన్.

ప్రవేశము : ౨ - వ పౌరుఁడు.

తే॥ ఏమి? ఆవచ్చియున్న వా రెవ్వరైరి?

౨ పౌ. అతఁడయాగుఁడ ; అఖిలుని యనుచరుండు.

కాస్యు. మ॥ కడు వేగమ్మున వచ్చినాఁ, డతని భాగ్యమ్మెట్టు
లెన్నందగున్ ? * సుమలున్ రేగినవాఁగులున్
బెనుఁదుపానుల్ నీటిలో గుట్టలున్ * నడు సం
ద్రమ్మున నోడపై దశదమానాదేవతం గాంచు
చున్ * విడిచెంబో తమ దుస్స్వభావములు సం
ప్రీతిన్ నతుల్ సేయుచున్.

మంత. తే॥ ఈ భువనమోహినీదేవి యెవ్వరయ్య?

కాస్యు. చం॥ నలువప్రసాద, మాపె మననాయకు నా
యకురాలు, వెన్కరా * వలసి అయాగు వెం
బడిని వచ్చె ; విచిత్రమెసంగ నేడె నా * ఖలఁ
బయనమ్ము మూఁడె. — అఖిలుం దరిఁజేర్పుమ,
దేవ! ఓ మహా * నిల! వెస నీదు శ్వాసమున
నింపుమ యాతని యోడచాఁపలన్.

తే॥ మింట వసియించు నోయనిమేషులార!
అఖిలనాథునిఁ గాపాడి యతివ దశద
మాన కరబంధనముల ప్రేమమున నిల్పి
కొల్పరయ్య మాయందఱకును ముదంబు.

ప్రవేశము:— దశదమాన, యామిలి, అయాగుఁడు, రుద్రగుఁడు, సేవకులు.

కాస్య. బాపురే! నావ తెచ్చిన భాగ్యలక్ష్మి
శేవునకు వచ్చె, దృష్టింపరే ముదమున!
సైప్రసునివాసులార! తక్షణము నేల
మోకరిల్లుచు నాపెకు మ్రొక్కరయ్య! —
రాణి! స్వాగతమమ్మ! భద్రముగ మీకు
నలుగడల దేవతలరక్ష వెలయుఁగాత!

దశ. వందనము, కాస్య! నాథుని వర్తమాన
మేమి తెల్పెదు?

కాస్య. అమ్మ! నే నెఱుఁగువరకు
నాయకుని సేమమునకు బన్నమ్ము లేదు;
వైళమే వచ్చునని యెన్నువాఁడ నమ్మ.

దశ. కొంకుత్రోఁచెడినయ్య! మీకు జత వీడఁ
గారణమ్మేమి?

కాస్య. జలధి యాకసముతోడ
ఘోరుమని పోరి మమ్ముల వేఱుచేసె. —

[కెరటాలో 'నావ, నావ' యని కేకలు, పిరంగుల ధ్వనులు.]

అల్లదిగో నావయఁట!

౨ పౌ. మిత్రులాట నిజము;
స్వాగతము తెల్పినా, రట కేఁగి వార్త

యెఱుఁగఁగా నగు.

కాన్యు. వేవేగ నరసిరమ్మ.— [అపా. నిష్క్ర.

కుశలమె, ఆయాంగ !— యామిలీ, కుశలమమ్మ!—
సందియముఁ జెందకోయి నీ డెందమందు,
నీదు సుందరి మెచ్చుచు స్నేహమెసఁగఁ
జనవుమై నుంచువాఁడ నీ సరసముద్ర.—

[యామిలిని ముద్దుగొనును.

అయా. అయ్యొ! నా కనుదిన మబ్బున యాపె జిహ్వ ;
అంత యోష్ఠము గొంటివే నధికమగును!

దశ. వట్టి నింద! ఆపెకు నోటఁ బలుకె లేదు.

అయా. నంగనాచిగదమ్మ! యీ నాతి నోటఁ
బెద్దపల్కులె వెడలు నేప్రొద్దు, నిజము ;
నిద్దురకు సెలవొసఁగిన నిముసమంద
సద్దుసేయకయుండు నీ సరసురాలు ;
అమ్మ! మీ మ్రోల నీపె నాల్కడఁగి మడఁగి
చిత్తమందె నన్నాడిపోసికొనుచుండి
ఒంటిపాటున నా ప్రాణ ముమ్మలించు.

యామి. ఇట్టు లెగ్గాడఁగాఁ గతమేమి కల్గె?

అయా. క్రొత్తగాఁ గల్గవలయునే, గోల! మీది
పుట్టువెట్టిది? మీ నైజ మెట్టిదమ్మ!

ఉ॥ చిత్తరు బొమ్మల ట్లెదురు సెప్పక యొప్పెడు రిల్లు
దాఁటినర్, * మెత్తని పల్కులర్ సఖుల మెప్పు
లఁగాంతురు, వంటయింట వా * యెత్తును, కా
దలం బడుకటింటను మొత్తదు, రెగ్గుజూఁచి వా*
క్రుత్తురు లాఁ పుసతినుడుగుల్, పగ గాములు, మీా
రు యామిలీ!

దశ. గీ॥ చాలుఁజాలును వట్టి దూషకుఁడ వీవు.

అయూ. అమ్మరో! ననుఁ దెగడ న్యాయమ్ముకాదు ;—
యామిలీ! నీవె పల్కు వ్యత్యాసముస్నఁ—
బనులవేళల నాటలఁ బ్రొలుమాలి,
పడుకటింటన కాదె మీా పనులఁజోక?

యామి. నా నుతులుగూర్పు నిను వేఁడఁబోను లెమ్ము.

అయూ. వాలుఁగంటి! ఆ యెన్నిక మేలె నుమ్ము.

దశ. ఏది, చూతము! నా నుతు లెట్లుకూర్తు?

అయూ. అమ్మ! ఆ పని నేమింపకమ్మ నాకు,
వంక లెన్నుట నా స్వభావమునఁ దలఁచు.

దశ. అయిన నేమయ్యె? తోఁచినయట్లు పలుకు.—
అరిగిరే రేవునకు?—

అయూ. దేవి! యరిగినారు.

దశ. హాళిఁ గనఁజాల మనమున; అయ్యొ, వేడ్కఁ

బూని ముచ్చటలను బ్రొద్దు పుచ్చవలయు.—
తెల్పు మేరీతి నన్ను నుతింపఁ గలవు ?

అయా. ఇదిగో ! వచ్చితి వచ్చితి సీతక్షణంబ ;
గొంగళినిఁ బట్టికొన్నట్టి గోజుపోల్కి
నా కయిత నాదు బుఱ్ఱలోనఁ గల గుంజు
గుంజికొనుచు వెల్వడును ! పల్కులవెలంది
జిహ్వపై నిల్చి యిట్లు వచించునమ్మ !
ఉత్సాహము॥ చక్కఁదనము తెల్విగూడి చానకుర్
ఘటిల్లినన్ * దక్కఁజేయు సుఖముఁ జక్కఁదన
మువలనఁ దెల్వియుర్.

దశ. తే॥ లెస్స పల్కితి, వందమ్ము లేక తెల్వి
యొప్పుచానకు నేతీరు మెప్పుగలదు ?

అయా. ఉత్సాహము॥ చక్కఁదనము లేక తెల్వి చానకుర్
ఘటిల్లినన్ * జక్కనయ్య నొకనిఁగూర్చి సౌఖ్య
మొసఁగుఁ దెల్వియుర్.

దశ. తే॥ తచ్చనపు మెచ్చయిది !

యామి. చక్కఁదనము గల్గి
తెల్వి యొప్పని తెఱవ కే తెఱఁగు మెప్పు ?

అయా. ఉత్సాహము॥ క్షితి వివేకహీన గలదె చెల్వమొ
ప్పు చెలియలర్ ? * సుతునిఁ బడయదే వివేక

శూన్యతఁ జరించినఁ ?

దశ. తే॥ అల్పజనములకు ముదమ్ముఁ గొల్పునట్టి
ప్రాత పరియాచకములివి ; వంటపూటి
యిండ్లఁ గల్లంగడుల వెలయించుచుంద్రు ;
చాలు ! నీ మెప్పుఁ బల్కులు చాలు ; నింక
జక్కఁదనమును దెల్వియు సన్నమైన
నెలఁత నెంతహీనముగ వర్ణింపఁ గలవొ !

అయా. ఉత్సాహము॥ సతికిఁ జక్కఁదనము తెల్వి సన్న
మైన నేమి ? ధీ * మతులు రూపవతు లొనర్చు
మసకపనులె సల్పెడిన్.

దశ. తే॥ ఒచ్చెల ! యిదేటి యజ్ఞాన, మచ్చికమున
కెచ్చు మెచ్చొచ్చెనంగితి ! యిఁక నీ నెఱుంగు
పొగడికల నందఁ గలదొయి, భూషణాలకుఁ
దగినమగువ — భీతిలక నిందాపరులనె
సాక్షులను జేసికొనఁ జాలు సచ్చరిత్ర ?

అయా. — [మధ్యాక్కర].
ఏ చారునేత్ర సౌందర్యఖని గర్వ -
మించుక తాల్ప ;
దే చాను భాషింప నేర్చి మితభాష -
లే యిచ్చగించు ;

26357
2.2.73

ఏచాన ధనవతి డంబువేషంబు -
లెన్నడు నెల్ల ;
దేచెడె తరుణ మబ్బినను దన కోర్కె -
యీడేర్చికొనదు ;
ఏ చెల్వ యాగ్రహాకారణము గల్గ -
నెదఁ బగఁ గోర ;
దే చిగురుంబోఁడి సదయ హృదయయై -
యొగ్గులు మఱచు ;
ఏ చారుమతి వివేకమ్మునఁ గొఱంత -
యిసుమంత కనదు ;
ఏ చెలి వెలివిందు లింటి కుడుపున -
కెచ్చని యనదు ;
ఏ చంద్రముఖి వివేచనము సల్పియు -
నెవరికిఁ దెల్ప ;
దే చిన్నెలాఁడి తఱగోరు వరులఁ గ -
న్నెత్తి యీక్షింప ;
దీ చాయ చిలుకలకొల్కి తగియుండు -
దశ. ఏకార్యమునకు ?
అయా. కాఁచిపోయుం, గని పెంచు, నింటి లె -
క్కలు వ్రాసియుంచు.

దశ. తే॥ సార మొప్పని పర్యవసాన మయమొ! —
యామినీ! నేర్చికొనకుమీ, నీ మగడని
ఇతని విపరీత నీతులు హేళనములు.—
పల్కుమా, కాస్య! యితఁడు వాగ్వాదపటుఁడు,
నకట వికటపు నీతిబోధకుఁడుఁ గాఁడొ?

కాస్య. అమ్మ! మర్మము లేక మాటాడు నితఁడు;
నూటిగా మోటుగా నని చూడఁ డమ్మ;
యోధుఁ డే మెఱుంగును నీతిబోధ—యితఁడు
బనరములఁ గూర్చియే చక్కఁ బల్కఁగలఁడు.

[కాస్యుఁడును దశదమానయు మాట్లాడుచు దవ్వుల కరుగుదురు.]

అయా. [తనలో] — చం॥ భళిర! సెబాసు, కాస్య! కయి వ
ట్టుచుఁ దోడ్కొనిపొమ్ము! — మేలుమేల్! * సలు
పుము ప్రీతిమై గుసగుసల్! — సగవుల్ చిగిరింప
వార్తలం * దెలుపుము! వహ్వారే! పెరిమె తేట
వడం బలుమాఱు నీదు ప్రే * ళులకును ముద్దొ
సంగుము కడున్ వినయమ్మున మోకరించుచున్!

శా॥ నీ మర్యాదలు నీదు మన్ననలు నీ సెయ్యంపుఁ బ
ల్కుల్, బలా * రే! మోదమ్ము ఘటింపఁ గుల్కొ
దవ యారీతిన్; సరే పొమ్ము! మూ * డే మూ
న్నాళుల లోపలం గనుము, నీ హీంహీంల హాహాలు

నా* సామర్థ్యమ్మునఁ జేతు, నీకొలువు — కాస్యా!
మిత్రమా! — కూలుతుఁ! [తెలిలో బాఁకాధ్వని.
తే॥ — [బిగ్గరగా] అఖిలనాథుని బాఁకా! అహా రె యతఁడె!
ఆధ్వనియె స్పష్టముగఁ దెల్పు.

కాస్యా. ఓ! నతండె.

దశ. కలిసికొందము రమ్ము, స్వాగతమొసంగ.

కాస్యా. దేవి! ఆ దెస చూడు, మే తెంచె నతఁడ!

ప్రవేశము:—అఖిలుఁడు, భటులు, సైప్రసు జనులు.

అఖి. నను జయించిన లావణ్యాఖని! — [దశదమానకాఁగిటఁ బొమను.

దశ. మ దఖిల!

అఖి. మ॥ కలలో నెన్నఁగ లేదు, నీదు మునురాకం గాంచి
నా యుల్లమం* దలవిందప్పిన తృప్తియుఁ సు
ఖము నా హ్లాదంబునుంగంటిఁ, ప్రా* ణాలతా పో
షిణి! యిట్టి శాంతమె తుదిఁ గద్దేని మేలందుభూ
* ప్రళయమ్మొప్పి కలమ్ము లాకసమునుం బాతా
ళముఁ ముట్టినఁ.

మ॥ ఇపుడిప్పట్టున నాకుఁ బెన్నిదుర హాయింగూర్చు
నత్యంత; మా* శ ప్రమాణమ్మును మీఱి చిత్త
మునకుఁ సంప్రీతి సంధిల్లె; నిం* కెపుడే నింత
టి సంతసమ్ముఁ గను టెంతే సంశయింతుఁ. ——

దళ. అవా * చ్యపుఁ బత్కే-టికి, హెచ్చుఁగాత మన
సౌఖ్యప్రాప్తి నానాఁటికిఁ !

అఖి. తే॥ వేల్పులు! తథాస్తటంచు దీవింపరయ్య !—
ప్రియసఖి! నెల్పుఁజాల నివ్వేళ నాదు
డెందమున నిండి పొర్లు నానంద మిట్టి
దనుచు; ఇచ్చట [గాంచు] నదియస్త్రు గొనుట నోట
మాట రాకున్నయది. ఇట్లు — [ముద్దిసుకొనును]
మఱియునిట్లు
కలిసి మన ప్రేమములు వృద్ధిఁ గాంచుఁ గాత !

అయా. [కనటు] — అజ్జరే! గ్రుతి చక్కఁగా నమరియుంట
మృదుమధురగాన మొప్పె మీాయిరువురకును;
క్షణములోన నయాగ సజ్జనుఁడను దీని
భేదించి యంస్వారాల్ నెలఁమఁజేయు !

అఖి. రమ్యనగరున, కాంత్ప్రశాంతిఁ గోరు.—
మిత్రులార! వింటిరె మన శత్రుతెల్ల
మునిఁగి మడిసిరి మున్నిట ; ముగిసెఁ బోరు,
లాలములు.— నేనుమే, యన్నలార ! మిమ్ముఁ
జూచి చిరకాలమయ్యె.— నా జున్నుగడ్డ!
పెప్రసున వారు సిన్నెలసముసఁ గాంచి
పెద్దగా గౌరవింతురు ; ప్రేమ మెంచు

వారి హృదయములందు; నా ప్రాణధనమ !
చిత్తమున సుఖమెక్కుడై మత్తుక్రమ్మి
వాకు తడఁబడుచున్న దిప్పగిది నాకు.—
అనుచర ! అయూగ ! రేవునకరిగి, యోడ
నుండి నా సరంజామెల్ల నొడ్డు చేర్చి
నావకప్తానుఁ దోడ్కొని నగరునకును
రమ్ము వేవేగఁ ; బరువు మర్యాదలందు
ఘనుఁడు, మాననీయుండు, సజ్జనుఁ డతండు.—
రమ్ము, ప్రియసఖి !—అయ్యలార ! మిముఁగాంచి
క్షేమము నెఱింగి కడు సంతసిల్లినాఁడ.

[అథిలుఁడు, దళదమాన, భటులు, జనులును నిష్క్రమింతురు.]

అయా. ఓడ రేవున కేఁగుచున్నాఁడ ; నటకు
గడియలోపల వచ్చి నన్ గలిసికొమ్ము.

[రుద్రగుఁడు పోవుచున్నాడు.

ఇదిగొ రుద్రగ ! సాహస మెసఁగునేని—
అల్పులకు మోహమావేశమైనయపుడు
దొడ్డవారల గొనముఁలు తొడరునంద్రు ;
గాన — నీమది ధైర్యమ్ము కలదయేని,
నాదు నుడి వినుమా ! యువనాయకుండు
కోటయొద్దిపారామీఁద నేఁటిరాత్రి

ఉక్కణము నిల్చు ; ఇపుడు నీకొక్కగుట్టు
తెల్పవలయు — దశదమాన తెన్ను లెన్న
అతనిపై నాపె కన్నిడినట్లు కాంచు.

రుద్ర. ఎబ్బె ! అది యసంభవము !

అయా. ఇసీ ! యిట్లు వాగు
మూసికొని చెప్పునది చెవి వేసికొనుము !
పలుకు మెట్టి విపరీతపు వలపు నూపి
ఆకె మూరుని వరియించె — అదియు నేటి,
కతని డబ్బులు, డాబులు, నతని లేత
లేత సొరకాయ కోఁతలుఁ, బ్రీతి మీఱ
నతఁడు నుడివిన డంబపు కతలు నమ్మి ;
ఈ ప్రగల్భపుఁబల్కుల కింక నతని
మెచ్చి యాబోటి యాతని మీఁద వలపు
నిలుపునని నమ్మెదో ? అటులఁ దలఁపవలదు ;
సూక్ష్మబుద్ధిని యోజించి చూడు, మాపె
కంటి కాహార మావశ్యకమ్ము సుమ్ము !
కొఱవిదయ్యముఁ గన నాపెకును ముదమ్ము
గలుగు నెట్టులు ? వలపున బులుపు తీఱి
మదనతాపమ్ము మందమై కుదిసినపుడు
క్రొత్తక్రొత్తున మత్తిఁ దళ్కొత్తఁజేయ,

ప్రాయము, సురూపమును, మృదువచనఫణితి
వలయుఁగాదె? మూరున కట్టివలను కలదె?
లేనిచో, నబ్బురమ్మె యాలేమ తనదు
తప్పు తెలియంగ, మది రోఁత దవిలి, మూరు
పేరు విన్నంతనే శాంతి వెడలు చంద
మేర్పడుట, ద్వేషభావము హెచ్చి క్రొత్త
కూరిమిని సమకూర్చుకోఁ గోర్కె కనుట?
అయ్యొ! యియ్యది నిశ్చయ మందువుగద,
ఇంక సంశయ మేటికి నియ్యదనునఁ
గాన్యునకుఁగల భాగ్యము కలదెవనికి?
వయసువాఁ, డందగాఁడు, జవ్వనులమదుల
కింపుఁ దనరుచు సొంపుల నెసఁగువాఁడు;
పైకి నిర్మల హృదయునిభంగి నొప్పి
చిత్తమున దురాలోచనల్ సేయువాఁడు;
లేశమును బాపభీతియే లేనివాఁడు;
సమయమును గని తనదు దుష్టప్రయత్న
ములను నెఱవేర్చికొనెడి నేర్పుగలవాఁడు;
వంచకుఁడు, వేషధారి, బల్ పచ్చికాఁడు;
తక్కులాఁడు, విటరాయఁ, డాతనికి నీడు
జోడు బానిసకానినిఁ జూడలేము.

అతనిపై నిపుడిప్పుడ యాపె హృదయ
మంటియున్నది సుమ్ము; కన్గొంటే, బొమ్మ !

రుద్ర. సమ్మతింపఁగఁ జాల నా సాధ్వియందు
దోష లేశము; నాపెది దొడ్డ గుణము.

అయా. దొడ్డ గుణమేని, నీవాత గడ్డగొనుము !
చెడ్డ ఘనమని పల్కు; మా చేత మిన్న
భక్ష్యభోజ్యము లంటదో పదుగురిబలె ?
రుచులెఱుంగదొ ? గాలి మేయుచును నీరు
గ్రోలి యే మను నెకొ ? దొడ్డ గుణమయేని
మూరుఁ గన్నంతనే మోహమునను దవిలి
అతని వెంబడి నుఱుకునే యన్ని విడిచి ?
దొడ్డ గుణమున నెందేని పొడ్డు గను నె ?
చూడలేదె కాస్యుని కయిత్రోడ నాపె
యాటలాడిన విధము ?

రుద్ర. మర్యాద సూచ
కమ్మ యది.

అయా. వెఱ్ఱివాఁడవు, పొమ్ము ! నిశ్చ
యమ్ముగన; మదిలోని భావమ్ముఁ దెల్పు
నన్న సుమ్ము; దుర్మార్గ ప్రచారమునకు
మ త్రపీఠిక యని నమ్ముమా, సుమిత్ర !

నోటనోరిడి వారలు మాటలాడి
నపుడు పెదవులు తాఁకినయట్లఁ దోఁచె.
కాని తలఁపులు, రుద్రగ! వీనికెల్లఁ
బీఠికే ప్రధానము; దాని వెనుకఁజల్ల
చల్లగా గ్రంథమే కొనసాగి ముగియు;
తూయనుచు మోమున నుమివేయవలయు!
కాని, యీ మాట లిపుడు పల్కఁగనేల?
వెనిసు పురినుండి యింత దవ్వునకు నిన్ను
వెంటఁ దోడ్కొని వచ్చితి; విధియ నీకు
నా నుడులయందు గుఱి నిల్పి నా పనుపులు
సల్పి సంకల్పసిద్ధికి సాయమౌట.
నేఁటిరాత్రి పారాలోన నిన్నుఁ జేర్తుఁ;
గాస్యునకు నెట్టులేని నాగ్రహము గల్గు
నట్లు వర్తించు; మాతని యాజ్ఞ మీఱి
నడచుటో, దడబిడ గడబిడ లెసంగఁ
బల్కుటో, మఱి యేచొప్పు వాట మగునొ,
వలనెఱింగి ప్రవర్తిల్లవలయు; నిన్నుఁ
గాస్యుఁ డెఱుఁగఁడు, నేను దగ్గర నె యుందు—
రుద్ర. అటుపయిన నేమి?
అయ్య. ఏమిటా? అయ్యా! యతఁడు

ముక్కుకొనఁ గోపమునుదాల్చు నిక్కుఁబోతు;
చేతి దుడుకునఁ గొట్టవచ్చినను వచ్చుఁ —
గొట్టునట్టి కోపమ్ము రగుల్ప వలయు —
అంతటను గందు విప్లవమందు నెంత
యల్లకల్లోలముగ జను లెల్ల బెదరి
కట్టు మీఱుచు నెల్లెడల్ చుట్టు వారో ;
శాంతికై కాస్యు నుద్యోగ మంతముఁ గనుఁ ;
బదపడి లభింపఁ గూడు నీ వాంఛితమ్ము ;
అడ్డు నిల్చిన దుష్టగ్రహమ్ము తొలఁగి
పోయినంత నీవు జయమ్ముఁ బొఱయుటెంత —
నిముసమున సమకూర్చు మార్గములు లేవె ?

రుద్ర. అదను గల్గింతువేనిఁ జేసెదను నీవు
చెప్పినట్టుల.

అయా. మేలుమేల్, చింత విడుము ;
వాని సామాను దింపించు పనికి నిపుడు
రేవునకుఁ బోవుచున్నాఁడ ; రెండు మూడు
గడియలకుఁ గోటచెంత నన్ గలిసికొమ్ము ;
పొమ్ము ! విజయమ్మగును !

రుద్ర. వందనమ్ముఁ గొమ్ము ! — [నిష్క్ర.

అయా. కాస్యునకు నాపైపైఁ బ్రేమ కలదటంచు

నమ్మెదను ; గాస్యుపై నాపె నర్మిలిగొని
యున్నదని చెప్పి నమ్మింప నొప్పియుండు ;
మూరుదెస నాకు ద్వేషము పొదలుచుండుఁ
గాని, యాతఁ డుదారగుణానురక్తుఁ
డుత్తముఁ, డుదాత్తుఁ, డతులప్రేమోజ్జ్వలుండు,
నిశ్చలుఁడు, నిచ్చలుఁ బ్రియమ్ము నెఱపి దశద
మానకుంగూర్చు గాదిలిమగఁడ యగుచు
నొప్పఁగా నోపు. ఇంక నా చొప్పరయఁగ:
కలదు నాకు నయ్యింతిపై వలపొకింత —
అచ్చముగఁ గండకావరమని యుపేక్షఁ
దవిలి యుండఁగరాదు ; చిత్తమునఁ బాదు
కొన్నపగ పెల్లగిలి కాలకూటముబలె
నమలుచున్నది నాయాత్మ, నిముస ముడుగ ;
దతఁడు నా సెజ్జపై వ్రాలెనని గుమాను
పొడమె, నామది నది యెట్లు విడిచిపోవు ?
సతికి సతి బాకి తీర్చికోఁజనును ; గాక
యున్న, నాతని కరగలి యొప్పఁజేసి
నిజమరయు తెన్నుఁగానక గిజగిజమని
తన్నుకొనుచుండఁ గాంచి సంతసము నంద
వలయు. ఇదియెంతపాటి ? — యీ పాడుఁదట్టు

కల్లెము గ్రహించి పరువిడఁగలదయేని,
ముందుగాఁ గాస్యునింబట్టి బోరలగిలఁ
బండఁబెట్టుదు — అతఁడు నా పాన్పుమెట్ట
లేదని తలంచునపు — ట్టెటుమీఁద నతని
గుటించి మూరునిల్గోడ నెగ్గులను మెల్ల
మెల్లగా సమయముఁగని మిగులఁబల్కి—
పిచ్చిమెత్తునయట్లు కాపించి, అయ్య
గారి పెండ్లిసౌఖ్యము నంటఁ గల్పఁగూడదు!
ఔ! నిటుల మేటి గార్దభమట్లు చేసి
సంధులకు మూఁడు నడమొచ్చి సందనములు
నల్పి, నాయెడఁ గనుఁ బ్రేమ నింప్పఁగాక!
ఊన్ని దిచ్చుట [శిరుస్సు] — స్పష్టము యొప్పదిప్పుడు;
దుష్పథము రూపు నలియుట గ్రోకము-నపుడె.

[నిష్క్రమించును.]

రంగము ౨. — పైప్రస్సు, కోటనగరు ఎదుట.

ప్రవేశము:—దండోరావాఁడు, వాని వెంటఁ జోరులు.
ఆయావీధులలో ప్రకటన చాటింపఁబడును.

దండో°రా. — హాహో! హాహో! హాహో! . . . మహాఘనత
వహించిన ధీరుఁడగు శ్రీ అఖిలనాయకుఁడు సం

ఘోష పూర్వకమ్ముగ నెల్లవారలకుఁ దెల్లమ్ముగఁ దెలియపఱుచున దేమన:— మన శత్రువులగు తురుష్కుల యోడదండెల్లఁ దుండుతుండెముగ తునింగి మున్నీట మునింగి క్రుంగిన మేలువార్తలు మొందుకొని వచ్చియుంటం జేసి, సైప్రసు నివాసులీయూసువిన్న తత్క్షణమ్ము విజయోల్లాసమ్ము రంజిల్లఁ దమతమ యుల్లమ్ములకొప్పుచొప్పుల, నాటలు పాటలు, చిందులు విందులు, రంతులు గంతులు, నర్తనములు కీర్తనములు, దరువులు, మురువులు, కేళులు కేళికలు, మేలములు పిసాళములు, నవ్వులాటలు చల్లాటలు, ఉయ్యాల లూగులాటలు, చెండ్లు చిడుగుళ్లు, పుణికిళ్లు త్రిప్పుళ్లు గొబ్బిళ్లు, గుమ్మటమ్ములు మత్తాబులు మింటిబాణమ్ములు, మున్నగు వేడుకల క్రీడల యథేష్టముగ విహరించి పండువుఁగన ననుజ్ఞాతులు. ఇవ్విజయవార్తకుం దోడమ్ము హానీయు నవీనపాణిగ్రహణ శోభనమహోత్సవమ్మీ రేయి నివ్వటిల్లుకతమ్మున సకలజనమ్ములు సంతసమ్మునఁ బ్రొద్దుపుచ్చఁ బ్రార్థితులు. ఇపుడియ్యాయిదుగంటలవేళ మొదలు రాత్రి పదునొకండుదనుక నగరునందయ్యాయిప్రదేశములంగల

భక్ష్యభోజ్యమ్ముల విచ్చలవిడి విందారగించియుం
దఱుదృప్తిఁగనందగు. స్పైనుదీవిని సంతోష
మ్ము వర్ధిల్లుంగావుత! అఖిలనాయకున కఖండసౌ
ఖ్యమమరుంగావుత! ఒహో!........ [నిష్క్ర.

రంగము 3.

స్పైనులో — కోటనగరున ఒక కూటము.

ప్రవేశము:— అథిలుఁడు, దశదమాన, కాస్యుఁడు, సేవకులు.

అథి. తే॥ కాస్య! వేడ్కలఁ బరిమితిఁ గనుట నీతి
యగుచెడిఁగి మనవిందు ముగించుకొన్నఁ;
గోట కావలి భద్రము సేఁటిరాత్రి!

కాస్య. చెప్పితిని జేయనలసిన చొప్పయాగు
కోడ; నైనఁ బైకాపు సేఁగూడఁ జూతు.

అథి. సరి! అయాగుఁడు మాట నిష్కర్షవాఁడె;
ఇఁకను నందనమయ్య! రేపకడఁ బెంద
లాడ నగనుమా, మాటలాడనలయు.—
[దశ॥ తో] పోవుదము రమ్ము, వలపులపావురమ్మ!
వరము లభియించె, నీక ననుభవము కొఱంత;—
నందనము, కాస్య! — రమ్ము, నా ప్రాణధనమ!

[అథిలుఁడు, దశదమాన, సేవకులును నిష్క్రమింతురు.]

ప్రవేశము:— అయాగుఁడు.

కాస్యు. స్వాగత, మయాగ! కావలి కేఁగవలయు
నిఁక మనము.

అయా. ఇదేల! యిప్పుడే యేటికయ్య?
పదియుఁ గొట్టలే దిప్పుడు; పడఁతిపైని
వలపుచే నాయకుఁడు వేగఁ బడక కరిగె:
అతని నిందింపరా, దింక నాపె తోడఁ
గ్రీడయే సల్పలేదు, పెండ్లాడి.—భళిర!
ఇంచువిలుకాఁడు కాంచి మోహించు రమణి!

కాస్యు. ఆపె సౌందర్యమణిమనోహరమయగును.

అయా. జోటి సయ్యాటలకు బలుమేటి సుమ్ము!

కాస్యు. మేలుక్రొన్నన, లే జవరాలు.

అయా. అయారె!
ఏమి కనులవి! మది వలపెక్కఁజేసి
కయ్యమునకు రమ్మని చీరు కరణినొప్పు!

కాస్యు. కనుల సోయగమరయ నాకర్షణమ్ము
కలదుగాని, కేవలము ముగ్ధయగు చాన.

అయా. వలపుఁబిలు పాపెపలుకులఁ బొలుపుమీఱు.

కాస్యు. సుగుణఖని ఆపెయందు సొడ్డు గనరాదు.

అయా. వారి పాన్పునకు సుఖమ్ము వఱలనిమ్ము;

రమ్ము, కాస్య! తెప్పింతు మేల్ ద్రాక్షరసము;
వెలుపట సుమిత్రు లిరువురు వేచియున్న
వారు, సైప్రసుద్వీప నివాసు; లిపుడు
కూడి మనతోడ నొకగ్లాసు గ్రోలఁ గోరు
వార లఖిలుని భోగ మొప్పారుపొంటె.

కాస్యు. నేఁడు కాదోయి, సఖుఁడ! యీపాడుఁ ద్రావు
డేను సైఁచగ నేర; నాకిచట [తల ముట్టుచు] మంపుఁ
గల్గఁజేయున యది యించుకయు క్షణమున;
విందులం దిది పీడి వేర్విధమునందు
సఖ్యమును జూపఁగూడిన సంతసింతు.

అయా. అట్లనకు, మా సఖులు ముఖ్యులైనవారు;
ఒక్కటే గ్లాసు — అది నేన చక్కఁజేతు,
దిగులు చెందకు!

కాస్యు. నేఁటిరాత్రి యొకగ్లాసె
యారగించితి, నదియు రహస్యముగను
అర్ధభాగము నీటితో నమరఁజేసి;
చూడు! మద్దానఁ గూడ నాచొప్పు మాఱఁ
జొచ్చె, నిఁకఁ గొంచెమేని నోర్చుకొనఁ జాల;
నా యసామర్థ్యమునకుఁ జింతఁ గనువాఁడ.

అయా. ఓయి! బ్రహ్మాండ మిం తేటికోయి? నేఁటి

శేయి పండువుగానఁ గోరిరి, మునింగి
పోవునదియేమి? యోధులు, ముఖ్యు, లిట్లు—

కాన్య. ఏడనున్నారు వారలు ?

అయా. ఇయ్యెడనె, తూర్పు
వైపు చావడిలోన; లోపలికిఁ జీరు
మోయి! నేత్రము మెఱయఁగ నొకనిముసము—

కాన్య. సరి, యటులెపిల్తుఁ; గాని, యసమ్మతమ్ము. [నిష్క్ర.

అయా. వీరశేఖరుఁ డీతఁ డీవేళఁ గ్రోలి
యున్న గ్లాసునకును జంట యొకటి చేరఁ
జివ్వకును ముందు దుమికి కాల్ద్రవ్వఁగలఁడు;
మేలు! — నా రుద్రగుఁడు మోహాలాలితుండు
అతివకై బుద్ధి తలక్రిందులైన వాఁడు
దశదమానఁ దలంచి సంతస మెసంగఁ
గుత్తుకండట్ల లెస్సగాఁ గ్రోలినాఁడు,
నేఁటిరాత్రి పారాలోన నిల్చువాఁడు;
బాగు! — సైప్రసుదీవి నివాసులైన
గరువపున్మైనకాంగ్ర మువ్వురు తవరలఁ
దొట్టినం గొట్టు పొగరుఁబోతుల నిచటికిఁ
బిలిచికొనివచ్చి పెల్లు మత్తిలఁగ మధువు
నానఁ జేసితి; వారుఁ బారాను నిల్వ

ననుమతించిరి ; కాస్యోఁ డుక్క—ణము తిరుగు—
మజ్జ ! యీ త్రాగుఁబోతులమధ్య నతని
కెట్టులే నాగ్రహము కొల్పి రట్టు సల్పి
పట్టనమునఁ గల్లోలము పుట్టునట్టు
చేయఁ గల్గిన, నటుపైనఁ జెప్ప నేల ?—
వారుగో వచ్చుచున్నారు ! — పన్నుగడకు
సూటిగా నేఁటి కర్జ మచ్చుపడెనేని,
నడచు నిఁక నిరాటంకమై నాదు నావ
గాలిసాయమ్ము నీటివేగమ్మెసంగ !

ప్రవేశము:— కాస్యోఁడు, మంతనుఁడు, మిత్రులు; మధుపాత్రములతో సేవకులు. అందఱును గూర్చుండి త్రాగ నారంభింతురు. అయాగుఁడు త్రాగునట్లు నటించునే కాని త్రాగఁడు.

కాస్యో. స్వామిసాక్షి ! అచ్చటనే యొసంగిరయ్యో
పెద్ద గ్లాసెడు ; నాకింక వద్దు, వద్దు.
మంత. కొంచియమ యిది ; నాతోడు ! క్రోలుమన్న ;
యోధులకు నేస్త మిప్పట్ల నొప్పవలయు.
అయా. తెండి హా ! మఱికొంచెము తియ్యరసము.

[గ్లాసుమీఁదఁ గొట్టుచుఁ బాడును. పంతువరాళి - రూపకతాళము.]

పల్లవి॥—గామ, రిస, సీస, రిగ - గామాపా । గామరి ।
గాను, రిస, సీస, రిగ - గామాపా॥
అనుప॥—సీస, రిసని, మాప, దాసి -
దాని, దపమ, దామ, గమపమ ॥ గామ ॥

ప॥ మంచి యోధుఁడైనఁగాని - మర్త్యుఁడే। యో।
జించి చూడ నాయువొక్క - జిల్లేడే ॥
అను॥ కించ విడిచి మద్య మార -
గించి సుఖముఁ గాంచుఁ డెంతటి ॥ మంచి ॥

తే॥ మఱియుఁ గొంచెము కొని తెండు మధురసమ్ము.
కాస్య. హాయిరే! మేలు రంజనమైన పాట!
అయా. దీని నేర్చితి నాంగ్లేయదేశమందు;
అచటివారలు మధుపానమందు ఘనులు;
జర్మని, హాలందు, డెన్మార్కు జానపదులు
వారి మ్రోల గవ్వకుఁ గొఱగా - రొహాహారె!
మధువుకొనిరండు, తోడెము మధువు! మధువు!
కాస్య. ఆంగిలేయుఁడు పానమం దంత దిట్టొ?
అయా. మేటి ప్రోడఁడ. ధేనుఁడు స్మృతిఁదొఱంగు,
జెర్మనీయతఁ డొడలెల్లఁ జెమటఁ గాంచు,
అల హాలందునకును వాంతియబ్బుఁగాని,
మేరఁ గనఁ డాంగిలేయుఁడు — మేర లేని
యల సురారాశి నే గ్రోల వలఁతి యతఁడు!

[అందఱుఁ ద్రాగ నారంభింతురు.]

కాస్య. అఖిలనాయకు నారోగ్య మడరుఁగాత!
మంత. నా యభీష్టము నదె, యువనాయక! వరి

పూర్ణమై నాదు పాత్ర మొప్పు నిదె కనుము !
అఖిలునకు భోగసంపద యమరుఁగాత !

[మధుపానము చేయుదురు.]

అయ్యా. చాఁగురే ! నిండు పండువు సాగె మనకు !

పాట. [పూర్వకల్యాణి. రూపకతాళము.]

ముఱియరాదురా - సిరి - స్థిరముకాదురా ।
తిరిపెగాఁడు - ధరణిపుఁ డని ।
మరణపుఁద్రాసున - మన్ననలేదుర॥ ముఱియ ॥
చిందు తేలరా - తల - క్రిందు మేలరా !
అంధకార - మం దణఁగక ।
ముందటి చందము-నుందలపోయుర॥ ముఱియ॥
ఇంతియధరము - అది - యెంతమధురము ।
సుంత చొక్కుఁ - జుక్క - నంట
వింతగనాత్మ - చింతన చేకుఱు ॥ ముఱియ ॥

కాన్స్య. బలేసెబాస్ ! బలేతమాస్ ! బలేబలేమజ్జా !
హా - హా - హా - హా......

అయ్యా. మరలఁ బాడుదునా ?

కాన్స్య. వద్దు, వద్దు ! ఆపనులు చేయువాఁడు తనపనికి తగఁడు. ఊఁ ! — పై యీశ్వరుఁ డెఱుఁగును — రక్షింపఁ దగినవారున్నారు — తగని వారున్నారు!

అయ్యా. నిజము — యువనాయకా! నిజము, నిజము!

కాస్యు. నామట్టు — మన నాయకుని — ఎవరిని — నిందించుట కాదు — నామట్టు — నామట్టు — నాకు — రక్షణ — నాకోరిక.

అయ్యా. నాకు నదే కోరిక.

కాస్యు. [త్రాగుడు మత్తు స్వరములతో] — ఓ- హూ! —— నాకంటె ముందు కాదు! — యువనా — ముందా — అనుచరుఁడు? — కాదు — కాదు! — [కొంత తెలివి తెచ్చికొని] చాలు! — ఇంత చాలు! — ఇంక మన పనులకు — [నడచిపోఁబోయి తూలును. కన్నులు మూతవడఁ గుర్చిపట్టుకొని నిలుచును.] మా పాపములు మన్నించు! — [కష్టముతోఁ గన్నులు తెఱచి] — అయలారా! మన పనులకు — రండి! రండి! — [అని రెండడుగులు సాగి క్రిందఁ బడుచుండఁ దక్కినవారు పట్టుకొనఁబోవుదురు. అప్పుడు తెలివితెచ్చికొని నిలిచి, తూలుచు] — అ- అయలారా! — నాకు తెలివి త-త-త- త - ప్ప లేదు. ఇతఁ డనుచరుఁడు — [మంత్రునిఁ జూపును] — ఇది నా కుడిచేయి, యిది యెడమ — [తప్పుగాఁ జూపును] — నాకు ఒళ్లు తె- తె - తెలిసేయున్నది. చూడు — తి-తిన్నగా నిలువఁగలను — [తూలుచుండును] — చ- చ-చక్కఁగా మాటాడఁగలను.

అందఱు — బలే! ప్రశస్తముగా!

కాస్యు. అయిన సరే. త-త-తప్పత్రాగితినని — త-
త-త — [కష్టముతోఁ గన్నులు తెఱచి చదువును.]

మంత. అయ్యలారా! ఘాటునకుఁ బోలు పారా ఫర్స్టా
యింతము రండు.

అయా. తే॥ చూడుడు, మీ కాస్యుఁ డరితిఁ జొక్కినాఁడొ!
అల్ల సీజర్మహావీరు నండ నుండి
సేనలం బన్నఁగల యోధశేఖరుండు;
ఇతని సామర్థ్య మీలోప మెన్ని చూడ
సమములైన యహర్నిశలమొగిఁ దనరు;
ఇతనియం దఖిలుఁడసు నిల్పు హెచ్చునచ్చి
కెప్పుడో కానికాలము చొప్పడి యితఁ
డీ పగిదిఁ జొక్కియుండ నీ ద్వీపమందు
ముప్పు గలిగించునని భయముఁ గనుచుందు.

మంత. ఎప్పుడును జొక్కు గల్గునే యితనికిట్లు?

అయా. కల్గి యటుపైన నొడలెఱుంగక నిదురను
బడి పొరలుచుండు. ఇతని కీ పాడులోప
మొకటి లేకున్నఁ గన్ను మూయకయె కాపు
నిల్పఁగలవాఁడు రేయి రెండింతలైన.

మంత. నాయకున కిది జ్ఞప్తినుంట యుచితమ్ము —

ఎఱుగునో యెఱుగఁడో, లేక, యెఱిఁగియుండి
యితని సద్గుణగణమునే యెన్ని, యిట్టి
లోపమును బరిగణనమ్ములో నిడండొ ?

ప్రవేశము:— రుద్రగుఁడు.

అయా. [అతనితో రహస్యముగా] —
ఓయి ! యిటకేల వచ్చితివోయి ? కాస్య
వెంటఁ జని నాపనుపు నెఱవేర్పఁ జూడు !

[రుద్రగుఁడు నిష్క్రమించును.

మంత. ఇట్టి సహజలోపము గల యట్టివాని
నకట ! యువనాయకస్థానమందు నిల్పి
ఆపదను గొంట శోచనీయమ్ము గాదె ?
తెల్లముగ మూరునకు నిట్లు తెల్పరాదె ?

అయా. అమ్మ నేఁజెల్ల ! వెనిసురాజ్యమ్ము నాకుఁ
గట్టిపెట్టిన నావల్లఁ గాదు సుమ్ము ;
కాస్యునెడ మిత్రభావ మగ్గలము నాకు ;
అతని కీలోపమును దీర్చు జతనమందె
యెపుడు మెలఁగుదు. హా! అది యేమియార్పు?

[తెరలో — 'అయ్యయో ! రక్షింపుఁడు ! రక్షింపుఁడు ! — అని యార్పు.]

ప్రవేశము:— రుద్రగుఁడు, అతనివెంటఁ దఱుముచుఁ గాస్యుఁడు.

కాస్యు. మాల తుంటరిగాఁడిదె ! రాలు గాయ !

మంత. ఏమిచేడిది మూాడె? అదేమి, కాస్య?

కాస్య. అఱవకుంక పీఁడా బుద్ధిఁ గఱపువాఁడు?
త్రాగుఁబోత! నీతావున కేఁగు మనియె —
ఔర! నిర్భయముగ నన్ను దూఱె! — వీనిఁ
దొక్కు-తొక్కు-గ నలియంగఁ ద్రొక్కి-చీల్తు.

రుద్ర. చీలుతువె, సరి!

కాస్య. ఇంకను బ్రేలెదొక్కొ-? [కొట్టును.

మంత. నిలునిలుము, యువనాయక! నీదుపున్నె
మయ్యె! యించుక శాంతించుమయ్య! నిలుము!

[పట్టుకొని యాపుచున్నాఁడు.

కాస్య. విడువిడుము నన్ను, విడవేని వ్రేటుఁగొనుము!
పుచ్చెయిప్పుడ రెండుగ విచ్చుఁ, గనుము!

మంత. త్రాగి తూలుచు నివ్వగ వాఁగె దీఁపు;
చాలు, శాంతించుమా!

కాస్య. త్రాగి తూలుటేడ?

[ఇద్దఱును బోరాడుదురు.]

అయూం. [రుద్రగునితో రహస్యముగా] —
ఓడు! దండునఁ గలహ మోహాహో! యటంచుఁ
గూయు, ముఱుకుము! కొట్టుము కోటగంట!

[రుద్రగుఁడు నిష్క్రమించును.

వలదువలదన్న, కాస్య! నాపల్కు వినుము!—
వలదు, మంతన! తగునె యిప్పుడిగిపోరు?—
రండహా! జగడము మాన్పరండు! రండు! —
ఉసుగుఁడయలార! ఆగుఁడయ్యో యుసుగుడు!
ఓహారే! మంచికావలి యొప్పెనిపుడు!

[గంట మ్రోఁగును.]

అయ్యో! ఆగంట మ్రోయించు దయ్యమెవరు?
పట్టనమ్ము కల్లోలమై పరఁగు నింక! —
ఛీ, యిసీ, కాస్య! సిగ్గుఁ దెచ్చికొనవయ్య!
ఈ ప్రవర్తన సేనాని కెఱుకపడిన
నీకు నవమానము ఘటిల్లు, నిక్కమయ్య!

ప్రవేశము:— అధిలుఁడు, సేవకులు.

కాస్యుఁడును మంతనుఁడును బోరాడుచునే యుందురు.

అధి. ఏమి గలిబిలి యిది? కయ్యమేటి కిట్లు?
మంత. నెత్తువరద, లయో! యిఁక నేను బ్రదుక!
చెడ్డ గాయము! — ఇదిగోఁ జచ్చితివి, చూడు!

[కాస్యునిపై కుఱుకును.

అధి. ఆగుఁ డింతటఁ, బ్రాణమం దాసయున్న!
అయా. ఆగుమా, కాస్య! — మంతనా! ఆగుమయ్య!
ఆగుఁ, డయలార! నయవినయమ్ము లెల్లఁ
బారఁద్రోలి యీతీరునఁ బోరఁ దగునె?

నాయకుని యాజ్ఞయయ్యె, నింతట నిలుండు!
లజ్జగొనుచు నాతని పల్కులను వినుండు!

అఖి. ఉ॥ ఏమిటి కయ్యలార! యిటులేల? తురుష్కుల
యూఁచు మీరు మి * మ్మే ముగియించుకొందు
రోకొ! మేలొకొ దైవకృపం దొలఁగు కీ * డే
మఱిఁ దెచ్చికొంటయు? ఇసీ! యిఁక లజ్జ గొ
నుండు! లేనిపొ * రాములు గాంతురా! తలఁ
పరొ మది నిందునఁ గల్గుచేటులన్?

కం॥ ఉడుగుఁడు మీకయ్య; మ్మిఁక
నడుగిడువాఁడ యపరాధి, యాతఁడమే యు
క్కుడఁగుట నిక్కము ;— పురమునఁ [సేవకులతో]
గడు భయ మొదవించు నల్లగంట నిలువుఁడీ!

తే॥ ఏమిటయలార! యీకయ్య మెట్లుగల్గె?—
పల్కుమీ, అయాఁగ! చింతావివర్ణుఁడైతి!
ఎవ్వఁడిది తొడఁగిరి, యట నెట్లు పెఱిగె,
నిపెఁడిమ తోడు! — భయమేది నిజము తెల్పు.

అయా. ఉ॥ ఏమని పల్కువాఁడ? ఇపుడే పడకింటి సతీ
పతుల్ బలెన్ * ప్రేమల మీఱుచుండి, కడువిం
తగ నెట్టులో — యే గ్రహమ్ము పా * టో — మరి
యాదఁదప్పి యిటు లొప్పిరి కయ్యమునందు వై

రుల * ల్లే; మది నెన్నఁజాల మొదలియ్యది దీని
కటంచు నాయకా!

తే॥ ఈగొడవఁగన్నులారఁ గొంతేనిఁ జూడ
నన్నిటకుఁ గొనితెచ్చిన నాపదములు
పగతురశిరమ్ములనుద్రుంచు పనినిఁ దవిలి
రణమునం దెగియుండ లేదని వగచెద.

అభి. మైమఱచి యొప్పితివి, కతమేమి, కాస్య!

కాస్య. కరుణ క్షమియింపుఁ డేమి పల్కఁగ నేర.

అభి. ఉ॥ మంతన! కాంచినాఁడవు సమంచితకీర్తి, బుధాళి
మెచ్చఁగా * శాంత గభీరభావ విలసన్మృదువ
ర్తన మొప్పఁజేయుచున్; * వింత యిదేమి నీయ
శము వీడి నశింపఁగ నేఁటిరాత్రి యీ * అంతు
నఁజేరినాఁడవు, గరాసనిపేరు గడింప నిష్టమే?

మంత. తే॥ అధిప! మహనీయ! యీ యపాయకరమైన
గాయమునఁజేసి యిపుడు పల్కఁగ శక్తి
లేనివాఁడ; సహింపఁగరాని నొగులు
ప్రాణమును బీల్చుచున్నది. వార్తయెల్ల
మీయనుచరుం డయాగుఁడే మీకుఁదెల్పఁ
గలఁడు; వేఱుగ నేఁజెప్పఁగలది లేదు;
వను నుడివిన తప్పఁబల్కేమి యెఱుఁగ;

నావలని తప్పఁబనియు నెన్నంగఁ జాల;
కారణము లేక తనమీఁదఁ గయ్యమునకు
దుముకువాని నెదిర్చి భద్రమును గోరి
ఆత్మరక్షణమంద యొప్పారుటయును
దప్పయేని న్యాయమని చెప్పఁదగును.

అఖి. చం॥ రవులఁదొడంగెఁ గిన్క; రుధిరంబు నడింబ
రుసత్త సాగి బు * ద్ధివశము తప్పుచున్న యది;
తీవ్రతఁ బూనితి నేని నాదు శి * క్షువలన నెట్టెడుం
జెడి విషాదమునంబడుఁ; బల్కఁ డిందుఁ ద *
ప్పెవని, వతంస సోదరుఁడ యేఁ గనపుట్టిన యేని
వీసదుక్.

తే॥ ఔర! యుద్ధభయమ్మున నడలుచుండి
ఇపుడిపుడ శాంతిఁ గాంచెడు నిష్ఠురమున,
అర్ధరాత్రి సమయమున, నదియుఁ గోట
కావలి ప్రదేశమంద, యిక్కరణిఁ గలహ
మొప్పఁజేసి యెదుర్కొని యొండొరులను
ద్రుంచుకొనఁజూచు నంతటి దుండగమ్ము! —
ఎవ్వరు తొడంగిరిది, పల్కుమీ, అయాగ!

మంత. చెలిమి కతమున నేఁ దోడికొలుపు కతన
నేనిఁ గల తెఱఁ గెఱిఁగింప కెచ్చుతగ్గు

గా వచించిన, జోదువు కావునన్ను!

అయా. ఉ॥ ఆనవచింపకయ్య! కలదా ప్రియమిత్రున కెం
దునేనియున్ * హాని పొసంగఁజేయుట? మన
మ్మునఁ గుందక జిహ్వ వీడుదుం * గాని పొనర్పఁ
గాన్యునకుం గష్టము నానుడి; నైన, నియ్యెడన్ *
గానదు నేర మాతనిది, కల్గినదెల్ల నిజమ్ము వల్కి—
నన్.

తే॥ నాయకా! యిటులయ్య — మంతనుఁడు నేను
మాటలాడుచుండఁగ నొక మత్తుఁడెవఁడో,
అయ్యో! చచ్చితి! రక్షింపుఁ డని యఱచుచుఁ
బాఱుతెంచెను. కాన్యుఁడు వానివెంటఁ
దఱిమికొనివచ్చె వాలు చేతను ధరించి,
వానిఁద్రుంచునయట్లు; లద్దానిఁ గాంచి,
ఆగు మాగుము! శాంతించు మనుచు నితఁడు
కాన్యునకు నడ్డునిల్చె; ఆ గలబలోన
అఱచినాతఁడు తుఱ్ఱునఁ బఱచె; నేను
నతని వెనువెంట నంటితినయ్య, పురము
నందు గల్లంతు పొసఁగునో యనుచు వెఱచి;
కాని, యవ్వాఁడు వాయువేగమునఁ బాఱి
నన్ను మీఱంగ మరలితి; అన్నిముసమె

ఖడ్గములచప్పు డిచ్చుట ఖంగుమనుచు
వినఁబడియె. కాస్యుఁడును నోరువిచ్చి హెచ్చు
ప్రొచ్చుఁబల్కులు శపథముల్ జువ్వసాగె —
నేఁడకాని యెన్నఁడు నిట్టి జాడ లేదు;
నే నిటకుఁ జేరుసరికిఁ గయ్యాన నిలిచి
యొండొరులఁ జెండికొను రీతి నుండిరయ్య,
మీరు గనినట్లె; యింక నేమియు నెఱుంగ;
నాథ! యెంతటి వారయ్య నరులనంగ?
ఒక్కొకవు డెట్టిపెద్దలు నొడలు మఱచి
మెలఁగుదురు, వారి మన్నింప వలయుఁగాదె?
మంతనున కిట దొరసె నొక్కింత దొసఁగు —
కోపమున మిత్రులనుగూడఁ గొట్టుటరుదె? —
కాని, యీ పాఱిపోయినవాని వలన
ఎయ్యదియొ కాస్యునకు దొడ్డ యెక్కసెకెము
సైచఁగారాని దత్తె, నిశ్చయము యగును.

అఖి. తెలిసె, ననుచర! నీచెప్పిరి తేల్చిపల్కఁ
గాస్య తప్పిదమును. — ప్రేమఁ గందుఁగాని,
కాస్య! నిన్నిట దండింపఁగా వలసెడి;
నీవలనఁ బెఱలకు బుద్ధి నెగడవలయుఁ
గాన, నాయండ నుద్యోగివై నిలువకు. —

ప్రవేశము:— దశరథమాన, సేవకులు.

అదిగోఁ! ప్రేయసియును లేచి యరుగుదెంచె.

దశ. ఏమి మూఁడెఁ, బ్రాణప్రియా!

అకే. ఏమి లేదు;

శర్కరారాశి! అంతయుఁ జక్కఁబడియె;
రమ్ము శయ్యకు! — ఇతని గాయమ్ములకుఁ జి
కిత్స యేన యొనర్తుఁ, బైకిఁ గొనిరండు.——

[మంతనునిఁ దోడ్కొని పోవుదురు

భద్రముసుమా, అయోగ! కావలి గణించి
పురమునందు సందడి యడంపుము బిరాన.——
రమ్ము, ప్రియ! యోధ సౌఖ్యవిధమ్ము సుమ్ము
కయ్యములను నిద్రాభంగ మియ్యకొంట.

[అయోగుఁడును కాశ్యుఁడును తక్క అందఱు నిష్క్రమింతురు.]

అయో. గాయమా, కాశ్య!

కాశ్య. ఔ, నే యుపాయమునను
జక్కఁ బడరాని గాయము!

అయో. స్వామి కరుణ
నటులఁ గాకుండ వలయు.

కాశ్య. అయోగ! యశము!
యశము, యశము, నా యశమహో! హానిచెందె;

నాశమయ్యెను సతమైన నాయశమ్ము,
నిలిచినది యెల్ల హేయమ్ము నిష్ఫలమ్ము;
నాదుయశ,మయ్యయెూ! అయాగ, నాయశమ్ము!

అయా. మమ్మరే! నాదు సత్యవాక్యమ్ము త్రోడు!
కాయమున గాయమని యూహఁగాంచి భయము
చెంద నుంటి, దాన నెకింత చింత కలదు.
యశము యశమన నేమయ్య? వ్యర్థమైన
పై త్రొడుగువేస; మయ్యది పల్మ నెట్టి
సుగుణమును లేక లభియించి సొబగు మీఱు,
దోసమే లేక పల్మఱు తొలఁగి సనును;
ఇత్తఱిని నీ యశమ్మున కించుకేని
భంగ మొదవంగ లే; దొకభంగి నొదవె
నేయని తలంతువే సరిచేయుటెంత?
నాయకు వశమ్ము చేసికొనంగ నెన్ని
మార్గములు లేవొకో, చింత మానవోయి;
అతఁడిపుడు నిన్నుఁద్రోయుట యరసి చూడ,
నీపయినిఁ గోపమునఁ గాదు, నిశ్చయమ్ము,
యితరులకు భయమొదవింపనెంచి సుమ్ము;
సింగమును దిగులొందింపఁ జిట్టి కుక్కఁ
గొట్టు చందమ్ము; సమయమ్ము గుఱ్ఱెఱింగి

వేఁడికొన్న, నాయకుఁడు నీవాఁడ నమ్ము.
కాన్యు. నాయకాగ్రేసరుఁ డఖిల నాయకుండు;
అట్టి మహనీయునండ నాయట్టి త్రాగుఁ
బోతుశుంఠ యుద్యోగియై ముప్పుఁదెచ్చుఁ
గాన, నాకొల్వు మఱి వేఁడఁగలనె? నన్ను
ద్వేషమునఁ గనుఁడనియె ప్రార్థింపఁ గలను.
త్రాగి నోటవచ్చినదెల్ల వాఁగు, టొడలు
తెలియ కిటునటుఁ దూలుట, తిట్లునోట్లు
మిగులనాడుట, శపథముల్ మీఱుట, తన
నీడతోడనె భాషించి వేడుకఁగని
పొంగిపోవుట!—త్రాగుడు బూతము! నిను
దయ్యమనుపేరఁ బిల్వఁగాఁ దగునుగాదె?
ఆయా. అన్న! నీతర్కికొనివచ్చి నతఁడెవండు?
ఏమి కీడొనరించె?
కాస్యు. ఏ నేమెఱుంగ
ఆయా. ఏటి వింత!
కాస్యు. నా జ్ఞప్తి నేమేమొ కలదు;
కాని, తేటగఁ దెలియ దొక్కటియుఁగూడ;
గొప్ప కలహ, మ దేటికో గుఱుతు లేదు;—
అయ్యయో! శత్రువును గొంతునందుఁ జేర్చి

బుద్ధిఁ గోల్పోవు టెంతటి పెద్ద తెలివి !
సంతసము, సంబరముఁ దాల్చి సరదతోడ
మృగములుగ మాఱుటది యేటి మేటి పదవి !
అయూ. ఇపుడు మైకము కాన, ద దెట్లు విడిచె ?
కాస్స్యు. కైపుదయ్యము పఱచె నాగ్రహపిశాచ
మత్తి ;— ఒకలోపమున బయలయ్యె నొకటి,
నాపయిని నాకె ద్వేషమ్ము నాటికొనఁగ.
అయూ. పోమ్ము! నీ నీతు లతికఠినమ్ము, లన్న !
ప్రస్తుత స్థితిగతులను బట్టి నేఁటి
గలబ లేకుండినన్ మేలుగాఁ దలంతుఁ
గాని, వగవంగ ఫలమేమి కడచినట్టి
దాని ? కది చక్కఁజేయు యత్నమె హితమ్ము.
కాస్స్యు. నను మరలఁ గొల్వ్వనం గోనుఁ డనుచు వేఁడ,
ద్రాగుఁబోతు వటంచు నాతండు వల్కె ;
ఆ నుడి వినంగ నాకు నీరేను నూర్ల
నోళ్లు లుండిన నొక్కట న్మూతవడును.
ఈ నిముసమందుఁ దెల్వి, యాపైన మంపు,
అంతఁ గొంతవడికి మృగమట్లు యగుట ! —
ఎంత వింతిది, అయ్యయో ! సుంత యేని
హెచ్చుగా నారగింప న వేమిపాట్లు ! —

అది మధువుకాదు మత్తుదయ్యమ్మ యానాను.
అయా. మంచిదయ్యమ్మ యానయ్య మధువు, మనము
మేర మీఱనిచో; దాని దూఱనేల?
అన్న! యువనాయకా! అనయమ్ము నాకు
నీయెడలఁ బ్రేమ కలదని నిశ్చయముగ
నమ్మువాఁడవ యనుచు నే నమ్మువాఁడ.
కాన్య. సంశయము లేదు, నే నది చక్కఁగంటి;
అయ్యయో! త్రాగుఁబోతున నైతిఁగాదె!
అయా. ఓయి! నీకే మఱేనికే నొక్కొకపుడు
త్రాగి స్మృతి తప్పుటౌలయు; నద్దానిఁ బెద్ద
తప్పుగా మదినెన్ని చింతఁ గనరాదు.
నీవిపుడు త్రొక్కవలసిన త్రోవఁ గనుము;
ఓయి! మన నాయకునకుఁ బై నాయకుండు
ఏర్పడియె నోయి! ఎవరో యూహింపఁగలవె?
అతని ముద్దుల పెండ్లము — అల్లదశద
మూన; యచ్చాన సుగుణసంపదను సతత
మాతఁ డెన్ని మురియుచుండు; నాపెమాట
కడుగు దాటఁడ; యింతట నాపెను గని
కల తెఱంగెల్లఁ దెల్పి నీకొలువు వేఁడు
మోయి; ఆయమ నిష్కలుషోత్తమగుణ

శాలి, యాశ్రితకల్పవృక్షమ్ము, సదయ
హృదయ ; వరియించు మేరకు నెచ్చెలంగ
కున్కి లోపమ్ముగా నెంచునోయి ; యాపె
తలఁచెనేని నాథునితోడఁ దగినరీతిఁ
బల్కి, నీపైన నతని కోపమ్ము మాన్పి,
మీ ప్రియమ్ము ముందటికన్న మిక్కిలియయి
యొప్పఁగాఁ జేయు.

కాస్య. మేలైన యోజనయిది.

అయా. నా ప్రియముతోడు ! నీపైన నామనమున
జాలి గల్గంగ నల్ల యోజనయుఁ గల్గె.

కాస్య. సందియమ్ము లే ; దుదయమ్ము పెందలకడ
దశదమానను గాంచి నాతప్పుఁ దెల్పి,
నాయకునితోడ సెల్లని నన్నుఁ గూర్చి
కరుణ గలుగంగఁ బల్కి నన్ గావుమంచు
ప్రార్థనము సేతు ; ఇయ్యది వ్యర్థమైన
ముందు మార్గమ యోమయమ్ముగను దనరు.

అయా. భయపడకు, మటు సేయుము, జయము కల్గు ;
పొమ్ము, కావలి కింకనేఁ బోవలయును ;
వందనమ్ము, యువనాయక !

కాస్య. ప్రాణమిత్ర !

వందనమ్ము! అయాగ! విశ్వాసపాత్ర! [నిష్క్ర.

అయా. మ॥ నను దుర్మార్గుఁ డనం గలాఁడెవఁడు? సంతా
పమ్మునంబొక్కు మి * త్రుని పైఁ బ్రేమతలిర్ప ని
ప్పగిది సంతోషమ్ము చేకూఱు త్రో * వను బో
ధించితి; మూరు నాగ్రహమ్ముఁ బాపంగా నుపా
య మ్మిదే * యని పల్కందగదే? సతీమణి సహా
యం బబ్బదే వేఁడినన్?

కం॥ ఔదార్యమునం దాయమ
భూదేవియ; ఆపె ముదల మూరుఁడు సేయుం
గాదె తలతోడ? తనమత
మేదగ వలసినను సంశయింపఁడు గాదే?

చం॥ అలసతిప్రేమ సంకిళుల నాతనియాత్మ తగుల్కొ
నెన్; విడం * గల వెరవేది? కీలు బొమ్మకై వడి
నామగఁ డిట్టులట్టు లె * ట్టులతివ త్రిప్పు నాగతిఁ
గదుల్ సులభమ్ముగఁ దిర్గుచుండఁడే? * తలఁపఁగ
నెంత, కాస్యుని వెతారము మాన్పుట యన్న నా
పెకున్?

తే॥ ఇత్తఱినిఁ గాస్యునకు లాభ మత్తఁ జేయు
వెరవు వేఱొండు లే; దిట్టి వితము తెల్పు
నీ యయాగుఁడు దుర్మార్గుఁ డెట్టులౌను?

భళిర ! దయ్యమ్ము తాల్చు దైవస్వరూప !
మొదను బల్ పాపకార్యమ్ములే గణించి
పెనుఁబిసానులు తమ పయి వేసములను
బుణ్యశీలముఁ దాల్చి కోపుఁగని యూస
పుట్టఁజేసి రగుల్చుట యిట్టకాదె ?

మత్త-కో॥-ఈయమాయకుఁ డింక మూరున కెట్టులేని సి
పారసుం * జేయుమా ననుఁగాఁప్రుమా యనిచింత
తోఁ దనువేఁడఁగా*ఆయమాయకురాలు నైజ
దయారసమ్మున భర్తతోఁ * దీయమాటలఁ గా
న్యసేరముఁ దెల్పిపల్కి క్షమాపణల్ * సేయఁ
గా బతిమాలు ; అంత, బలే! ప్రయోగము సేయు
దుౕ * నా యుపాయము ; మూరుకర్ణమునౕ
విషమ్మును జల్లగాఁ*బోయఁదుౕ, సతి వేఁడికోల్
తన మోహముం దనియింపఁగా * నేయటం ;—
చట వేఁడుమేరనె హెచ్చుదే యనుమానముౕ?

కం॥ ఇప్పగిదిౕ మసిబుగ్గగ
నొప్పించనె యూపె సదమలోజ్జ్వల గుణముౕ?
జొప్పఁగన లేనె యిందే
గొప్పవలంబన్ని వారిగుమిఁ గూల్పంగౕ ?

[నిష్క్రమించును.]

రంగము ౪.

సైప్రసుకోట, పారా ఘాటు.

ప్రవేశము:—ఆయాగుఁడు, రుద్రగుఁడు.

—:o:—

అయా. తే॥ ఏమి, రుద్రగ!

రుద్ర. ఏమున్న, దిచట నేను
వేఁటలోఁ జేరి పరువిడి వేసటఁ గను
కుక్కనై తిఁ జుమీ, వేట కుక్కనెట్లు?
ద్రవ్య మడుగంటె; నీరాత్రిఁ దన్నులబ్బెఁ,
దృప్తిఁగని మేలుకాంచి బుద్ధిగొను నట్లు!
నాపడిన కష్టమునకు జ్ఞానమె ఫలమ్ము
గా నగుట రూఢి పర్యవసానమందు;
ధన విహీనుఁడనై జ్ఞానధన మొకింత
చేకుఱిన యందులకు సంతసిల్లి వెనిసు
పురి కరుగువాఁడనని నిక్కముగఁ దలంతు.

అయా.— [మధురగతి రగడ] — మోహన రాగము.

సహనము, తమ్ముడ! సహనముఁ గనుమీ,
సహనముఁ దాల్చిన జయమగును జుమీ!
ఆత్తరమునఁ జెడునప్పా కార్యము,
చిత్తమునన్ విడఁజెల్లదు ధైర్యము;

మంత్రము రాల్పదు మామిడి పండ్లను,
తంత్ర మమర్పం దగు వడగండ్లను;
నిల్కడ యొప్పక నెగ్గ దుపాయము,
చుల్కఁగ మానుట చూతువె గాయము?
పూచినదినమే పుట్టునె ఫలమును?
నీ చెయ్దమున గణించు ఫలితమును;
తింటివి కాస్యుని దెబ్బలు స్వల్పము,
కంటి వతనికిం గ స్తి యనల్పము;
వేడి వెలుఁగు కృప వెలసెడి వృక్షము,
నీడనుబడుగ్గా నిలిచెడి వృక్షము —
హెచ్చుగ నున్నది యెడ్డమిఁ గాంచెను,
పొచ్చెముఁ గన్నది మును పుష్పించెను;
ఫలము కలుగు, నిఁక భయపడ కోయీ;
తెలతెలవాఱె, నదే! కనవో? యీ
కడ నిలఁబడకు, శికాణకుఁ బొమ్మా;
కడువడి నంతయుఁ గందువు లెమ్మా!
పద నెప్పు, దిపుడు వల దీముచ్చట;
ఉదయ,మయూ రే! యుండకుమిచ్చట. [రుద్ర. నిష్క్ర.
పని తపలిన సంబరమంటిన తఱి
మనమునఁ గాలగమన మొప్పద సరి! —

ఇరు కర్జమ్ముల నిపుడు నడపవలె——
ఉఱ వారసి కాన్స్యునకుఁ యామితె
సరగున అమదర్శన మొనగూర్చుట ;
సరి! అటు మూఁడు నచటికిం జేర్చుట ;
అది యే విధమున? అంతకు ముందే
ఎదియో కతమున నించుక యొందే
నాతనిఁ గొనిసని యటకు హఠాత్తుగ
నాతఁడె వచ్చుట — హా! యిది యత్తుఁగ
దా! వహ్వారె! వహ్వారె! విజయముగుఁ
గావుత! మిది తిన్నగఁ బన్నుఁదగుఁ.

[నిష్క్రమించును.]

ద్వితీయాంకము సంపూర్ణము.

తృతీయాంకము.

——:०:——

రంగము ౧. — సైప్రసు, కోటనగరు ఎదుట.

ప్రవేశము:— కాస్స్యుఁడు, పాటకులు.

కాస్స్య. తే॥ ఇచట నిలుఁ, డయ్యలార! యేదేనిఁ జిన్న
మేలుకొలుపును బాడి నా మెచ్చుఁగొనుఁడు.

పాటకులు.— గౌళి — త్రిపుటలఘువు

పల్లవి॥ — మేలుకో దయానిదీ - మేలుకో కృపానిధీ!
అనుప॥ — మేలుకో దయానిధీ -
మిత్త్రోదయ మా వేళ ॥ మేలుకో ॥
చరణ॥ — వీరలెల్ల నిన్నుఁ జూడఁ —
గోరివచ్చియున్న వారు।
వారివందనములు గొనుము-
వనిత దశదమాన మెచ్చ॥ మేలుకో ॥

ప్రవేశము :— సేవకుఁడు.

సేవ. అయ్యలారా! మీ వాద్యములు నేపిల్స్ పురికిఁ బోయి వచ్చెనా యేమి, ఆలాగు ముక్కుతోఁ బాడుచున్నవి?

౧ పాట. అట్లంటె, రదియేమి ?

సేవ. ఓహో ! మీవాద్యములు వాయుప్రాణులు గాఁ బోలును.

౧ పాట. అవునండి, వాయుప్రాణులే.

సేవ. అందుననే మూలుగు.

౧ పాట. ఎందుననండి మూలుగు ?

సేవ. స్వామిత్రోడు ! వాయుప్రాణులకుఁ బెక్కుటికి ముక్కుతోఁటి మూలుగు నే నెఱుంగుదును. సరే కాని, యిదిగో మీకు బహుమానము ! నాయకుఁడు జాబులు వ్రాసికొనుచు మీగానామృతము సంతృప్తిగఁ గ్రోలి, యింక నీ ధ్వనిచాలింపఁ బలితిమాలుకొనుచున్నాఁడు. ఇంతట నిలువుఁడు.

౧ పాట. చిత్తము ! నిలిపితిమి.

సేవ. ఏదేని వినఁబడని గానమున్నఁ గొంచెము కానిండు ! —నాయకునకు గానమునం దభిరుచి హెచ్చు కానదు.

౧ పాట. అట్టిది మాయొద్ద లేదండి.

సేవ. అట్లయిన, మీ గొట్టములుం దిత్తులును మీ సంచులలో వేసికొని వెడలిపొండి !—నాకుఁ బని యున్నది.—పొండి ! గాలిలోఁ గలిసి మాయము కండి ! [పాటకులు నిష్క్రమింతురు.

కాన్స్య. ఓయి! యిదిగోనోయి!

సేవ. ఇది గోనె కాదండి.

కాన్స్య. నీ హాస్యములు కట్టిపెట్టి — యిదిగో ఈకాసు జే
బులో వేసికో! — అమ్మగారి వెంటవచ్చిన ఆఁడుఁ
దోడు లేచితిరుగుచుఁ గనఁబడెనేని, నీఁతోఁడఁగొం
చెము మాటాడఁగోరి, యెవరో కాన్స్యుఁడఁట వచ్చి
యున్నాఁడని చెప్పుము — చెప్పెదవా?

సేవ. ఆపె లేచితిరుగుచునేయున్నదండి. ఇచ్చటికేఁదిరు
గునేని మీయిచ్చు నాయమసన్నిధానమున వెలి
పుచ్చెద.

కాన్స్య. మంచివాఁడ, నాపని సేయుము.

[సేవకుఁడు నిష్క్రమించును.

ప్రవేశము:— అయాగుఁడు.

కాన్స్య. తే॥ మంచి సమయమునం దరుదెంచితోయి.
అయా. పడుక కేఁ యరుగక యుంటివా, సుమిత్ర!
కాన్స్య. పడుక యెక్కడ? నే నిను విడిచినపుడె
తెల్లవారె. అయాఁగ! నీ తెలివ నిప్పు
డిచటికిం బిల్వఁ బంచితి, నెట్టులేని
దశదమానను దరిసింపఁ దరుణిమొప్పఁ
జేయుమా యని కోర; నెచ్చెలి! క్షమించు.

అయా. ఆపె నిచ్చటి కిప్పుడ యంపువాఁడ;
మూరు నావెంటఁ దోడ్కొనిపోయి, నగళు
బయట నుంచు నుపాయముం బన్నువాఁడ —
స్వేచ్ఛగా నీదు మనవి చెప్పికొనఁజెల్లు.
కాస్య. వందనము గొమ్ము, సుహృద! [అయా. నిష్క్రమించును.
నా బంధువర్గ
మందు నింతటి దయగల యతఁడు లేఁడు.

ప్రవేశము:— యామిలి.

యామి. నెమ్మి కల్గుత! యువనాథ! నీకు దొసఁగు
పొసఁగెనని వినుటకుఁ జింత మెసఁగె నాకు;
ఇప్పుడిప్పుడె నాయకుఁ డింతియు నిను
గుఱించి మాటాడుచుండిరి; కొల్వునందు
నిను మరల నిల్పఁగా వేఁడికొనుచు నుండె
నల దయామతి; పల్కె నాయకుఁడు నిట్లు:—
పైప్రసున ఘనమైనయశముఁ గాంచి,
మేటి బంధువర్గమ్మును మిత్రకోటి
గల్గు నతనికి నీచెయ్యిఁ గంటు గల్గెఁ
గాన, నిన్నుఁద్రోయఁగా విధి గల్గెఁగాని,
నీపయినిఁ బ్రేమ యాతని నెమ్మనమునఁ
గలదటంచును మఱిమఱి తెలిపినాఁడు;

తరుణ మమరినతోడనె మరల నిన్నుఁ
గొల్వనం గొనునట్లు వాక్రుచ్చి, యే సి
పారసుం బని లేదని పల్కినాఁడు.

కాన్స్య. అయిన, యామిలి ! ఒక్క సాయ మ్మొనర్ప
వలయు ; — తగునని నీమదిఁ దలఁతువేనిఁ,
దరుణ మబ్బిన యేనియు దశదమోన
యొంటిపాటు దర్శనము నాకొక్క నిముస
మొప్పఁ జేయుము, నాగోడు చెప్పికొనఁగ.

యామి. రమ్ము లోపలి ; కెవ్వరు రానిచోట
నిన్నునిచి దేవి సంపెద ; నీ హృదయము
సకలమును దెల్పికొనుటకు సమయమొసఁగు.

కాన్స్య. యామిలీ ! అది దొడ్డ సహాయమ్ము !

[నిష్క్రమింతురు.]

రంగము ౨. — సైప్రసు, కోటనగరులో ఒకగది.

—:o:—

ప్రవేశము:— అఖిలుఁడు, అయాగుఁడు, పౌరులు.

అఖి. తే॥ ఇవిగో ! ఈ లేఖలను గొని యిపుడె యంపు
నావికుని వశమున నిచ్చి ; నావిధేయ
వందనమ్ములు తెల్పుము ప్రగ్గడలకుఁ ;

బిదప నగ్గలియును—కోట వెలిబురుజుల
మీఁద నుందును.

అయా. ఆనతి మేర నడతు.

అధి. అయ్యలార! యీబురుజుల కరుగుఁడింక.

పౌరు. చిత్తము, మహాప్రభూ! పరీక్షింపుఁ డిపుడ.

[నిష్క్రమింతురు.]

ద్వితీయ సంధి *

—:o:—

ప్రవేశము :—సూత్రధారుఁడు.

ద్వి॥ ముసలివానినిఁగని మాతులు విడిచి
కసరకుఁడయ్య యో ఘనమతులార!
అధిలుని లేఖల నంది యానావ
రథవేగమొప్ప నీరధిపైన వెనిసు
పురికయి పఱచెడిఁ; బోవలె నింక
నిరువారములకాల మిక్కఁ జేరంగ;
ఈ లేఖలం దేమి యెక్కువల్ గలవు?
ఆలముల్ ముగిసె నత్యాశ్చర్యముగను,
శత్రునావలు మున్గె సంద్రమ్మునందు,
చిత్రమ్ముగా నేము చేరితి మిటకు

* నాటక ప్రదర్శనమున దీనిని వదలి వేయవచ్చును.

ఏడేనాళులలోన నే హానిఁ గనక ;
ఈడ నంతయు భద్రమే, యింక శత్రు
భయమన్న మాట స్వప్నమునందు లేదు ;
అయినను బురుజుల నన్నిటిఁ జక్కఁ
బఱచుచున్నాఁడ, లోపము లెల్ల దిద్ది
సరిచేయువాఁడఁ దక్షణము — యిట్లనుచుఁ
దెల్పెనేకాని యఖిలనాయకుండు
తెల్పఁగా లేదు రాత్రి పొసంగినట్టి
గలిబిలి మాటయుఁ గాస్యనిమాట ;
తలఁచె నాతండు పంతనుని గాయనులు
నిమ్మళించిన వెన్క నెమ్మది నతని
సమ్మతితోఁ గాస్య క్షమియించి కొల్వు
నన్నిల్ప ; దశదమానకు నట్లె తెల్పె.

*   *   *

విన్నారుగద మున్ను వెనినునవార్త—
పిన్నయ్యయును లాదవీకుండు వచ్చు
చున్నవారిట, కదే, యోడ కనుండు !
పక్షము గడవ సైన్యము చేరుదురు,
వీక్షింపఁగలరె భవిష్యత్తు తెలుఁగు ?

ఈ నెలదినములు నేరీతి దశద
మానయుఁ బతియుఁ బ్రేమల పెంపుఁ గనిరి,
ఒప్పెనే జయము కాస్యుని యత్నమునకు,
ఎప్పగిది నయాగు హృదయమ్ము తృప్తిఁ
గనియె, రుద్రగుఁడు నెక్కరణిని సహాన
మునుదాల్చి యాసతో మఱియుచున్నాఁడు –
ఇదియెల్ల మీర లూహించుకో వలయు,
విదితమ్ముకాదు మీ వీక్షణమ్మునకు ;
నడుమంతరమున దంతయు దాఁటిపోయి
కడపటి దివసమొక్కటె కానవచ్చు ;
ఆనాఁటి యఱిముఱి యది పల్కశక్య
మానె, చూడుఁడు, హృదయమ్ములు చీలు !

* * *

ఆదినుండియు దేవి కథిలనాథునకు
భేద మొనర్చి తృప్తిం గాంచఁగోరు
ఘోరరాక్షసుఁ డయాగుఁడు పన్నునట్టి
క్రూరతంత్రములు కన్గొన నేరితరము ?
ఒక రాత్రిలోనె కాస్యుని కొల్వుఁ గూల్చి
తికమకల్ నేసిన తెఱఁ గెఱింగితిరి ;

మఱునాఁటియుదయమ్మె మానినితోడ
మొఱపెట్టికొని తనముప్పుఁ దీర్చికొను
త్రోవనూపించి మిత్రున కుపకార
భావమ్ము మెఱయఁగాఁ బడఁతి యామిలి స
హాయమ్ము సమకూర్చె, నది కంటిరికద !
ఆ యుదయ మయాఁగుఁ డఖిలనాయకునిఁ
దా నెన్నియున్న విధమ్మున, దశద
మానఁ గాన్పుఁడు బలిమా లెడి తఱిని
నగరులోనికిఁ జేర్చెనా ? చేర్ప లేదు ;
పగఁబూని పాడుదైవముకూడ నూత్న
దంపతులను గూల్పఁ దల పెట్టియుండ
సంపూర్ణ ఫలమొప్పఁజాలని వేళఁ
గొనసాగునే అయాఁగుని జతనమ్ము ?
తను నమ్మియున్న రుద్రగునకు నుదయ
కాలమునఁ దెల్పఁ గఱపినయట్టి
తాలిమి తానిప్డు తాల్పంగవలసె !—
సహన మవశ్యము జయమున ; కైన,
దహియింపదే యది తన హృదయమ్ము ?—
ఏలా గయాఁగుఁ డిట్యోడ నోర్చియుండు ?
అలు లభించి నాయకునకు హాయి

తలకూడె; నయ్యయో! తానెందు తలఁపఁ
దలఁచె దైవము వేఱ్వోతమ్మున! కాన్య
నకుఁ దెల్పినట్టి మంతనము నాతనికి
అకటకటా! మేల యబ్బంగఁజేసె
మంతను గాయముల్ మానిన వెన్కఁ
జింతఁబాయుదువయ్య, సేనాని నిన్ను
మన్నించి కొల్వున మఱి నిల్పఁగలఁడు,
కొన్ని దినములోర్చికొనియుండు మనుచు
దేవి తెల్పఁగ వగ తీఱు టబ్బురమె?—
ఏవిధమ్మున దయ్య మిది సహించు?
అప్పురమునఁగల యన్నవలెల్ల
ముప్పిరిగొను మోదమున నమ్మదర్శ
నము చేసికొని మన్ననల్ పెద్దగనిరి;
అమయును వారి గృహమ్ముల కరిగి
సేమ మారసి తన చెలిమిని నెఱపె;
ప్రేమతో నెల్లర హృదయముల్ నిండె;
ఎచ్చోటి కరిగిన నింతి మేల్గానము
మెచ్చులె, అథిలుని మేటిభాగ్యమ్ము
ముచ్చటలే, వారిపొందు పొగడ్త—
లెచ్చొద్దున నయాగుఁ డిది కని యోర్చు?

చాఁగురే! బ్రహ్మరాక్షసి యేనిఁ జుల్కఁ
గాఁ గోరినఁ బండుగ లభింపఁగలదె ?
ఎన్నెన్ని మాయల నియ్యయోగుండు
పన్నెనో మీకుఁ దెల్పఁగ నేరితరము ?
కలదు కాన్యనకు వేశ్య చెలి యొక్కర్తు,
వలపుకత్తియ, పేరు బాణక ; అతని
జంట దానింటికిఁ జనియె నయోగుఁ ;
డంటుగాఁడని తెల్ప నదియును మెచ్చి
మచ్చిక మీఱ సన్మానముల్ సేసె ;
అచ్చెరువుగ మైత్రి యంతలో నెఱపి
లేమకు నొకయంగుళీయక మతఁడు
ప్రేమమై నొంటరి వేళ నొసంగి—
కొమ్మరో ! దీని నా గుఱుతుగ నుంచి
కొమ్ము నీయొద్ద, నీ కూరిమికాని
కెన్నఁడు చూపకు, మెట్టి మిత్రులకు
అన్నలపట్ల రహస్యమ్ము వలయు —
నని తెల్పె.—అంగుళీయక మల్లరుద్ర
గుసిది, యాతని పేరు గుఱ్తు కన్పట్టు ;—
తగియుండదే విరోధము పొసఁగింప ?
ముగురికి వహ్వారే మూడదె కీడు !

ఇంతట నాఁగెనే యీ మహాత్ముండు ?
మంతనుఁ గాంచి సేమమ్ము నారయుచుఁ
జింతతోఁ గాస్ట్యని స్థితిమెఱింగించి
సంతసమ్మునఁదెల్పు స్వల్పకాలమున
మేలౌనయని ; మఱి మిత్రునిఁ బాగడు
జాలియుఁ బ్రేమయుఁ జాలఁ దోపింప ;—
ఇది యెల్లఁ గాస్ట్యన కెగ్గు పొనర్ప
మది నెన్ని పన్నిన మాయతంత్రమ్ము.
తనయాలు నేని సుంత ప్రియమ్ముతోడఁ
గనునె యీతండు ? నిష్కారణమ్ముగను
జీటికి మాటికిఁ జీవాట్లుపెట్టి
బోటిని మొత్తగ మొత్తు నొక్కపుడు ;
చెట్టసేయఁగఁ బంచుఁ, జేయకయున్నఁ
దిట్టుచు సతము వేధించుచునుండు ;
చెల్లరే ! యీతని చేతను జిక్కి—
అల్లయామిలియు సౌఖ్యము నెట్లు కాంచు ?
ఇరువదిరెండు నాళ్లేఁగె, నీలోన
నిరుతడవలు లభియించెఁ గాస్ట్యనకు
దశదమానాదేవి దర్శనమ్ము ; విధి
వశమున నపుడు నిష్ఫలమై అయాగు

జతనమ్ము చెడఁగ విచారమ్ము మీఱె
అతఁడు వేఱొక యుపాయము పన్నఁదొడఁగె.

*　　*　　*

తాలిమితోడ రుద్రగుఁడు నిన్నాళ్లు
మేలు కల్గున యని మిత్రునిమాట
నెఱనమ్మి దానిచిన్నెలు కానరాక
మొఱ యిడసాగె; నప్పుడు ప్రేమమెఱయఁ
బలుకునయాగసర్పము నిప్పగిదిని :—
చెలువుఁడ! యోర్పు తాల్చితివయ్య చాల;
నరులము మనప్రయత్నములకు ఫలము
చెఱుపఁదలంచి యా చెనఁటి దైవమ్మ
యడ్డిన నేమిసేయంగలమయ్య?
ఎడ్డమిఁగాంచిన నేమయ్యెఁ, గాన్యుఁ
డమ్మ సిపార్సున నఖిలు నను గ్ర
హమ్ము సంపాదించె; నతిశీఘ్రకాల
మున నిల్వఁగలఁడు నూ ముందటికొల్వు
నను — విఘాతమ్ము నొనర్పఁగావలయు;
నాఁటియటుల నేఁటి నడిరేయి నీవు
కోటగంటను మ్రోసి గొల్లున గోల

పుట్టింపుమయ్య యిప్పారమున, దాన
నెట్టిలాభమొ వెంటనే చూడఁగలవు.

* * *

అయ్యామవసనిసి నైనట్టిగోల
కెయ్యదిమూలమో యెట్లే నెఱుంగఁ
గాఁగోరి, యటుమీఁదఁ గావలియం ద
యాగునితోడ నాయకుఁడు తాఁ గొన్ని
రాత్రులునిల్చు యేర్పఱిచెను ; గాస్యఁ
డాత్రమునర్ వేఁడినది వెనుకయ్యె.
ఇయ్యదనునఁగదా హితుని సహాయ—
మయ్యయాగుఁడు వీడునా చెలికాని ?
పలికెనతఁడు కాస్యఁ బరికించి యిట్లు—
గలిబిలి కంటివి కాదె, సుమిత్ర !
తెలియదు కతము, సందియము జనించెఁ
గొలువున నినుఁ జేర్చికొనఁబోవు కతనఁ
గలహాపుయోజన గలిగెనో యనుచు ;
చెలువుఁడ ! నను లెక్కసేయుదు వేనిఁ
బది దివసమ్ములు బాణకహొత్తు
వదలియుండుము, దానిఫలముఁ గాంచెదవు ;

నిదురించుమహా యిఁక నీయిక్కయంద,
అదను కల్గినయప్డు డమదర్శనమ్ము
చేసి నీగోడెల్ల చెప్పికొనంగ;
మోసమహా నాలస్యమున నిటుపయిని,
వేగ నీకోల్కు నిప్పించకయున్న ;—
ఈ గతి మిత్రుని హితబోధ నంది
కాన్యుఁడు దేవినిఁ గాంచి వేఁడుచు ర
హస్యమ్ముగా నంగలార్చుట వినుఁడు!
నాఁటికి వారముల్ నాలుగు సెల్లె;
బోటి పిన్నయ్య యాప్రొద్ద రాఁగలఁడు;
కటకటా! లేశ మక్కటికమ్ము లేక
కటికదైవముసేయు గత్తర కనుఁడు!

రంగము 3.

సైప్రస్సులో.— కోటనగరున ఒక వసారా.

ప్రవేశము:—దశదమాన, కాస్యుఁడు, యామిలి.

దశ. తే॥ భయపడకుమయ్య, కాస్య! నీపట్ల నా ప్ర
యత్న లోపము కలుగనీయనని నమ్ము.
యామి. అమ్మ! దయగలతల్లి! యెట్లయిన మే లొ
నర్పఁగదవమ్మ; యిప్పట్ల నా యతండు

తనకు నగచాట్లు కనినట్ల వనరుచుండు.

దశ. అతని హృదయమ్ము దయగలదాను.—కాస్య!
తొలఁగుమా సంశయమ్ము, నాథుఁడును నీవుఁ
దొంటియట్ల మిత్రులుగ నుందురని నమ్ము.

కాస్యు. కరుణగలతల్లి! ఒకటి నిక్కముగ నమ్ము —
కాస్యునకుఁ దుది నేగతి కలుగనున్న
అతఁడు సతము మీదాసుఁడై హితము కోరు.

దశ. అది యెఱుంగుదు; వందనమయ్య, కాస్య!
నాథు నెడ నీకుఁ బ్రేమ ఘనమ్ము; పెక్కు
నాళ్ల పరిచయమౌను; జింత విడుమయ్య,
నీయెడల నాయకుండు విధాయకమ్ము
కలుగువఱ కిటులుండునేగాని, పిదపఁ
గరుణ నెప్పటియట్లు నిన్ గాంచుఁ జుమ్ము.

కాస్యు. నిశ్చయమకాని, దేవి! యే నెపమయేని
ఆ విధినిఁబెంచి పెద్దసేయంగ నోపు;
స్థానమునఁ బెక్కునాళ్లు నేఁ గానకున్న,
నాదు సేవయుఁ బ్రేమయు నాయకుండు
మఱవఁగూడున యని మది వెఱచువాఁడ.

దశ. సీ॥ వలదయ్య వెఱపు, నీ కొలువు నిప్పింతు, యా
మిలి సాక్షినిల్చు నిప్పలుకునకును;

వినుమేను హితభావమునఁ గార్యమును బూని
నఖ విడనయ్య యంతమ్ము దనుక ;
సమయము కాదని సంశయింపక యిఁక
నేప్రొద్దు నీనుద్ది హెచ్చరింతు ;
పలుకాడు వేళను బనుల వేళను బువ్వ
కుడుచు వేళను మఱి పడుక వేళ,
ఆ॥ అన్ని వేళలందు నర్థింతుఁ గాన్యుని
కొల్వు, వేఱొకందు కోరనయ్య ;
ప్రాణనాథున కిది పాఠంబుగాఁ జేతుఁ,
జింతవిడుము, జయము చెందఁగలవు.

యామి. తే॥ అమ్మ! నాయకుఁ డల్లదె యరుగుదెంచు!
కాన్యు. దేవి! యే నింక సెలవు ప్రార్థింతు నమ్మ.
దశ. ఏలపోవలె? నిలువు, మేలీల నిన్ను
గుఱించి భాషించుదాననో కొంత కనుము.
కాన్యు. ఇపుడు కాదమ్మ, తల్లి! యే నిచట నిల్వ
నోపుస్థితియందు నాచిత్త మొప్పదమ్మ.
దశ. అటులయేని నీ యిచ్చకు నడ్డుపల్క—. [కాన్యు. నిష్క్ర.

ప్రవేశము :—అఖిలుఁడు, అయాగుఁడు.

అయా. అజ్జరే! యది తగద!— [తనలో తా ననుకొన్నట్లు]
అఖి. ఏమంటి విపుడు ?

అయా. అయ్యా! యేమియు లేదయ్యా!—

[తనలో తా ననుకొన్నట్లు] అతఁడు కాఁడ

యేని — మఱియేఁడో యూహింపలేనివాఁడ.

అధి. ఆదెసను దేవి వీడ్కొని యరిగినతఁడు

కాన్యుఁడే కాదె?

అయా. నాయకా! కాన్యుఁడంటె?

కాఁడు, కాన్యుఁడు కాఁడు, నిక్కమ్ము; కాన్యుఁ

డప్పగిది ప్రముచ్చువలె నేటి కరుగు మిమ్ముఁ

గనినయంతనె?

అధి. కాన్యుఁడ యని తలంతు.

[అయాగుఁడు కొంచెము దూరమున నిలుచును.

దళ. రండు, ప్రాణేశ! యీ నిమిషమ్మునందు

మీదయకు దూరుఁడై, గాసి మీఱి, రక్ష

ణమ్మడుగు నర్థితో భాషణమ్ము సల్పు

చుంటి.

అధి. అతఁడెవఁడో?

దళ. ఎవఁడోయనంగ

నేల? యువనాయకుఁడు కాన్యుఁడే కదయ్యా!

ప్రాణనాథ! ప్రేమకుఁ గృపఁబడయు బలిమి

కలదయేని నామొఱ విని కాన్యు నిపుడ

పిలువనంపించి కొలువున నిలుపుఁడయ్య;
అతఁడు మీయెడ నిజము ప్రియమ్ము కలఁడు,
తెలియక పరాధ మొనరిచెఁ దెలిసికాదు —
అతని ముఖలక్షణమ్మున నది విశదము;
వేఁడికొందు, నాతనిఁ బిలిపించుఁ డయ్య.

అఖి. ఇప్పు డాతఁ డియ్యెడనుండి యేఁగె నొక్కొ?

దశ. ఔను, వగచే డిగంబడి యణఁగిచనియె,
అతనిచింత యొకింత నా కంటికొనఁగ; —
ప్రాణనాయక! పిల్వంగఁ బంచుఁడయ్య.

అఖి. ప్రియ, దశదమాన! యిప్పుడు వేళ కాదు,
మఱి యొకప్పుడు కానిమ్ము.

దశ. త్వరగనెకద?

అఖి. ప్రాణమా! నీవు కోరు కారణముఁజేసి
మిగులఁ ద్వరగనె కానిమ్ము.

దశ. మేలు, మేలు!
కూడునే నేఁటిరాతిరి కుడుపువేళ?

అఖి. నేఁటిరాతిరి వలదు.

దశ. ఒకనాఁటి కేమి,
వలనగునె యెల్లి పగటిసాపాటువేళ?

అఖి. కోటలో నెల్లి కప్తాన్లు కూడి విందు

సేయుదురు, వారితోడ బోసేయువాఁడ.

దశ. అటులయిన రేపురాతిరి ; అదియుఁగాక
పై దినము రేపుఁబొద్దో, ఆ పవలో, మాపో ;
అదియుఁగాకున్న బుధవార ముదయమందో,
కరుణ మెయి నియమింపుఁడు కాల మొండు —
మూఁడు దినములలోన కా వేఁడికొందు.
పెఱలు బుద్ధిఁగొనం గనికరము లేక
దురములం దెట్టి మేటి యోధులన యేని
దండనలకు లోఁబఱుచుట తక్క, నిక్క
మరసిచూడంగఁ గాస్యుని మైపదెంత ?
చాటుఁజీవాట్లుఁ బెద్దశిక్ష యవునయ్య !
అయినఁ దన కొద్దితప్పిద మతఁడు గొప్ప
గాఁ దలంచితలంచి వగ౯ మునింగి
నాఁడు, మన్నించి కొల్వున౯ మఱి కొనుండు.
ఎపుడు రమ్మందురో వచియింపరయ్య.
ఎంతయబ్బుర, మయ్యారే ! యింత సేపు
నిశ్చయము తెల్ప ; రిట్లు పండ్రెండుసార్లు
మిమ్ము బతిమాలవలెనె యీ మేలు కొఱకు ?
మీరు నన్నేమి కోర నీ తీరునఁ బలు
మాఱు దైన్యముతో బతిమాలఁ జేసి

కొందునో మది నూహించికొనఁగఁ జాల;
మమ్ము! మన పెండ్లి రాయబారమ్మునందు
ఎన్ని తడవలు నాయొద్ది కితఁడు వచ్చె,
నెన్ని తడవలు నే మిమ్ము నిష్టపడక
యెగ్గులెన్న మీపట్టు వహించిపల్కె! —
ఇట్టి వానినిఁ గొల్వునఁ బెట్టికొనఁగ
నింత యోజన వలసె, బలే! సెబాసు!
ఇతని సాయములో నీస మేనిఁ జేసి
యున్న యతనికిఁగూడ నే నొప్పఁజేతు
నయ్య —

అఖి. ఇఁకఁ జాలు; నాతని యిచ్చవచ్చి
నపుడు రమ్మను, నీమాట కడ్డు సెప్ప.

దశ. కం॥ బళిరా! వరమిచ్చుట కాఁ
దలఁచితిరా యేమి, యింత తడవయ్యెను మీ
పలుకు వెలివడఁగ; నాథా!
స్వలాభమును గైకొనంగ జాగుక మేలా?

ఆ॥ మంచి చేలమును ధరించుమా యనుట, మే
లోగిరమ్ము కుడువ నొల్లుమనుట,
హాయిఁగూర్చు పనిని జేయుమా యనుట, కా
న్యునకు మరలఁ గొల్వు నొసఁగుమనుట.

ఆ॥ మీకు దశదమాన మీఁద నెప్పుడి ప్రేమ
మేరఁ గనుఁగొనంగఁ గోరినపుడు,
నాల్గుగడెలు యోజన యొనర్చి తడఁబాటు
తోఁడ నీఁదగినదె వేఁడికొందు!

అధి. తే॥ ఏమికోరిన నీకెడ్డ మెపుడు పల్కఁ
జుమ్ము! బతిమాలుకొందు నిచ్చోట నిముస
మొంటిపాటున నుంట నా కొసఁగవలయు.

దశ. అడ్డి సెప్పాదునే భవదర్థితమున?—
కిదె యిచటినుండి తరలితి నీ నిముసము;
వందనము, ప్రాణనాథ!

అధి. నా ప్రాణధనము!
వందనమ్ము! క్షణమ్ములో వచ్చిచూతు.

దశ. యామిలీ! రమ్ము.——నాథ! మీ యాజ్ఞమేర
కరుగుదానను, స్వేచ్ఛమై నలరుఁడింక.

[దశదమాన, యామిలియు నిష్క్రమింతురు.]

అధి. ఆ॥ పెన్నిధానము! నినుఁ బ్రేమింపఁగల్గి నా
యాత్మ స్వర్గసౌఖ్య మందుటయ్యె;
అల్ల ప్రేమమునకు నర్థతమొప్పిన జగ
త్ప్రళయ మెసఁగి యిరులు గ్రమ్ముకొనదె?

అయా. తే॥ అయ్యొ, నాయక!

అధి. ఏమి, అయాగ! యేమి?

అయా. మీరు దేవినిఁ బెండ్లాడఁ గోరి ప్రేమ
నెఱపుచుండుట కాస్స్యన కెఱుకపడెనె?

అధి. అతని కెఱుకయె దాని యాద్యంతమెల్ల; —
ఏల యిట్లడిగితివి?

అయా. మఱేమి లేదు,
నా తలఁపు సరిపోల్చుకొనంగ నయ్య.

అధి. తెల్పుమది యేమి?

అయా. కాస్స్యుఁడు దేవి పరిచ
యమ్ము గలఁడని నాయూహయందు లేదు.

అధి. పరిచయము మెండు; మా రాయబార మాది
నుండి నడపిన దూత యతండె.

అయా. అటులో!

అధి. అటులో! నిజముగ నటులయగా, నందు సొద్దుఁ
గందువా కొ్క—, సత్పురుషుఁడు కాఁడో యతఁడు?

అయా. సత్పురుషుఁడు!

అధి. పల్కు— మతండు సత్పురుషుఁడు
కాఁడో?

అయా. కాఁడని యెట్లు పల్కఁగలనయ్య!
ఎఱుఁగు వఱకు సత్పురుషుఁడంచు [illegible]

అథి. ఎన్నుట యటుండనిమ్ము, నీవేమి తలఁతు ?

అయా. ఏమి తలఁతున, నాథ!

అథి. హా! యేమితలఁతు

ననుచు నానుడులే ప్రతిధ్వనిగఁ బల్కు-
చున్నవాఁడవు; నీమది నున్న దేదొ
బ్రహ్మరాక్షసియూహ, చూపంగరాని
దయ్యపుఁ దలంపు, నీవాకు వ్యర్థమెట్లు ?
దేవి పీడ్కొని కాస్యుఁడు పోవుటఁగని
అజ్జరే! యది తగదని యంటి విపుడ—
తగని దెయ్యది? మాదూతయగుచు నాది
నుండి కార్యము నడపె నతం డనంగ,
అటులొ! యనిపల్కి కనుబొమల్ చిటులఁజేసి
మోము ముకుళించుకొంటి, వదేమొ ఘోర
భావము మనమ్ములోపలం బర్వినట్లు; —
నిక్కముగ నాదెసను బ్రేమ నిలిపెదేనిఁ
దెలుపుమోయి నీతలఁపుల కలతెఱంగు.

అయా. నాథ! నీపయి నాప్రేమ నమ్మెదుగద ?

అథి. నమ్మెదను; నీదుహృదిని బ్రియమ్ముకలదు
మంచివాఁడవటంచు భావించి, తన్న
యోజన యొనర్చె కాని యీయోజఁ బల్కు-

వని మెఱుంగుటచే ఘనమయ్యె నీదు
తెలిపి తెలుపని తలఁపుల వలని భయము ;
తెక్కలి గులామునందు నీ శక్తియెల్ల
బూటకపు వేసమై మోసమును ఘటించుఁ
గాని, సద్వర్తనము కలవానియందు
హృదయమున డాఁగియుండక యెదురు తిరిగి
వెలికిఁ బ్రసరించు కలుషవిద్వేషచిహ్న
ములుగ భావింపకున్నఁ గీ డొలయకున్నె ?

అయా. అయ్య, నాయక ! సత్యవాక్యమని తలఁచు
మయ్య ! కాస్యుఁడు సజ్జనుండనియె తలఁతు.

అఖి. ఏను నటుల తలంతు.

అయా. జగాన, నరులు
వెలికిఁ గన్పట్టు విత‌మున వెలయఁబోలు ;
వెలయఁబోలనివారల వెలివితమున
నేమి తెలియకయుండిన నెంతొ మేలు.

అఖి. ఔను, నీ నుడి సత్య ; మయాగ ! నరులు
వెలికిఁ గన్పట్టు వితమున వెలయఁబోలు.

అయా. ఐనఁ, గాస్యుఁడు సజ్జనుఁడనియె తలఁతు.

అఖి. కాదు, నీమాటలం దనుమాన మొప్పె ;
కలదు దాపటికమ్మిందుఁ బలుకు మదియు,

ఎట్టి కసుమాలమే సంశయింపవలదు;
క్రచ్చుఁదలఁపులఁ దెలుపుము రొచ్చునుడుల.

అయా. ఉ॥ దాసుఁడనయ్య, మీ పనుపు తప్పకచేయ
విధాయకమ్ము క* ద్దే సరి; నాయకా! కలదె
యెట్టి దోసంగుఁ దలంపు నేనియుఁ * మోసము
కల్గునాక, భయముఁ విడి తెల్ప విధాయకమ్ము?
సే*బాను! మజారె! యొప్పదది బానిస కేనియు
నెట్టి పట్టునఁ.

క॥ కసటుం దలఁపులు నూహలుఁ
బొసఁగునె వెలిపుచ్చ? చిత్తమునఁగల్గుటయుఁ
దోసఁగే కాఁజెల్లిన, మా
నసమున మక్కెన్న నట్టి నరులుం గలరే?

ఆ॥ ఎట్టి దివ్యసౌధమేని లోలోపల
గుట్టుగాను మట్టి గూడియుండు;
ఎట్టి స్వచ్ఛహృదయఁమే నంతరాళము
నందు మైలఁగాంచు టరుదుకాదు.

అధి. ఆ॥ మిత్రునకు, నయాగ! మేటి ద్రోహముసేసి
నాఁడవౌ, దతనికిఁ గీ డెఱింగి
యేని నూహనెన్ని యేనిఁ దెల్పక నీదు
తలఁపు లతని చెవికి దవ్వుపఱుప.

అయా. సీ॥ నాథ! నన్ మన్నించు, నాయూహ యొక వేళ
దుష్ట మార్గమ్మును ద్రొక్కఁబోలు ;
వంక లెన్నెడి స్వభావముచేత నేనెప్పు
డొరుల తప్పులె యెన్ను చుందునయ్య ;
నాయనుమాన శనైశ్చర మొక్కెడ
లేని దోసములును లెక్కవెట్టు ;
అత్రగాఁడను, జ్ఞాన మల్పమ్ము, నా దురూ
హలను మీ రరయుట యనుచితమ్ము ;
తే॥ నిశ్చయ మెసంగనట్టి నా నిర్ణయములు
తెలుపుటొప్పదు ; కష్టముల్ వెలసి మీకు
హాయి సెడునయ్య, నాకు దుర్యశము పొసఁగు;
తగద పౌరుషమునకు సత్యమున కేని.

అథి. తే॥ స్పష్టపడదయ్యె నీమనోభావ మిందు.

అయా. చం॥ పురుషునకున్ — సతీమణికి — భూరియశమ్మ
సుభూషణమ్ముగాఁ * బరఁగుచు వారియాత్మలను
భాసిలఁజేయు ; ధనమ్ము చెత్త — నేఁ * డొరుని
గులాము, రేపు మఱియొక్కనితొత్తటనీదినాది;
పోన్ *దొఱఁగును గొద్దిగొప్ప, యది దొంగకు
లాభము; మద్యశమ్ము త* స్కరణముసేయఁగాఁ
బడిన సర్వముపోయినయట్లనాకుఁ,ద * స్కరు

నకు దానిచేఁ బదవి కల్గదు సూలవలేశమేనియుఁ.

అధి. తే॥ దైవసాక్షి ! నీహృదిఁ గల తలఁపులిపుడు
తెలిసికొందును గాక.

అయా. అది వలనుపడదు
నాదు హృదయమ్ము మీచేత నాటియున్న—
నాయధీనమ యై యుండ నడచు టెట్లు ?

అధి. హా !

అయా. అహా ! నాథ ! అనుమానమంటుఁ బడకు ;
పచ్చకనులపిసాసి యీ పాడుఁదెవులు
కూడు కల్పించికొని బ్రతుకుచును బెలుగు ;
గుణమెఱిఁగి ప్రేమవిడిన జారిణి విభుండు
హాయిఁగన నొప్పునేకాని, యక్కటకట !
ఘోరనరకవేదనఁబడి కుందుచుండుఁ
బ్రతి నిమేషము తనసతిపైనఁ బ్రేమ
నెఱపుచును మది నరగలిఁ బొరసి మఱలఁ
దొలఁగుచుం బ్రియముంచుచు వెఱచు నతఁడు:

అధి. కటకటా ! యెట్టి దురవస్థ !

అయా. కల్గుదాని
తోడి తృప్తియు సంపదతోడ సమము,
పరఁగు నధియ సంపదగఁ బేదఱికమైన ;

కాని, మితిలేనిసంపద గలిగి సతము
పేదఱిమి చెందుననిమది వెఱచువాని
కలిమి యది నిఱుపేదరికమ్ము సుమ్ము;
దైవమా! అనుమాన భూతమ్మునుండి
తొలఁగఁజేయుమ నాదుబంధువుల హితుల;
వైరులకు నలవెఱఁ బాపఁ గోరుకొందు.

అఖి. ఉ॥ ఏమిటికీ నుడుల్? తలఁచెదే జాలజారికళాను
సారినై * నామది(బ్రేమ పెంచుచు నణంచుచు
నిచ్చలు సందియమ్మునం*దేమనుచుందునంచు?
వినఁమీా, యొక యింతనుమాన మొప్పినన్ *
దామస మత్తఁగా నియక తథ్యము నేర్పడఁజేసి
యొప్పుదున్.

సీ॥ గాలి యూహలను లెక్కకుఁగొని చిందిలి
పడుచుఁ గుందఁగ వెఱ్ఱివాఁడఁగాను;
నాసతి చక్కఁదనమ్ము బాసలనేర్పు
నాటపాటలనెఱసీటు, నివ్వి
సుగుణమొప్పెడిచోట సొబగు పెంచునటంచు
నెంచెద, సందియ ముంచుకొనను;
నాలోపముల గణనముసేయ, నవి కని
యును నను వరియింప నొప్పెననుచు;

తే॥ విను, మయూరాంగ! సందియమును గొనక మునుపు
చక్కఁజూతున; కొనినంత జాగు లేక
నిర్ణయింతున యటో యిటో; నిర్ణయమున
కవలనెక్కెడ-బ్రియ మొసందియమొ విడుతు.
అయూ. సీ॥ నాయకా! నాకు సంతసమయ్యె నీదు ప
ల్కులు విన, నింకఁ బల్కుటకు నులుక;
నాయనురాగ విధాయకమ్ముల బడి
మీయెడ ధైర్యమ్ము మెఱయ నడతు;
ఇది నిదర్శనమని యిపుడు వచింపఁ; గా
న్యుని పట్ల మీసతి నోరగంటఁ
గనుఁ — డిట్లు — చాటుగ; ఘనులు మీయట్టి స
జ్జనులకు మోసము సైఁపఁజాల;
తే॥ ఎఱుఁగ నెక్కొ మావారి సంకరగుణమ్ము —
భర్తలకు డాఁగురించి దైవమును జూడ
నిత్తురు వెసీసుజాణలు జిత్తులాఁడు;
లఘుముఁ దొఱఁగరు, డాఁచుటయె ఘనమంత్రము!
అధి. తే॥ పల్కెదే యట్లు?
అయూ. నాథ! యబ్బఁ గనుఁబ్రొమి
మిమ్ముఁ బెండ్లాడె; మిమ్ము భయమ్మునఁ గను
నటుల నటియించి ప్రేమించె నగ్గలముగ!

అథి. అది నిజము.

అయా. పల్కనేమిటికయ్య ; యింత
పిన్నతనముననే యిట్టి పన్నుగడలు
మోసములు నేర్చె ; పాప, మా ముసలివాని
కనులు గట్టిగఁగట్ట, నెమ్మనమునందు
మాయమంత్రమయని భ్రమంపడియె నతఁడు!

[అథిలుఁడు విచారమునఁ దవిలి యెడమచేతితోఁ దలపట్టుకొని, కనులుమూసికొని యాలోచింపఁ బూనును.]

అయ్యో! నే దూషణీయుఁడ నైతినయ్య!
మిక్కుటమ్మగు ప్రేమమై మిమ్ముఁగాంచి
నందులకు నను క్షమియించుఁ డయ్య, వేఁడి
కొందు.

అథి. ఇందుఁ గృతజ్ఞుఁడ నందు నీకు.

[కనులు మూసికొనియే అథిలుఁడు తన కరముసాచి అయాగుని కరముతోఁ జోడించును. పిమ్మటఁగొంతతడవు నిశ్శబ్దముగ నిరువురు నూరకుందురు. అథిలుఁ డాలోచనమునఁ దవిలియుండును.]

అయా. నాథ! మీధైర్య మొక్కింత నలఁగెనయ్య.

అథి. లేదు, లవమాత్రము నలంగ లే, దయాగ!

అయా. కాదు ; మీ మనశ్చలనము కానఁబడెడి ;
తలఁపుఁడీ, నాథ! యీ నాదు పలుకులెల్ల
వెడలె మీ యెడ నే నిల్పు ప్రేమ ననుచు ;—

స్పష్టమయ్యెను మీ మది చంగలింపు ;
అయ్యా ! నా నుడులను సందియమ్ము వఱకె
కొనఁదగును, దాని కెక్కుడు కూడదయ్యా ;
అధికముగ నెంచి కారాని యగపు లేమి
తలఁప కుండఁగఁ బ్రార్థింతు.

అథ. తలఁపనోయి.

అయా. తలఁచితిర యేని, నాథ ! నా పలుకులందు
నే గణింపని ఫలము జనింపఁగూడదు ;
కాన్కుఁ డెవ్వఁడు, నా చెలికాఁడ యౌను —
అదిగో ! విస్పష్టమయ్యె మీ హృది బెడంకు.

అథ. అంతగా లేదు, స్వల్పము ;
[మోముపైఁ జేయితీసి] — అయాగ ! దశద
మానను సుశీలగనె నాదు మదిఁదలంతు.

అయా. అటులె చిరకాల మాదేవి యడరుఁగాత !
అటులె చిరకాలము తలంచు టగుత మీకు !

అథ. ఐన, స్వాభావికమ్ము నేయంగున విడి——

అయా. ఔను, నాయక ! అదియె ముఖ్యము గణింప ;
ధైర్యము వహించి పల్కఁగఁ దగున యేని,—
పృథివిపై నన్నిటను నైజవృత్తి కనఁగ,
తనదు నాడు, కొలమ్ము, చందమ్ము కల్గు

నెందతెందఱో కోమరుల నించదయ్యె ;
ఇందుఁ గనరాదె మితిమీఱు స్వేచ్ఛ, పాయ
మునకుఁజెల్లని వర్తనమ్ము, కఱకోర్కి ?—
గ్రుచ్చి నిశ్చయమని యాపెగుఱిచి పల్కఁ ;
గాని, యా స్వేచ్ఛ, యవల నిదానమొప్పఁ
దన కాలమువారితో మిముఁ దార్చిపోల్చి
చూచికొని చింతఁగొనఁ బోలుఁజుండు, నాథ !

అఖి. ఇంక నీవేఁగు మిటనుండి ; యెవ్వియేనిఁ
క్రొత్త లెఱుకకు వచ్చినఁ దత్తఱమున
నాకుఁ దెల్పుము ; ఓరగంటఁ గనిపట్టు
నీ సతిని నియమించుము, నీవకోరి ;
పొమ్ము, నఱవిడు మిఁక.

అయా. [పోవుచు] — నాథ ! పోయివత్తు.

అఖి. ఏలపెండ్లాడి యే నిట్లు చేలనైతి !
సత్యసంధుఁ డీతనికి గోచరము దీని
కల తెఱంగెల్లఁ ; దెలిపిన దలుప మగును.

అయా. [మఱలివచ్చి] —
నాథ ! మిమ్మొండు వేఁడికొనంగవలతు ;—
దీని పరిశోధనమ్మును బూనికొనక
విడుఁడు, సర్వము కాలము వెంటఁదెలియు.

కాస్యుఁడతి సమర్థుఁడు, చేరుఁగద కొలువున
నేఁడో మెల్లియొ, అయినఁ గొన్ని దివసములు
కొలువునం దొప్పకుండినఁ దెలియనోవు
నతని తెన్నులు నాతని హితుల తెఱఁగు;
చూడుఁ డాతనిగుఱిచి మీ జోటి యెట్లు
నెక్కినెక్కి సిపార్సులు వక్కణించు—
దాన నెంతెంతో తెలియంగఁ దగున; అంత
దనుక నా నుడు లూహల యని తలంచి—
అటులఁ దలఁచుటయే క్షేమమయ్య నాకు—
నాతి నిర్దోషియట్ల యెన్నంగవలయు.

అథి. తలఁకుఁ గనఁబోకు నాదు వర్తనముపట్ల.

అయా. వందనము, నాథ! యింక సెలవిడు నిపుడు.

అథి. సీ॥ సత్యసంధుఁ డితండు సకల స్వభావమ్ము
లరసినవాఁడు కుశాగ్రబుద్ధి;
దాష్ట్యము స్పష్టమై తనరిన నాదు హృ
ద్రక్తనాళంపుబంధములనున్న
ఖండించి చెనఁటిడేగంబలె నా పెను
గాలివాటునఁ దనగతికి విడుతు;
చామనవాఁడనంచో, మృదువచనధో
రణియుఁ డక్కులుఁ డెక్కులును గొఱంత

ఆ॥ యనియొ వయసు పెద్దయనియొ—అదియునెంత,
ఏమికారణమ్మొ హీనతఁ గని,
నాకు నపయశమ్ముఁ జేకూర్చె నాయింతి,
ద్వేషభావమొండె దీనిశాంతి.

ఉ॥ అమ్మ! వివాహశాపమ! లతాంగులు మా ధన
మయ్యె, మాయధీ * నమ్ములె వారి కాంక్షలు
గుణమ్ములు? ఛీ! ప్రియముంచు నాపదా * ర్థ
మ్మున నన్యులంట నొకతావు భరించుటకన్నఁ
గొండ కూ * పమ్మున సర్పమై ముఱికివాయువు
బువ్వగ మంట యొప్పదే?

చం॥ అధికుల కింతులందుఁ గన నయ్యెడి బన్నము లో
ప్పచుండునే * యధముల కేని?— ఆ విధి నియా
మక మేసరి మృత్యువుం బలెన్; * బృథివి నరుం
డు గర్భమున నిట్టటు పొర్లుచునుండు వేళనే *
యధిగతమై లలాటమున కంటున జారిణిభార్య
పీడయున్.

ఆ॥ అదిగొ! దశదమాన యలరుచు వచ్చెడి;
ఆమె గుణమునందు లోపమున్న,
తప్పుసృష్టి చేసె దైవమ్ము తనుఁదాన —
అమ్మ! నమ్మఁజాల! నమ్మఁజాల!

[ప్రవేశము:—దశదమాన, యామిలి.

దశ. తే॥ ఏమిటికి జాగు? రండు, ప్రాణేశ! నేఁటి
విందునకు మీరు పిల్చిన వీరలెల్ల
వచ్చి మీరాక వేచెడివారు; రండు!

అథి. తప్పు కల్గెను నాపట్ల.

దశ. చెప్పు మాట
ఏల హీనస్వరమ్ముల నిట్లు పల్కు—
వారు, స్వస్థతఁ గనరో శరీరమందు?

అథి. నుదుట నిచ్చోటను రవంత నొప్పిఁ గందు.

దశ. కావలిని మేలుకొంటచేఁ గలిగెన యది,
వెంటనే పోవు;— ఒక్కింత బిగియఁ గట్ట
నిండు, నిముసమ్ములోపల నిమ్మళించు.

[తన జేబురుమాలును తలచుట్టుఁ గట్టఁబోవును.

అథి. వలదు, చాలదు నీ రుమాల్;—

[రుమాలు కట్టనియ్యక దశదమాన చేతుల నాఁపును. అంత నాపె దానిని తన గౌను జేబులో నుంచఁదలఁచి ముసుతలో పడు వఁగా నది క్రిందఁబడును.]

[అథిలుఁడు కన్నులుతెఱచి సతిని కౌఁగిటఁగ్రుచ్చి] — బంధ మేటికి,
కదియె పోవును; రమ్ము, పోవుదము రమ్ము!

దశ. మీకు స్వస్థత లేదని మిగుల వగతు.

[అథిలుఁడును దశదమానయు నిష్క్రమింతురు. క్రిందఁబడిన రుమాలు యామిలి తీసికొనును.]

యామి. సీ॥ చేఁజిక్కె—నిది, సంతసిల్లితి! దీని దే
వికి మూరుఁ డొసఁగెను బెండ్లినాఁడు;
నా బుద్ధులమగండు నన్ బలుమఱు వేఁడు
దీని నెట్లేఁ గొని తెమ్మటంచుఁ;
గాని, యొల్లన; అమ్మ ప్రాణమ్ముతో సమా
నమ్ముగ దీని నిత్యమ్ము ప్రేమ
తోడఁ గాపాడు, మాటాడి ముద్దిడు — మూరుఁ
డిందలి యద్భుత మెఱుఁగఁ జేసె;
తే॥ ఐన, నిప్పూలు మఱి యొకదానిపైనఁ
గుట్టి యిచ్చి నా యాతని గోలఁ దీర్తు;
ఏమి సేయునో, యీశ్వరుండే యెఱుంగు,
అతని భయమొండె నామది కనుభవమ్ము.

తృతీయ సంధి *

——: o :——

ప్రవేశము :—సూత్రధారుఁడు.

ద్వి॥ ఘనులార! నడుమంత్రగాఁ డితండేటి
కని నన్ను దూఱుట న్యాయమ్ము కాదు;
తెరల మధ్యను మీకుఁ దెలియక నడచు
తెఱఁ గెఱింగింప నే తెంచెదఁ గాని,

* నాటక ప్రదర్శనమున దీనిని వదలి వేయవచ్చును.

కనులారఁ గనఁగల కతలు వచింపఁ
గను రామానుజుఁడి; మీరు కన్నారలిపు, డ
యోగరాకాసి యయ్యఖిలనాయకుని
భోగపదవినుండి బోర్లంగఁద్రోసి
అనుమాన సాగరమందుఁ దేలుచుట.
గోనకొని యందుల గుట్టుమట్టులను
విచ్చి చెప్పిన నొక పెద్ద గ్రంథమగు;
ఇచ్చట వలనుకా; దెంతెంత మీదు
బుద్ధికి విశద, మామూలము దాని
హద్దు కన్గొని తృప్తి నందంగఁ దగును;
బాపురే! ఆ చాటుఁబల్కులు, భయము,
లాఁపులు, నూఁపులు, నఱపాల తెల్పు
టక్కులు, జాలిమాటలు, ప్రక్క వేటు,—
లక్కజమే, యివి యఱగడెలోన
నిక్కపటమనస్కు నిర్మలాత్మకుని
నిష్కారణమ్ము సందియమున ముంచి
జనకునిశాపము జ్ఞప్తికిఁదెచ్చె!
కన నోఁచితిమి, కడుంగడు వింత యలరఁ
దనదేవిఁ గాంచినంత నతండు నరక
మునుండి విడి స్వర్గమును బట్టు, టహాహా!

ఎంతకాలము నిల్చు నీక్షింపవలయు.
అంత నా వింబున కరిగె నతండు
సందియముఁ దొల్గింగి సంతస మూని;
అందఱు నానంద మందిరి కాంచి;
వెనిసురాజునకును బ్రెగ్గడలకును,
ఘనునకు మంతనాఖ్యవర యోధునకు,
అఖిలనాథునకు, భార్యామణి, కపుడు
మధురవాక్యములఁ గ్రమమ్ము మీఱంగ
దీవనలు సెలంగెఁ; దెలిపెను మిత్ర
భావమే కాన్యనిపట్లఁ దాఁ దాల్తు
ననియును, గొల్వున నాతని మఱల
నునుచు టొప్పున యనియును మంతనుండు;
దశదమాన కెలర్చు తనరినయట్లు
విశదమయ్యె ముఖమ్ము వీక్షించునంత.
అంకురించెను మది ననుమాన మప్పు,
డింకెట్లు లఖిలుఁ డయ్యెడ నిల్వఁగలఁడు?
దేవి నెల్లరును స్తుతింపఁగ వినుచు
ఏ విధమున సహాయింపఁగలండు?
అక్కటా! యనుమాన మాత్రలో మొలచి
యెక్కడి మాటది యేపారకుంట?

రుధిర ముష్టముగొని త్రుళ్లుచుఁ బఱవ,
అథలుని తల గిఱ్ఱుమసి సంభ్రమించె;
విందారగింపైన వెన్కువెంటనే పి
ఱింది వేడుకలకుఁ బ్రేయసి నిల్పి
యరిగెను దనయుఱ కతఁడు విశ్రాంతి
కొఱకని; యచ్చటఁ గొంత ప్రొద్దురలు
చుఱ్ఱూఁత లూఁగుచు యోజనల్ సలిపి
వెఱ్ఱిభంగిని మనోవేదనఁగాంచె;
ఎట్టకేలకు నాతఁ డీసంశయమ్ము
వట్టి దుర్భ్రమయొ దుస్స్వప్న మే యనుచు
నిర్ణయించె; అయాగునిం బిల్చి, ఱాలు
జీర్ణింపఁ జేసెడి చీవాట్లమందు
తినిపింపఁదలఁచె, సందియము లూహించి
తన కెఱింగించిన తప్పిదమ్మునకు;
దృష్టాంత మేమియుఁ దెలుపక యిట్టి
దుష్టవాక్కుల నేల తోఁచినయట్లు
పలుకంగఁ గడఁగె, లెంపలు వేతు ననుచు
అలుకతో రగుల్చుచు నాతండు సెలఁగె.

* * *

కం॥ ఇదమిద్ధమ్మని మదికిఁ
గుదిరిన మాత్రమున నెట్లు నుదుటంగల వ్రా
లు దొలంగు? అకట విధియుఁ
దదేకనిష్ఠగను మూరు నాశము వన్నేఁ.

కం॥ చెవిలోన విసము పోసెను,
రవులం జేసెను హృదంతరాళము, నపుడే
దవిలించె విందు, నందుఁ
రవిలించెఁ హృదయమెల్ల నరకజ్వాలఁ.

కం॥ ఈ వెతయుం జల్లారుట
యేవితమున నేనిఁ బోసఁగునే? పోసఁగిన నెం
తో వేళ నిల్వఁగూడునె?
ఆ విధి తనబంటుచేత నాయుధ మిడఁడే?

ఉ॥ చావడిలోన యామిలియుఁ జాటున నొక్క రు
మాలుపైన నా * దేవి రుమాలు పూలగతిఁ దీ
ర్చుచుఁ గుట్టుచు నుండువేళ, న * య్యో! విభుఁ
డేఁగుదెంచు; నలయు గ్గలి భీతిలి యారుమాళు
లఁ * బావడ జేబులోఁ జొనుపు; భర్త కనుం
గొన మోసమ్మాఁగదా! * యేవిధి, కాంచుఁడీ!—
అఖిలుఁడే పిలిపించె నయాగు, నక్కటా!

రంగము ౩ — ముందటి వసారా.

———:o:———

ప్రవేశము :—యామిలి (కుట్టుచు).

[అయాగుని రాకచప్పుడు విని రుమాళ్లను గౌను జేబులో దాచును.
అయాగుడు ప్రవేశించును.]

———

అయా. తే॥ ఏమి! యొంటిగ నిచ్చట నేమిసేయు
చున్నదానవు, యామిలి ?
యామి. ఊరక నను
దూరకు, మయాగ ! ఒక్క వస్తువు లభించు
నావలన నీకు.
అయా. నీవలన లభియించు
నాకు నొకవస్తు !—వది నవీనమ్ముకాదు.
యామి. హా !
అయా. వివేకములేని యిల్లాలు.
యామి. అయారె !
అంతియేకద, చింత లే ; దా రుమాలు
నియ్యఁగల్గిన బదులేమి యియ్యఁగలవు ?
అయా. ఏ రుమాలు ?
యామి. ఏ రుమాలన నేల ? ముందు
మూరు దేవి కొసంగిన యా రుమాలె ;

త్రుచ్చిలింపఁగ మఱిమఱి హెచ్చరించి
నీవు నన్ బతిమాలు కొంటివె అదేరు
మాలు.

అయా. త్రుచ్చిలినావా?

యామి. ప్రమాద మెసఁగి
యిచట నది పడు టెఱుఁగక యేఁగె దేవి;
యేను గని తీసి దాఁచితి, నిదిగోఁ జూడు!

అయా. మంచి కొమ్మ! యిమ్మా, బతిమాలుకొందు.

యామి. దీని నెక్లెని దొంగిలి తెమ్మటంచు
నన్ను వేమఱు బతిమాలినాఁడ వేల?
ఏమిపని దీనితో నీకు?

అయా. [రుమాలు లాగుకొనుచు] — అదేల నీకు?

యామి. హెచ్చు కార్యము దానితో నెసఁగకున్న,
మఱల నాకియ్యవలయుఁ జుమ్మా, అయాగ!
దానిఁ గనకున్న, మా దేవి యానిముసమె
పిచ్చిదై సను.

అయా. దీని మాటచ్చు కొనకు;
ఇది యొకందున కొదవు — నీ వింకఁ బొమ్ము.

[యామిలి నిష్క్రమించును.

ఈ రుమాలును గాస్యుని యిక్కయందు

జాఱవిడుతు నాతనికిఁ జేసూఱు చోట ;
సంశయముగల్గ, గడ్డిపోఁచలును దొడ్డ
వేదవాక్యము లట్ల ప్రవృత్తిఁగాంచి
నిశ్చయము మదిలోన జనింపఁజేయుఁ ; —
గొంతవఱకిది మేలొనగూర్పఁగూడు ;
మూరు తలకెక్కి నా విసమ్ము కలవరము
పొదలఁ జేయఁగఁదగు నింత ప్రొద్దునకును ; —
కసటుఁదలఁపు లుసురుఁగొను విసములోను ;
వెగటుసేయవు ముమ్ముందు, వెనుక రక్త
మునఁ బ్రవేశముఁగాంచి యద్భుత మొసంగ
గంధకపు గనులట్లు భీకరములైన
భగభగజ్వాలలను గొల్పి రగులఁదొడఁగు.—
ఔర ! నేఁ బల్కిన తెఱంగె !—అదిగొవచ్చు !—

ప్రవేశము :—అథిలుఁడు (కొంత దవ్వన).

అభిని, గంజాయి, బంగు, కైపమరఁజేయు
పానకమ్ముల మధువుల వర్గమెల్ల
నిన్నరాతిరి నీకబ్బియున్న నిద్ర
సౌఖ్యమును మఱి యొసఁగఁగఁ జాలియున్నె ?

అథి.— చెనఁటి యూహలఁ దెల్పి నాచిత్తమందుఁ
కళవళముఁ గల్గఁజేసె ; నిశ్చలత కుదుర

కున్న యది ; అయ్యో ! స్వర్గమ్మునుండి నార
కమ్మునకు, దాననుండి స్వర్గమ్మునకును
చాఁగురే ! యిట్టు లురియుచు నూఁగు టబ్బె !
ఘోర ! యీ వాతరట్టు నిష్కారణముగఁ
దుంటపల్కుల నాహాయి మంటఁగలిపె !—

[అయాగుని డాసి]—

హా ! అహా ! నాకు !— అఖిలున — కపయశమ్ము
తవిలెనే ? .

అయా. నాథ ! యింక నా తలఁపు విడుఁడు.

అఖి. పొమ్ము, దుర్మార్గ ! నన్నిట్లు ముండ్లమీఁదఁ
బండఁబెట్టితి — వనుమాన ముండఁజేయు
పల్కులను విని కలవరం పడుట కన్న
ఎగ్గుఁ బొరసిన మేలెపో, యెఱుఁగకున్న.

అయా. ఏటి కీగతి, నాథ, యిదేమి ?

అఖి. ఏమి !

నీ దురూహాలు నా చెవినిఁ బడకున్నఁ
జాటుఁబను లాపె చేసెఁబో, సాధ్యమయ్యె
నే యెఱుంగఁగ ? నాకు నే యింద్రియమునఁ
దెలిసె నవి ? నాదు కన్నుల దృష్టిఁ గనక
తలఁపు లేదయ్యె, నేసలుగోలయదయ్యె ;

లెస్స భుజియించి సంతోష లీలలందు
వేడ్కఁగనుచుంటి; నెమ్మది వెలసె; హాయి
నెగడి నిద్రింపఁ గల్గితి నేఁటివఱకు.
కాన్యుఁ డిడినట్టి ముద్దులు కాంత యోష్ఠ
ములను దెలిసెనె నా స్పర్శమునకుఁ, జవికి,
ఘ్రాణమున కేని? అతఁడు చూఱకొనినట్టి
ముద్దులుం దెలిసెనె?—కొల్ల పోయినతఁడు
కొల్ల మెఱుఁగకయుండి, యా కొల్లసొత్తు
కొల్ల గానున్నపుడు, కొల్ల గోనియట్లు.
అయా. ఈ తెఱఁగుఁబల్కులకుఁ జింత యొసఁగె నాకు.
అధి. దండులోఁ గలవార లందఱును—అధికు
లథములునుగూడ — ఆపె దేహమ్మునంటి
హాయిఁగని యుండనేమి, యే నది యెఱుంగ
కుండినన్ నాకు సౌఖ్యమ యొప్పు;—ఇపుడో?
అయ్యయో! యిఁక పీడ్కోల యన్నిటికిని—
అకట! నిశ్చింతకును నెమ్మదికి సలాము!
నెమ్మికి సలాము! విజయ చిహ్నమ్ములొప్పు
సేనకు సలాము! యోధ కాంక్షించు మేటి
యుద్ధములకు సలా, మయయో సలాము!
అడుగు ద్రొక్కుచు హేషించు నశ్వమునకు,

తూర్యమున, కుత్సవముచాటు దుందుభికిని,
ప్రేరణముగొల్పు భేరికి, వీరనాద
మెసఁగఁజేయు బాఁకాకు, నిదే సలాము!
నవ్యమౌ వేణునాదమ్మునకు సలాము!
జయము ప్రకటించు రాజధ్వజమ్ము, యుద్ధ
దర్ప, మాహ్లాదము, ఘనప్రతాపభాతి,
నికరమౌఖ్యాతి, యీ యన్నిటికి సలాము!
ప్రళయకాలంపు మేఘగర్జనపు సృష్టి
కాదిసాధనమౌ కంఠనాద ముఖము
మృత్యుయంత్రమ్ములార, మీకిదె సలాము!—
అఖిలు జీవితవృత్తి యిం కంతరించె!

అయా. నాథ! యీగతి మీరు —

అఖి. [అయాగుని గొంతు పట్టికొని] — తుంట! పలుగాకి!
ప్రల్లదపుబండ! నా ప్రియురాలు లంజె
కా నిదర్శనమిమ్ము, నిక్కమని చూచి
కొమ్ము, నా కనులకు రుజువిమ్ము; కాక,
నిత్యమౌ నాత్మసాక్షిగ నిజము — నాదు
ప్రజ్వలిత కోపధాటినిఁ బడుటకన్న
శ్వానమై పుట్టియుంటివయేని మేలు.

అయా. ఇంతకవ్యౌనె,అయ్యయో! యిదియొ ఫలము?

అథి. నాకుఁ జూపించుమా ; అటుగాకయున్న
సందియము లేశమేనియుఁ జెందఁ గల్గు
ముడియు ముడుతయు లేని మైవడిని నీదు
పల్కులను దృఢపఱుచుమా ; పరియుదేనిఁ
బ్రాణములమీఁది యాసఁదొలఁగు.

అయా. నాథ!—

అథి. కాని పల్కులు పల్కి నిష్కారణముగ
నాపె నిందించి నన్ను సంతాపమందు
ముంచి హింసించెదవయేని, పొమ్ము నీకు
వగవఁ బనిలేదు, ప్రార్థన వ్యర్థమగును ;
ఘోరములపైన ఘోరముల్ గూర్తువేమి,
ధారుణి వడంక మింటఁ గన్నీరు కాఱ
దుండగము లోన ర్తువయేమి, తోడరఁబోదు
హెచ్చఘము ; హెచ్చధోగతి యేది నీకు ?

అయా. మ॥ కరుణాసాగర ! యీశ్వరా ! ననుఁ గృపం
గావంగదే ! ఈతఁడుర్ * నరుఁడే? — ఆత్మయుఁ
గద్దె నీకు? మతియుం గద్దే? సుఖమ్ముండు, మ *ప్ప
రమాత్ముండె సహాయమ్మాను ! వలదప్పా యింక
నీ కొల్వు ; ఛీ ! * కర మజ్ఞానముచే గడించితిని
దుఃఖం బిట్లు సత్యంబునన్.

కం॥ విపరీతము లకటా! యీ
ప్రపంచ మార్గములు ; సత్యవాక్పరతయు నె
గ్గు పొనర్చుఁ గాదె! ఈ నీ
తి పదార్థేల్ సేయఁజాలదే తెలియంగన్ ?
తే॥ మీకు నతులొనరింతు నీ మేటి లాభ
మునకు; నీఁక మిత్రు నెడఁ బ్రేమమును నిలుపను;
దానఁ బగ గల్గు టొండె కదా ఫలమ్ము!

[అని తటాలునఁ దిరిగి పోవుచున్నాఁడు.

అఖి. నిలుము ; నిను సత్యవాదిగఁ దలఁపఁబోలు.

అయో. ఇంక, నేను వివేకినై యొసఁగఁబోలు ;
సత్యవాదివివేక మసత్యమగుటఁ,
గార్యభంగమ్మ యతనికిఁ గల్గు ఫలము.

అఖి. సీ॥ అకట ! నాసతి సాధ్వి యౌనని కాదని
యొక నిముసమునంద యూహఁగందు ;
నీవు యోగ్యుఁడవని కావని యిటునటు
నొక నిముసమునంద యూహఁగందు,
చంద్రబింబము పోల్కి స్వచ్ఛమౌ నాయశ
మ్మును దాఁకె నల్పు నా ముఖమునట్ల ;
సైఁపఁగాఁ జాలన యీపరాభవము నా
కాపయి నే శిక్ష లడరనున్న ;

తే॥ పాశములు నారసమ్ములు బల్లెములును
శూలములు ఖడ్గములు వహ్నికీల లుడుకు
గాడ్పులు విసంపుభోనముల్ కలవటంచు
జంకుసెందుదునే? — నిదర్శనము వలయు.

అయా. తే॥ నాథ! మీరలు కోపముస న్మనింగి
యున్నవారు; మీకిది తెల్పియుంటి ననుచు
వగచువాఁడ; — దృష్టాంతము వలతురయ్య?

అధి. వలతునా! — వెంటనే కనుపఱుఁపవలయు.

అయా. కనుపఱుప వచ్చు; — కాని, యెక్కరణి నయ్య?
నాథ! కనులార మీరు కనఁగ వలతురె
ఆపెతోసల్పు నతని యనంగలీల?

అధి. అయ్యో! ఘోరము! నరకము!

అయా. అయ్య! అట్టి
పట్టునఁ వారు కన్పట్టు టెట్టు లబ్బు?
పరమపాపిష్ఠులుగ వారిఁ బల్కవలదె
వారి కనులకుఁదక్క నింకెరికేని
వారి పోకిళ్లు తెలియంగఁబడిన? — కాన,
ఏమిగతి? ఎట్టులింక? ఏ నేమిపల్కఁ
గలను? ఎవ్విధమునఁ దృప్తి వెలయు మీకు?
అయ్య! కనుటయు సాధ్యమానయ్య! — వారు

చింబులట్ల మదించిన చియ్యనున్న,
కొండ్రముచ్చులభంగి బల్ క్రొవ్వియున్న,
అడవికుక్కలయాసక్తి నడరుచున్న,
త్రాగుఁబోతులమేయి స్మృతి తప్పియున్న,
కనులఁగాంచుట పొసఁగద ; — కాని, యూహ
ధ్రువ పఱిచి నిశ్చయము మదిఁ దోఁపఁజేయు
నంశములు తెలియంగూడునయ్య, నాథ !

అఖి. ఒకటి తెల్పుము సందియము కలియనిది.

అయా. సీ॥ అయ్య ! యీ దొడ్డకార్యమ్ము నే నొల్లన ;
అయిన సత్యమ్ము ప్రేమయును నన్నుఁ
గొనిసనె నింత దవ్వున కిందుఁ ; గావున,
నింక నేఁ బల్కుటయే విధియగు ;
మొన్న మొన్ననె కాస్యుఁడు న్నేను శయనించి
తిమి యొక్కచోట, నా సమయమందుఁ
బంటినోవున నిద్రఁ బాసియుండఁగ వినఁ
గల్గితి నాతని కలవరములు ;
తే॥ కనుటయుం గల్గెఁబో కొఱగాని పనులు —
విరళముగఁ దెల్ప మది లజ్జఁ బారయునయ్య ;
కలరుగద స్వప్నములుగాంచి కాస్యునట్లు
పలవరింతలచే గుట్టు తెలుపువారు ?

ఉ॥ మామిడిపండ ! నా దశదమాన ! హుసారు సు
మా ! మనమ్మునం * దే మన ప్రేమ లొప్పఁదగు ;
నించుకయే వెలిఁబోక్కరాదు ; వ * హ్వా ! మఱి
యెన్ని నాళులకో, హా ! — యని యక్కునఁ జేర్చి
నొక్కి, నన్ * వేమలు ముద్దులాడె ; — రమణీ
మణి ! నిన్నుఁ గిరాతుపాలు కా * నేమిటి కిట్లు
బ్రహ్మ లిఖియించెఁ గటా! యనె నాతఁడత్తటిన్

అథి. తే॥ ఎంత ఘోరము ! ఘోరము !

అయా. ఇదెల్ల స్వప్న
మయ్య, నాయక !

అథి. కానేమి, యందు సంది
యమున కాధార మొప్పుచు నైపు కాంచు.

అయా. తక్కనాధారముల కది దార్ఢ్య మొసఁగు.

అథి. ఛీ ! యిఁకను నాపె నారగఁ జీల్చుఁగాక.

అయా. ఆత్ర మొప్పదు, నాథ ! యీ నేత్రములకు
నేమి కన్పట్టె ? దుర్గుణ మింతలోనె
యూహసేయఁగఁ జెల్లునె ? ఒకటి తెల్పుఁ
డయ్య, మీ సతి చేనుండె నయ్య, వింత
వింతపూల రుమాలు —

అథి. అది పెండ్లినాఁడు

నే నొసంగినదే, యేమి దానిమాట ?

అయా. అది యెఱుంగను ; గాని, నేఁ డా రుమాలు —
మీసతి రుమాల యాట కేమియును సంది
యమ్ములే — దది యీ యుదయమునఁ గాస్యు
చేత నుండె ; నతఁడు తుడిచికొనెనయ్యా
తనదు గడ్డము మీసము దానితోడ.

అథి. — [పండ్లు కొఱుకుచు] —
ఆ రుమాలె నా యొసఁగినదైన, నింక —

అయా. అదియొ మఱియొండో, ఆ రుమాలా పెదాను;
తక్క దృష్టాంతములఁ గూడి తప్పఁ దెల్పు.

అథి. ఉ॥ అక్కట ! యల్ల దాసికి సహస్రము ప్రాణము
లొప్పనేని నా * యక్కసు తీఱు ! ఒండు కడు
నల్పము, హీనము ; దోస మంతయుం * జక్కఁగఁ
దెల్లమయ్యె; నిఁక సైఁప; నిదె కనుమీ, అయా
గ ! నా * మక్కువ ప్రేమయెల్ల ననుమానముఁ
గాంచక యిట్లు — [చేతనున్న కాగితముముక్క పైకూదుచు] —
ఆకస * మెక్కఁగ నూఁదువాఁడ ;— అది యేఁ
గెన పో ! యిఁక నీడ నిల్చునే ?

మ॥ ఇఁకఁ బాతాళమునుండి పెల్లగిలి పై కేతెంచుమా,
కాలరా * పక విద్వేషమా ! — నీ కిరీటమును

హృద్భాగస్థమా నీదు పీ * ఠకముం బాసి కఠోర
వైరమునకుఁ ఠావిమ్మ యో ప్రేమమా! * —
ప్రకృతిఁ మీఱుము, కాలకూటవిష భారమ్మంది
యో డెందమా!

అయో. ఉ॥ శాంతము! శాంతమయ్య!

అథి. ఇఁక శాంతము
రక్తముఁ గ్రోలి నంతనే! *

అయో. ఇంత దురాగ్రహమ్ము
సనునే? హృదయమ్మును మాఱఁ బోలదే? *

అథి. ఎంతు వెయట్లు? నాకినుక కింతట ముంగలిచూ
పె, వార్ధియం * దంతముఁ జెంద ముందునకు నా
ర్భటినేఁగు మహానదింబలెన్.

[మానినీ వృత్తము] —

నమ్ము, మయూరగ! మనమ్మున నెమ్మిక నాకిఁకఁ గ
ల్గదు సుమ్ము; మహో * గ్రమ్మగు మద్విపు
లాగ్రహ వహ్నికి రక్తపుఁ బానక మీయక ద్వే *
షమ్మునశింపదు, శాంతి జనింపదు; సత్యము, సత్య
ము, సత్యము! — [మోకరించి, చేతులు మోడ్చి పైకెత్తి, ఆకసము
వంకఁ జూచుచు] — దై * వమ్ము విన న్వచియించితి నీ
నుడి; — బాసకు భంగము రాఁ దగునే?

అయూ. [మోకరించి, చేతులు పైకెత్తి, ఆకసమువంకఁ దలయెత్తి, కనులుమూసికొని]

[మానినీ వృత్తము]—

లేవకు, నాయక, లేవకు! — నింగివెలింగెడి గోళ
ములార! కనుం;* డీవసుధన్ నలువంకల రాజ్య
ము నేలెడి భూతములార! వినుం; * డేవముఁ గాం
చక యెగ్గుఁదలంపక యెట్టికి రాతక కార్యము నేన్
* సేవకుఁ డీతఁ డయూగుఁడు సేయఁగ సిద్ధము
నాథున కబ్బిన యీ * యావడిఁ బాపఁగ, నీ
శిరమున్ హృదయమ్ముఁ గరమ్ములు నర్పితముల్.

అఖి. చం॥ పలికితివోయి ప్రేమమున; బాగనిమెచ్చుట
పెద్దకాదు, నేఁ * దలఁచెద నిన్నె నమ్మగ ; వ్య
థా నుడు లేటికి, నేన చేయఁగా * వలసిన కార్య
మున్ నెఱపఁ బంతు నిన్, విను — మూడునా
ళ్లలో * పల నలకాన్యుఁ డీల్గిన సువార్తనుదెల్పి
ముదమ్ముఁ గొల్పుమా!

అయూ. ఉ॥ చెల్లినయట్ల నాసఖుఁడు— చెల్లదె మీపను—
పాపెనుంచఁగా * జెల్లును నాథ!

అఖి. . . నాశమును
జెందఁగఁ జెల్లున యల్లలండి; పెన్ * బ్రల్లదురా
లు, లంజ, పలువన్నెల దయ్యము, దానిఁ జెచ్చె

రం* జెల్లఁగఁ జేయు సాధనము సిద్ధము సేయఁగఁ
జెల్లు నింతటన్.

కం॥ రమ్మాలోనికి; నా చి
త్తమ్మున మిత్రునిఁగ నిన్నుఁ దలఁచెద నిఁక; నీ
నెమ్మి యెఱింగితి;—

అయా. నా ప్రా
ణమ్ము సమర్పితము మీకు; నమ్ముము, నాథా!

[లోపలికి నిష్క్రమింతురు.]

చతుర్థ సంధి.*

—:o:—

ప్రవేశము:— సూత్రధారుఁడు.

వ॥ సుధీమణులారా! కంటిరి గదా, యెత్తెఱంగున అ
యాగుం డమ్మహానీయు నఖిలనాథు ననుమాన సాగ
రమ్మున ముంచి మఱిమఱి పోర్లించి శ్వాసబంధనమ్ము
కావించె. అద్దిరా! యీ సుద్దులు నుడువువేళ నా
రుమా లద్దురాత్ము నొద్దన యుండె! నాల్గు గడెలకు
మున్ను దశదమాన దానిం దనతలకుఁ గట్టంబూనె
నని యధిలుండు పలుకం జాలఁడయ్యె — అత్తఱి నా
తండు కనులు మూసికొనియుంట నీ రుమాల యని

* నాటక ప్రదర్శనమున దీనిని వదలి వేయవచ్చును.

యెట్లుఱుంగు? — నయ్యారే! దయ్యమ్మున కియ్యా దియు సాహాయ్యమ్ముగ నేర్పడియె, నింకేమివిధి యీా క్షింతురుగాక.

అంతనయ్యఖిలుండు నయాగుండును లోనికిఁజని యేకాంతమ్ముగసల్పిన మంతనమెయ్యది? కాస్యునిం గడతేర్ప నయాగునకు నియోగించి, దశదమానం దానే పరిమార్ప నిశ్చయించికొనెం గదా, అటుపై నఖిలుం డేమిసేయ నుద్దేశించినవాఁడు? ఇక్కార్య మ్ముల కారణమ్ములు తేనికెఱింగించి, యెప్పటియట్లు లాతండుజీవించియుండఁ దలంచెనే? లేదులేదు. అను మాన పిశాచ మావహించిన కతనఁ దనసెమ్మదియు నెమ్మియుం జెడెనని విలపించి యన్నిటికి నొక్క చో ప్పున వీడ్కోలుసెప్పిన యాతం డెప్పగిది నిప్పుడు మనియుంట కొప్పికొనంగలఁడు? అయాగుని కరమ్ముఁ దనకరమ్మునఁగీలించి యాధీరుండుకన్నీరుజొటజొటఁ గార్చుచు—అపరాధులవధకు విధాయకమ్మేర్పడియె, నింక నా యవివేకమ్మునకు మరణమ్మె తగిన దండన మ్ము కదా!—యన్నిపలికి, తన నిర్ణయ మెఱింగించి— అయాగా! యువనాయకా! నీవ నాస్థానమ్మున నాయ కుండవై యిప్పురమ్మును భద్రమ్ముగ రక్షణమ్ము సేయ

వలయు ; ఈ నా చెయ్దమ్ముల తెఱంగెల్లరకుఁ దెల్లముగఁ దెల్పి నాకు నిందఁ బాపవలయుఁ జుమీ !— యని జాలిపలుకుల డెందమ్ము నీరగు చందమ్మునం బలికె. అప్పలుకుల కయాగుండు కలగుండువడి నిశ్చేష్టితుండై, యొక్కింత తడవునకుఁ దెప్పిఱిలి, శిరమ్ము వాంచి —నాథా ! మీరు సనుటకుమున్ను నాయవివేకమ్మునకు నన్ను మీర చేసేతం జెల్లింపవలయు—ననుచుఁ గడుఁగడు దీనభావమ్ముతోడ వేఁడికొనియెం గాని, యథిలుండు తద్దయు ధైర్యమ్ము సెప్పి, హితబోధమ్ము సేసి, యెట్టకేల కాతని సమాధానపఱిచి పుచ్చె.

అంత, నయాగుండు చింతాక్రాంతుండై యథిలుని వీడ్కొని, మనమ్మున నువ్విళ్లూరుచుఁ గాస్యుని యిక్కకుంజనియె. తనచేఁ జిక్కియున్న దేవిరుమాలక్కడ నెక్కయివడినేఁ జాటుగఁ బడవేయవలయుఁ గదా, అతనియదృష్టము కనుఁడు, కాస్యుఁడు గుఱువెట్టి నిదురవోవుచుండె—ఉదయమున దశదమాన తెలిపిన దయగల పలుకుల కాతని యుల్లంబునఁ గల యలుకెల్లఁ దొలఁగం బాఱి హాయిగ నిదురయబ్బుట యబ్బురమా ? గవాక్షద్వారమ్మున నయాగుఁ డా రుమాలు లోపలం బడవైచి తన మనికి పట్టున కరిగి

పరుండి, స్థితిగతులఁ జక్కనెంచి, తనకు రాఁగల మహా దశం దలంచి యొక్కింత తడ వుబ్బి తబ్బిబ్బులయ్యెం గాని, వెనువెంటనె యాతం డది గాలిపంట నమ్మరాని దని యెఱింగి, జాగున నోగగునని వెఱచి, తత్క్షణమ కాన్యునిగడముట్టించు వెరవారయుచుండె. ఆరేయి నతనిం దన వేడుక వెలందియింటికిఁ బొమ్మని పురికొల్పి పుచ్చి, యటనుండి యతండు తిరిగి వచ్చువేళఁ — జీఁకటిలో — రుద్రగుఁడు — సరిసరి! దయ్యము తల పెట్టినచోఁ దంత్రముల కేమి కొఱంత?

అచ్చట నఖిలుం డే తీరున నున్నవాఁడు, కనుండు! అయాగు ననిపి యాతం డొక్కింత విశ్రాంతిఁ గోరి పాన్పు పయిం బవళింప, నయ్యారే! అది యేటి మధుర గానము! అహాహా! విందులవీనులకు దశదమాన విందొనర్చుచున్నయది. ఆ దేవి దేవతారూపం బఖిలుని యాత్మ కానందంబు గొల్పి సందియంబు నడల్చెడిని! బాపురే! యా పుణ్యవతి నాపోరిపుచ్చుట! కట్టా! ఎట్టి బెట్టిదంపుఁ దలంపు! ఎంతటి ఘోర, మెంతటి పాపము! ఆ పై గుణమ్మున దోషమ్మెన్నుట యెట్టి దురూహ! * * * అక్కటకటా!

అయాగుని కోపపుఁ బల్కులుం గొలువుపిడ్కోలు

నఖిలుని కర్ణమ్ములఁ బ్రతిధ్వనింగావించెడిని. అయ్యో యో! ఆతని యుల్లమ్ము సొమ్మసిల్లి కూలంబడియెడి! ఛీ! వగలాడి మగువల మ్రోల మగవారి బిగువులు బింకెములు నిలుచునెక్కడి మాట! ఛీ ఛీ! పాపిష్ఠి పిశాచమా! దృష్టినుండి తొలఁగుము. మోహినీ భూతమా! పొమ్ము పొమ్ము! ప్రియమా! యింక నా హృదయమున నిలువకు. ద్వేషమా! యుప్పొంగుము! * * కోపానలభీకరమ్ములగు నక్షి గోళకమ్ముల విస్ఫులింగమ్ములు వెలువడి నలుదెసలం బర్వ, అఖిలసింహాంబు ప్రచారంబు సల్పుచున్నయది! ఓహో! యీక్షణమ తనయెరపైఁ దటాలున వ్రాలి దానిం జీల్కలుగ జీల్చుంగాక! తానిచ్చిన యాపూలరుమాలు నిచ్చివేసె!—తానెంతో వింతయని తెల్పిన రుమాలు! తెమ్ము, దానిం దెచ్చిచూపుము! ఈ నిముసమ!— కాకున్నఁ, బ్రాణమ్ము లిమ్ము * * శాంతము! శాంతము! మిత్రుని కళత్రము నంటిన ద్రోహి!— ఆరుమాలు బహుమానముగఁగొని దాని తోఁ గడ్డముఁ దుడిచికొన్న తుచ్ఛుఁడు!— ముమ్ముందాతండు డిందవలయు! కాస్యుఁడు కడముట్టిన మఱు నిముసమ యీ కసుమాలపు లండియు వెంబడించుం

గాఫృత! అంత దనుకను శాంతముఁ బూనవలయు. * * * సంతాప కోపాటోపమ్మున నలంగి కలంగి యఖిలుండు మరల శయ్యం జేరి, నిదురం దవిలి స్వప్నావస్థయందు మునింగె. వహ్వారే! ఆ గానామృతము! కోకిలమా! నీ యెలుంగున నెలుంగును మచ్చికపఱిచి మైత్రినెఱపుదు గదే! * * * రెండు గడెల తడవు నిద్రించి యఖిలుఁడు మేల్కాంచినతఱి నాతని చిత్తమొక్కింత కుదుటంబడి శాంత భావమ్ము గుదిరియుండె. అడవిమృగమ్ము మనుష్య వర్గమ్మునం జేరె! ఆ రుమాలువిషయ మాతని మనమ్మును బీడించుచునే యున్నయది, ఆపెను నెమ్మదిగ నడిగి తెలిసికొనవలయు. విందు ముగిసి, యతిథులం దఱు సనియుందురు గదా, యింక దశదమానంగని ప్రియవచనమ్ముల భాషించి నిజ మెఱుఁగంవగు. —

విందువేడ్కలు కడతేఱునంత, దశదమానయు నతిథుల వీడ్కొల్పి కాంతుని చెంతకుఁజని యాతఁడు నిదురం దవిలియుంట యెఱింగి, బిఱబిఱఁ దనయఱ కరిగి రుమాలునకై వెదకఁదొడంగె. విందునకుముం దయ్యది తన జేబునం దుంటయు, నాథుని తలకుంగట్టి దానిని వెలికిఁదీసి మఱల జేబులో నునుచుటయు నిశ్చ

యమే. కాని, తొందరలో నెందో పెట్టి మఱవఁబోలు
నని యాదేవి తనపేటికలం దెఱచి తెఱచి చూచియు,
గదియందుఁ జావడియందుఁ గూటమునం దెల్లెడల
వెదకియు, నెందుంగానక, యది యెందుఁబోవు దాని
నెవ్వారు గొందురని యెంచి, యించుక నిదానించి
యన్వేషించినఁ జిక్కునయని మనమ్మునమ్మియుండె.
అంత, నచ్చటి పంచాదిలోఁ దమసేవకునిం గాంచి
కాస్స్యునిఁ బిలిచికొనిరాఁ బంచి, ఆయమ యామిలి
తోఁ దనరుమాలుఁగుఱిచి మాటాడుతఱి నథిలనా
థుం జేతెంచువాఁడు కనుండు! దంపతుల భాషణ
ములు వినుండు! పదంపడి కాస్స్యుఁ డయాగునిఁగూడి
వచ్చువాఁడు చూడుండు. ఇంక నయ్యలారా! నాకు
వీడ్కోలు దయసేయుండు! [నిష్క్రమించును.]

రంగము ౫. — ముందటి వసారా.

—:o:—

ప్రవేశము:— దళదమాన, యామిలి, సేవకుఁడు.

దళ. ఓయీ! యువసేనాని కాస్స్యుని వాసస్థానము తెలియునా?

సేవ. 'వాసస్థానము' తెలిసిన, ఈ మీసము లుంచుదునా?

దశ. అతని ఉనికిపట్టోయి.

సేవ. 'ఉనికిపట్టు' తెలిసిన, గడ్డము గొఱిగించుకొందుఁ గదా ?

దశ. అతని ఠికాణా — అతఁడు విడిసిన తావు.

సేవ. 'ఠికాణా' మాపుట్టినిల్లే. 'ఠికాణా' తెలియకున్న, ఈ తివాసి తీసివేసి జుట్టె పెట్టుకొందును.

దశ. ఈ ప్రసంగముల కేమిగాని, కాన్క్యుని ఠికాణాకుఁ బోయి — .

సేవ. అది నే నెఱిఁగినఁ గదా !

దశ. ఎఱుఁగుదు నంటివే ?

సేవ. ఎఱుఁగుట కేమి నూఱు ఠికాణా లెఱుంగుదును. అందుఁ గాన్క్యుని దేదో ? — నేనేమి శతావధాని నని బిరుదుఁగొంటినా ?

దశ. కాన్క్యుఁ డెచ్చటనుండునో కనుఁగొనఁ జాలవా?

సేవ. అమ్మా ! యీ ప్రపంచమున నా కగపడు వారినం దఱినిం గాన్క్యునిఁగుఱిచి ప్రశ్నించి మీకుం దెలుపుదు.

దశ. అతనిఁ గనిపట్టఁగలవేని, ఇచటికి రమ్మని చెప్పుము. నాథునితోడ మాటాడి యున్నదాన, శుభముగు నని తెలుపుము.

సేవ. ఈ కార్యము మనుష్యమాత్రుల శక్తి సామర్థ్యములకు సాధ్యమేయగును. కావున, నేను బూనుకొనవచ్చును. [నిష్క్రమించును.

దశ. తే॥ యామిలీ! ఆరుమాల్ చిక్కదయ్యె. ఎచట నెట్లుపోయెను?

యామి. అమ్మ! నే నెఱుఁగనమ్మ.

దశ. వేయిమొహరీలమూటఁ గోల్పోయియున్న
ఆరుమాలునకట్లు వెతారె మంద;
నా యదృష్టముచేఁ బ్రాణనాథు గుణము
దొడ్డదాట నే దొసఁగును దొడరఁబోదు;
కాని, యరగలిసెందు మగండవైన
దీన రాఁగూడదు చేడిదిఁ దెలియవశమె?

యామి. అరగలినిగాంచు గొనము నాయకుడు కనఁడొ?

దశ. అతఁడు జనియించినపుడె యయ్యల్పగుణాపుఁగసటు రక్తమునుండి భాస్కరుఁడు పీల్చివైచె.

యామి. అల్లదె, యరుదెంచు వాఁడు, చూడు!

దశ. కొలువునందిటఁ గాస్యుని నిలుపువఱకు
విడువఁజాలను.— నాథ! మీయొడలు చక్క
స్వస్థమే?

ప్రవేశము :— అఖిలుఁడు. [దశదమూన ప్రక్కను గూర్చుండును.]

అఖి. స్వస్థమే ; — ప్రియసఖిరో ! నీకు
సౌఖ్యమే ? — [తనలో] అబ్బ ! యెంత కష్టము న
టనము !

దశ. సౌఖ్యమే, ప్రాణనాథ !

అఖి. [తన హస్తము చాఁచి] — హస్తమిటు లిమ్ము ;
[దశదమూన హస్తమును బట్టికొని]
ప్రియసఖి ! యిది మృదులమై వెచ్చనొసఁగు.

దశ. నాథ ! యది ముదిమియు వ్యసనము నెఱుఁగదు.

అఖి. [దశదమూన యఱచేతిలోని రేఖలు పరీక్షించుచు] —
మార్దవము వెచ్చనయు, నివి మంచివౌను —
వితరణము భోగకాంక్షయు విదిత మిందు ;
చెలియ ! యీ చేతికిం గొంత చెఱయుఁ, గట్టు,
దండన, ముపాసములు, మేల్ వ్రతాలు, విధులు,
బూజలును, బ్రార్థనమ్ములు ముఖ్యములగు ;
ఇదిగోఁ జూడుమ ! యీ రేఖ యీడుఁగోరు
పాయపుఁబిసాసి, కండ కావరముఁ బెంచు ; —
మంచిహస్తమ, త్యాగము మించియొప్పు !

దశ. అటులఁ బల్కంగఁజెల్లు ; ఆ హస్తమె కద
నాదు హృదయమ్ము నిచ్చియున్న యది, నాథ ?

అధి. హృదయములు తొంటికాలమం దిచ్చుచుండె
హస్తముల ; నది తలక్రిందులయ్యె, నిపుడు
కాలుద్రొక్కులఁ గేల్పట్టుకాలమందు
హస్తములె కర్తలౌ, హృదయములు కావు ;
ఇచ్చివేయవె హస్తముల్ హృదయములను ?

దశ. శక్తి చాలదు నా కీ ప్రసంగమునకు ;
ఇంక మీ యియ్యకోలు మాకేమి, నాథ ?

అధి. ఏమి యీకోలు, చిన్నారి ?— [కనులం దశ్రువులుగారుచును.

దశ. ఇపుడె కాన్కఁ
జీరఁబంచితి మిమ్ము దర్శించుకొఱకు.

అధి. కనులు దురదలుగొని నీరు గ్రమ్మసాఁగె.
ఇంచు కిట్టిమ్ము నీరుమాల్.

దశ. ఇదిగో, నాథ.

అధి. ఏను నీ కిచ్చినది —

దశ. అది యిచట లేదు.

అధి. లేద !

దశ. ఔఁ, ప్రాణవల్లభా ! లేద యిచట.

అధి. మ॥ అది తప్పౌనుజుమా, ప్రియా ! వినుమ, యేమం
దున్, గిరాతాంగనో * ర్తదయన్ మాయమ
కిచ్చె దానిఁ; బలుమందుల్ మంత్రముల్ నేర్చి న

*ట్టిది యా బోమెత యిట్లువల్కొనఁట—బోటీ!
నీయధీనమ్మునం*దిది యుండఁగ విభుఁడొప్పు నీ
ప్రియుఁడమై, యే భాగ్యమో కానిచోఁ.

కం॥ పల్కొనఁట మఱియు — దీనిం
జుల్కఁగఁ బెఱలకు నొసంగఁ జూతువె నీకుం
హాల్కాతనము లభించి త
గుల్కొను ద్వేషమ్ము విభునకుం నీమొడలం.

తే॥ జనని మృతిచెందు వేళ నొసంగె నాకు
ఆరుమాలువు ; దాని యత్యద్భుతంపు
మహిమఁదెల్పి — ఓతండ్రి ! కర్మఫలితమున
సతినిఁజేకొన నీకుఁ బొసంగినపుడు
దీని నాపె కిమ్మని పల్కె ; నేను నట్ల
నీకొసంగితి ; జాగ్రత్త నెఱపి నీదు
తారకమ్ముల భంగి భద్రముగఁ గనుము ;
దానిఁ గోల్పోవ, దాన మీఁ, దాలునట్టి
యంకిలి గణింప నేరికి నలవికాదు.

దశ. శక్యమే యట్టి శక్తి?

అఖి. నిజమ్ము, నిజము !
దాని నేతను మంత్రయంత్రములు కలవు ;
సూర్యమండలమున వేయిచుట్లు గన్న

జోగిణి యొకర్తు తనజ్ఞానయోగసిద్ధి
దాని పూలల్లె, మేల్తరమైన దాని
పట్టుఁదంతువు లన్నియుఁ బావనములు ;
వన్నె కెలప్రాయమొప్పు జవ్వనుల హృదయ
గోళముల నవ్యరుధిరమ మూలమయ్యె.
సత్యమే యిదియెల్ల ?

అథ. నిస్సంశయమ్ము !
కాన, దానిని గనుమ జాగ్రత్త యొసఁగ.

దశ. ఐనచో, నాదు కనులకు దాని నేల
దైవ మగపఱిచె నటంచుఁ దలఁచి వగతు.

అధి. హా! అదేటికి ? — [భీకరదృష్టి, ఆగ్రహధ్యానము.]

దశ. [భయవిస్మయములు] — నాథ ! య ట్లులికిపడుచు
నులుకుఁ గలిగించు తీరునఁ బలుక నేల ?

అధి. పోయెనో? కోలుపోతొ? తెల్పు, మెట నేనిఁ
బెట్టిమఱచితొ? ఇపుడు తే వీలుపడదొ? [శాంతముతో—

దశ. మనల దైవము రక్షించి మనుచుఁగాత !

అధి. ఏమి? — [ఆగ్రహముతో]

దశ. పోలేదయడి ; పోయెనేనిఁ గీడు
నిశ్చయమొ ?

అధి. [ఆగ్రహముతోనే] — ఎట్లు ?

దశ. పో లేదు, నిజము, నాథ!

అథి. తెమ్ము, దానిని నను జూడనిమ్ము. [శాంతముతో]

దశ. అదేల ?

తేఁగలను గాని, యిప్పుడు తే; నయారె,
తెలిసె; నేఁ గాస్యుఁగుఱిచి ప్రార్థింపకుండఁ
బన్ని తిరి దీని; అతని నిల్పంగ రాదె
మఱలఁగొల్వున; ఇంత తామసము మేలె ?

అథి. పోయి తెమ్మా రుమాలు; నాబుద్ధియందు
సందియము కల్గుచున్నది.

దశ. చాలు లెండి!

అతనికన్న వఠారి మీ కమరఁబోడు.

అథి. ఆరుమాల్! — [ఆగ్రహధ్వానముతో]

దశ. నాథ! కాస్యుని నేరమేమి?

అథి. ఆరుమాల్! — [అధికాగ్రహధ్వానముతో]

దశ. నాథ! మి మ్మాదినుండి

ప్రేమమై గొల్చి మీ దయ విశ్వసించి
యుండి యెన్నెన్ని యిక్కట్ల కోర్చినాఁడు.

అథి. ఆరుమాల్! — [అత్యధికాగ్రహ ధ్వానముతో.]

దశ. [భర్త చేయిపట్టుకొని] — ఇందు మీరు నిందార్హులందు.

అథి. ఛీ! విడుము! —— [అత్యాగ్రహముతో నిష్క్రమించును.

యామి. అమ్మ! అనుమానచిత్తుఁడే యమ్మ, యితఁడు!
దశ. మున్నె యుంగన యిది, అదేమో విచిత్ర
మున్న దారుమాల్గున; అయ్యయో! యిఁకేమి
యొదవునో దానిఁ గానక యుంటఁజేసి?
యామి. వలయునే యేండ్లు మగల స్వభావమెఱుఁగ?
వార లెల్లరుఁ గుక్షు, లాహారమమ్మ
మనము; క్షుద్బాధకోలఁదిని మనల మెక్కి-
కడుపునిండినఁ ద్రేన్తురుగాదె వారు?—
అదిగో వచ్చెఁ గాన్యుఁడు నాయతనిఁగూడి!

ప్రవేశము:—కాన్యుఁడు, అయాగుఁడు.

అయా. ఆపె కరుణింపకున్నఁ గార్యంబు సున్న;
అదిగో నీభాగ్య! మాపెను గదిసి వేఁడు.
దశ. కుశలమా, కాన్య! వార్తలు క్రొత్తలేమి?
కాన్యు. వార్త లేమున్నవమ్మ, నాప్రాంత మొఱయె
చెప్పికొనువాఁడ; దేవి! మీ గొప్పకృపను
నాథుని యనుగ్రహామునందు నాటికొనుచు
మఱల జీవముఁగాంచి ప్రేమమునఁ గొల్వఁ
గోరువాఁడన; యింక జాగు తగదమ్మ;
అమ్మ! నాతప్పిదము క్షమా నర్హమేని—
తొంటి నాకొల్వుమంచి, ప్రస్తుతపువగపు,

ముందువర్తనమునఁ జందమును గణించి
యేని, ననుఁ దెమియించ రాదేని — తల్లి!
అది యెఱుంగుమి నాకు మేలగు; నింక
నిచటి యాసలు విడిచి వే ఱెచట నేని
బ్రమకుఁ దెఱవుచు వెదకి గోప్యముగ జీవ
నమ్ము సల్పుదు నాయదృష్టమ్ము విధిని.

దశ. సీ॥ సాధుస్వభావ! కాస్య! విచారమొదరె నీ
మాటలు వినఁగ నా మనమునందు;
నానాథుఁ డీవేళ నానాథుఁడుగ లేఁడు
కినుకనై భేదముఁ గనెడి గుణము;
దైవము సాక్షి, యాతనితోడ నిప్పుడ
నినుఁ గూర్చి హెచ్చుభాషణము సల్పి
ఆగ్రహ మొప్పింపనైయుంటి; నిది సమ
యమ్ము కాదా ప్రసంగమ్ము నెత్త;

తే॥ కొంతవడి మది శాంతముఁ గొమ్ము, కాస్య!
నమ్మియుండుము, సాయమొనర్తు నాదు
శక్తి కొలఁదిని; వేయేల, స్వాంత కార్య
మునకు నంత ప్రయత్నింప నని తలంచు,

అయా. తే॥ నాయకుఁడు కోపమును జెందినాఁడొ?

యామి. ఔను;

అలుక నదరుచు నిటనుండి యరిగె నిపుడ.

అయా. ఉ॥ అక్కజమయ్యె నాయకుఁడు నాగ్రహాకంపి
తుఁడన్న ; వేఁడిరాల్ * గ్రక్కు ఫిరంగు లాల
మున గర్జితముల్ సెలఁగించి సేనలన్ * దుక్కఁగఁ
బారఁద్రోలి తనతోడన నిల్చిన యోధు గాలిలో
* నెక్కఁగ నూడ్చినం జలన మించుకఁ గాంచని
మేటిధీరుఁడే * ఫక్కనిఁ గోపవిహ్వలుఁడు ?—బా
పురె ! యేమి కతమ్ము కల్గెనో !

తే॥ పోయి, నాథునిఁ గని, ప్రత్యవాయ మేమి
పొడమెనో యెఱిఁగెదఁ ; గిన్క పుట్టియున్న
నేరిదో పుట్టి మున్గు !

దశ. పొమ్మా, అయాగ !

[అయాగుఁడు నిష్క్రమించును.

వెనిసులోన యెఱింగిన వేరమొండె
ఇచట సైప్రస్సులో నుదయింపఁబోలు
కలహకారణమొండె నీ కళవళమ్ముఁ
గలుగఁజేసెన ; ఇట్టి వేళలను గొప్ప
లందుఁ గల్గిన కోపము వ్యాప్తిఁగాంచి
అల్పములఁదాఁకు, నన్నిట నంటఁజొచ్చు ; —
ప్రేలితీపున నొడలెల్ల వేధఁ గనదె ?

నరుల వేల్పులపోల్కి నెన్నంగరాదు,
పెండ్లినాఁడట్లు సతతము ప్రేమ నెఱపి
తరుణులను గారవింత్రని తలఁపరాదు;
పాపినైతి గదమ్మ, నా ప్రాణనాథు
నిర్దయునిఁగాఁ దలంచుచు నింద సేయఁ
బూనితిని, గల స్థితినిఁ దప్పుగ గ్రహించి

యామి. నాథుఁ దల్లడపెట్టు కిన్కకుఁ గతమ్ము,
అమ్మ! మీరు తలంచునయట్లు రాచ
కార్యవిషయమ్ము లే యగుంగాత మమ్మ!
మిమ్ముఁగుఱిచి దురూహయు మెరమెరయును
గాక యుండ వేలుపులకుఁ గైమొగుడ్తు.

దశ. యామిలీ! అట్టికారణ మేమి కలిగె?

యామి. కం॥ అమ్మా! మదిలో ననుమా
నమ్మునకు నెపమ్ము వలయునా? తన కదియే
సుమ్ము కతము; చిత్రపుభూ
తమ్మది — తనుఁదానకాంచుఁ, దాఁగల్గించున్.

దశ. తే॥ ఆ పిసాసి యఖిలనాథు నంటకుండ
వేలుపులు మంత్రుగాత!

యామి. దేవిరో, తథాస్తు!

దశ. పోయి నాథునిఁగాంచెద; — ఓయి కాస్య!

ఇచటనే తిరుగుచునుండు ; మిపుడుసమయ
మొప్పఁగలదేని నీనుద్ది చెప్పి, నీదు
కార్యము ఫలింపఁ జేయంగఁ గడఁగుదాన.

కాన్యు. భృత్యుఁడను, దేవి ! జేజేలు వేన వేలు.

[దళదమూన, యామిలియు నిష్క్రమింతురు.]

ప్రవేశము:— బాణక.

బాణ. సేమమా, కాన్య !

కాన్యు. ఇట్లేల గీము విడిచి
వచ్చితివి, ప్రియ ! నీక్షేమవార్త యెట్లు ?
రాణి ! బాణక ! నిఁక గనరాన యుంటి.

బాణ. నీబసకుఁ బోవుచుంటిని నినుఁ గనంగ.
మమరె ! అమవస వెన్క నే డమవసలను
ఒక్కటిగఁ గంటి నీకృప యొప్పియుంట ; —
ఏడురాత్రులుఁ బవళులా వీడియుండ్రు !
కాముకులు రేవగలు ప్రొద్దుగతి గణించి
కుందుచుందురు గద, యిది యందమైన
చందమనియెన్నితొ, సెబాసు ! చాలుఁ జాలు !
అమ్మ ! లెక్కకు నాదుప్రాణమ్ము విసివె !

కాన్యు. నన్ను మన్నింపవలయు, బాణక, వయస్య !
ఇంతకాలమ్ము నేఁ బెనువంతలోనఁ

దవిలి యుంటెన; యింక మంచి తరుణ మొసఁగఁ
గొట్టివేయుదు నీ లెక్కఁ, గోపపడకు;
ప్రియ! యిదిగో దీనిఁ జూడు! మీ వింతపూల

[దళదమాన రుమాలిచ్చుచు

యనువు నొక రుమాలువుపయి నల్లియుంచు.

బాణ. అమ్మ చెల్ల! యీమెచ్చు నే కొమ్మ నీకొ
సంగెఁ, దన జ్ఞాపకముగ నుంచంగఁ గోరి?
తెలిసెఁదెలిసె, నీ రాము కిదే కతమ్ము;
ఇంత కయ్యెనె! సరిసరి, చింత లేదు.

కాన్య. పొమ్ము! నీ పిచ్చియూహలఁ బుచ్చుమింక;
వాని నేపాడుదయ్య మొప్పారఁ జేసె
దాని వాతనె త్రోయు; మే తరుణి తనదు
గుఱుతుగా నిచ్చినది కాదు, కుందఁబోకు;
చేల, బాణక! యరగలి విడువు మిందు.

బాణ. ఐన నిది నెవ్వరిది?

కాన్య. అది యేను నెఱుఁగ;
దీనిఁ గంటెని నా గదిలోన నిపుడ,
పూలు కడుఁ జిత్రముగ నుంట బుద్ధి పొడమె
నొక రుమాలువుపైన నల్లికఁ గొనంగ;
అల్లుమీా, సఖి, దీనికై యడుగువారు

వచ్చులోపల; ఇంకనన్ వదలిపొమ్ము.

బాణ. వదలిపోనేల, యేమి యాపద ఘటిల్లె!

కాన్యు. చాన! యిచ్చోట నేను సేనానికొఱకు
వేచియున్నాఁడ; నిప్పటి విధమునందు
నాతితోఁగూడి యతని కంటఁ బడరాదు;
దాన మేల్ కాదు, మది నల తలఁపు లేదు.

బాణ. ఏమిటికో?

కాన్యు. బోటి! నీపయిఁ బ్రేమ లేక
కాదు సుమి!

బాణ. కాదు; కడుఁ బ్రేమ కల్గెను సుమి!
సరియె, నన్గొంతదూరము చాగ నంపఁ
గలవె? లేఁ బెండలాడ రాఁగలవె? తెలుపు.

కాన్యు. సుంత దూరము వత్తు — నిచ్చోట వేచి
యుండవలెఁ; బెండలాడ నీ యొద్దనుండు.

బాణ. ఎంతొ సంతోసమయ్యె! — పీలెట్టు లట్లు.

[నిష్క్రమింతురు.]

తృతీయాంకము సంపూర్ణము.

పంచమ సంధి. *

—:o:—

ప్రవేశము:— సూత్రధారుడు.

వ॥ మహనీయులారా! అనుమానపిశాచ మెట్టి పాపిష్ఠిదో పరికించితిరి గదా! ఉదయమునందు స్వర్గసౌఖ్య మందుచుండిన అఖిలనాథుచిత్త మొక్కయామము లోపల నరకమునఁ గూలంబడి యెట్లు నుడువరాని వేదనఁబడుచున్నదో కన్నారయ్యా! యీపాడు పిసాసి పట్టిన విడుచుటెక్కడిది, విడిచిన నిలుకడెక్కడిది, నిలుకడలేక వలపెక్కడిది, అది కుదురక బ్రదుకెక్కడిది? — తే-గీ॥

విను, మయూగ! సందియమును గొనకమునుపు
చక్కఁజూతున; కొనినంత జాగులేక
నిర్ణయింతున యటొయిటొ; నిర్ణయమున
కవలనెక్కడి, ప్రియమొ సందియమొ విడుతు.

ఇట్లని యఖిలుండు సులభముగఁ బలికెంగాని, యిప్పుడాతనిస్థితి కనుండు! సంశయమునుండి నిశ్చయము, నిశ్చయమునుండి నిర్ణయము, నిర్ణయము విడిచి నిస్సందేహము, అందుండి యానందము, అటుపై మ

* నాటక ప్రదర్శనమున దీనిని వదలివేయవచ్చును.

అల ననుమానము — అంత, నయ్యో ! యెట్టి యధో
గతి ! చెల్లరే ! యిల్లాలు శత్రువయ్యె, దయ్యము మి
త్రమై విశ్వసనీయమయ్యె — నెట్టి విపరీతము ! ఇంక
నయాగుని వాకులు వేదవాక్యములు, అతని కన్ను
లఖిలునివి; అతని చెవు లఖిలునివి; బుద్ధిమాత్ర మఖి
లుని బుద్ధియే సారాంశము నిర్ణయింపవలయు. ఈ
నిర్ణయ మేతీరున నెన్ని సారులు మాఱినో చూచితిరి;
యింకను జూడంగలరు. అన్నన్నా ! యెంత దురా
గ్రహము, యెంతటి పాప నిర్భీతి ; ఎట్టి క్రూర నిర్ణ
యములు ! అయ్యో ఆ కల్లోలము ! ఆ కపటము !
ఆ కుటిలవర్తనము ! అకటకటా ! ఎంతటి ఘనయో
ధున కెట్టి గతి ప్రాప్తించినది !

అఖిలనాథునిఁ గన నయాగుండును దశదమాన
యుం జనిరిగాని, వారి కతని దర్శనము లభింపదయ్యె.
అత్యంతాగ్రహమ్మున నతండు తనయింటి చెంతనుండి
వెడలి, కడువేగమ్మునఁ దనయఱలోని కరిగి, తటాలు
నఁ దలుపులు బిగియించికొనియె. ఆరుమాలు తెచ్చి
చూపుమని యెన్నిసారు లెంత కోపముతో నడిగిన,
నది పోలేదు తేఁగలననుచు వక్కాణించియు నిప్పుడు
తేనని పలికి కాస్స్యుని విషయమైన ప్రస్తావనతోఁ

దప్పించుకొనఁ జూచె — నిం కేమి సందేహ, మా దుష్కురాలు దాని నాతని కిచ్చివేయుటయు మఱలఁ దీసికొని తనకుఁ జూప నుద్దేశించుటయు స్పష్టమేకదా. ఆ నిముసమ యాపె కచ్చో శిరశ్ఛేదముఁ గావించు తలంపునఁ గరమ్ము ఖడ్గమ్ము నంటం బోయెఁగాని, ఆ స్వామిద్రోహిఁ గాస్యనిం గడతేర్చు కార్యమ్మునకు భంగమ్ము పొసంగునని తోఁచి తాను జివాలున లేచి యఱలోఁ ద్రాలుట మేలయ్యె; నింకఁ జిత్తమ్ము నుత్తలంపా టణంచి స్వాధీనమ్ము గావించికొని శాంతము వహించు టొప్పుఁ గదా! * * ఈ ప్రయత్నమున నాతండు రెండు గడియల ప్రొద్దు పల్కరాని సంక్షోభమ్మునం దగులొ్కనియె — నబ్బబ్బా! యెన్నెన్ని యవస్థలు! అనుమానము — ఆగ్రహము — నిదానము — ఆలోచనము — శాంతము—అయ్యో యెన్నెన్ని యుఱ్ఱూతలు! ఎంత ఆయాస మెంత అలసట, ఎట్టి మతిభ్రమణము! ఇంచుకే నాలోచింప శక్తిలేనియట్లుండె. ఆలోచించిన మూర్ఛ వాటిల్లునట్లుం దోఁచె. అయిన, నత్యధిక ప్రయత్నమ్మున నతండు తన బుద్ధిబలమెల్ల నుపయోగించి మఱిమఱి యోజనమ్ము సల్పి యెట్టకేలకు శాంతభావమ్మునం గుదురుకొనియె.

* * తన రుమాలు కాస్స్యొని యొద్దనుండుట నిస్సంశయము — అయాగుండు కనియె, నతనిమాట అసత్యమెట్లగును ? — అయిన, దశదమాన దానిం బోగొట్టుకొని, వెదకిన దొరకునని నమ్మియుండనోపు; అది యెట్లోఁ గాస్స్యొనిచేఁ జిక్కియుండనోపు ; ఆపె యాతని కిచ్చినట్లు నిదర్శనమేమున్నది ? అయ్యో! దానింగూర్చి యాపెను స్పష్టముగఁ బ్రశ్న సేయక, సాముద్రిక పరీక్షానటనముచే నిజమెఱుంగఁ బ్రయత్నించుటయు, రుమాలుపుమహిమలఁ దెల్పి యాపె నడలఁగొట్టుటయు నెంతటియవివేకము ! ఆపె దానిం గాస్స్యొని కిచ్చెనని నిర్ణయించుట తప్పు, తప్పు, తప్పు; కాస్స్యొనిఁ గుఱించి యాపె మఱి మఱి ప్రసంగించిననేమి, అది యాపె దొడ్డగొనమ్మ తెల్పు—నయ్యో ! ఆ మృదుభాష ! ఆ నిష్కపట వైఖరి, ఆ ముఖలక్షుణములు, ఆ చూడ్కులు——అన్నియు నాపె నిర్మల హృదయమ్మునే ప్రకటించెడిని. ఇంకఁ గాస్స్యొని కలవరింపుఁ బల్కులు — అవి వట్టి పలవరింతల కాఁజెల్లు, మిత్రుఁడయాగుండు నట్ల సంధియంపడియె. అయ్యొయో ! అనుమాన పిశాచమ్ము కతన నాగ్రహమ్ము రవిలి తనచే నెట్టి బెట్టిదంపుఁ గృత్యమ్ములఁ జేయింప

26359
25.3.73.

నుండె! నేరముండినను దండనకర్త యీశ్వరుండ
కాని తానెవ్వండు? నిర్ణయమున కవలఁ బ్రియమొ
సందియమొ విడుతు నను తనప్రతిజ్ఞ యేమయ్యె?
అన్నన్నా! తాను నయోగుండు నెట్టి దుండగమ్ములు
కావింప నొడంబడియుండిరి! ఎంతటి మోసము కా
నుండె! ఇంతట నాతనిఁబిలిపించి తనపంపు నివారింప
వలయు. పదంపడి దశదమానంగని తనయనుమాన
మెల్లం బాపుకొని యెప్పటియట్లు సుఖస్థితి నుండం
జెల్లు — ఇట్లని యఖిలనాథుండు నిశ్చయించికొని
అయోగునకుం బిలుపంపె.

అయ్యో! అయోగ పిశాచమ్ము మఱల నాతని
బొక్కున బోర్లగిలంద్రోయుఁగదా —— బాణకను
సాగనంపి కాన్పుఁడత్తఱి నచ్చటికరుదెంచుటయు,
వెనువెంట నె యాతని వెదకికొనుచు బాణక వచ్చుట
యుంగూడ దయ్యమునకు సాయమయ్యెడి—అయ్య
యో! అఖిలునికేమిగతి, కన్నులారఁగందురుగాక!

అన్నలారా! వెనిసుపురినుండి దశదమానాదేవి
పిన్నయ్యయు బంధుగుఁడు లాదవీకుండును బయలు
వెడలి అఖిలునికడకు తేనిజాబును గొనివచ్చు వార్త
వినియున్నారుగదా! వారిరువురు నయ్యపరాహ్ణమ

యోడదిగి మంతను నింట విడిసిరి. పిన్నయ్యా అథిలు
నొద్ది కరుగ నెల్లండయ్యో — తన యన్న కొమరితను
గాని సన్న తస్కరుని మో మాతం డెట్లు గాంచు ?
లాదవీకుండు మాత్రము నగరునకుఁ జని, ముందుగ
దశదమానం గని, యాకెను బురస్కరించుకొని
యథిలనాథునికడ కరిగి తేనియాజ్ఞాపత్రము నాతని
చేతి కిచ్చు వాఁడు. అత్తరి నదియు నయాగ పిశాచ
మ్మున కెట్లు సాయం పడియెడినో • కనఁగలరు. ఇంక నీ
ముసలివానికి సెలవిందు! వందనములు గొందు!

[నిష్క్రమించును.]